




మా కలం - సామాన్యుడి బలం

# స్వర్ణసాగరం

జాతీయ తెలుగు దినపత్రిక

ఆంధ్రప్రదేశ్ తెలంగాణ | సంపుటి : 6 | సంచిక : 01 | పేజీలు : 12 | ఎడిటర్ : డా.దామా విజయ్ కుమార్ | శనివారం 1 ఫిబ్రవరి 2025 | వెల : 2-00


# జూన్‌లోపు ముచ్చటగా మూడు

- జూన్‌లోపు ముచ్చటగా మూడు
- తల్లికి వందనం, అన్నదాతా సుఖీభవ
- మహిళలకు ఉచిత బస్సు అమలు
- 'సూపర్ సిక్స్'పై చంద్రబాబు కీలక నిర్ణయం
- రాజకీయ, వేధింపు హత్యలపై ప్రత్యేక ట్రైబ్యునల్
- టీచర్లు, ఉద్యోగులు, పాత్రికేయులపై అక్రమ కేసుల తొలగింపు
- కార్యకర్తల పెండింగ్ బిల్లులు త్వరలో చెల్లింపు
- ఆలయాలపై దాడులు చేసినవారిని గుర్తించడానికి కార్యాచరణ
- జిల్లాల పునర్విభజనపై పరిశీలన
- కరెంటు చార్జీలు ఏడాదికి 35 పైసల చొప్పున తగ్గింపు!
- కిమ్స్ ఆధ్వర్యంలో అమరావతిలో మెడికల్ వర్సిటీ
- వినుకొండలో వైద్య శిక్షణ కేంద్రం
- ఈసారి కడపలో మహానాడు
- వైసీపీ నేతల చేరికలపై కూటమిలో త్వరలో చర్చ
- టీడీపీ పొలిట్ బ్యూరో భేటీలో కీలక నిర్ణయాలు



స్వర్ణసాగరం అమరావతి

సూపర్ సిక్స్ హామీల్లో మూడింటిని వచ్చే జూన్ లోపు అమలు చేయాలని టీడీపీ పొలిట్‌బ్యూరో నిర్ణయించింది. తల్లికి వందనం, అన్నదాతా సుఖీభవ, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ఈ జాబితాలో ఉన్నాయి. ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన శుక్రవారమిక్కడ టీడీపీ కేంద్ర కార్యాలయంలో పొలిట్‌బ్యూరో సమావేశం జరిగింది. ఆ సందర్భంగా తీసుకున్న నిర్ణయాలను వ్యవసాయ మంత్రి అచ్చెన్నాయుడు, పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు విలేకరులకు తెలియజేశారు. వైసీపీ పాలన తర్వాత రాష్ట్ర ఆర్థిక పరిస్థితి దయనీయంగా ఉన్నా ప్రజలకు ఇచ్చిన హామీల అమలులో వెనక్కి వెళ్లకూడదని పొలిట్‌బ్యూరోలో నిర్ణయించామన్నారు. టీడీపీ మేనిఫెస్టోపై ముఖ్యమంత్రి ఈ సమావేశంలో గంటన్నర పాటు చర్చించి ప్రతి హామీపై సమీక్ష చేశారని తెలిపారు. 'మత్స్యకార భరోసా కింద చేపలవేట నిషేధం సమయంలో గత వైసీపీ ప్రభుత్వం మత్స్యకారులకు రూ.10వేల చొప్పున ఇచ్చింది. మేం రూ.20వేలు ఇస్తాం. నిషేధం ప్రారంభమయ్యే ఏప్రిల్ 15కంటే ముందే ఈ మొత్తం జమచేస్తాం. ఆడబిడ్డ నిధి, నిరుద్యోగ భృతి వంటి వాటిని కూడా వీలు వెంబడి అమలు చేస్తాం. ఇప్పటికే కొన్ని హామీలు అమలుచేశాం. ఏటా రూ.32వేల కోట్లతో 64లక్షల మంది లబ్ధిదారులకు నెలకు రూ.4వేల వంతున ఎన్టీఆర్ భరోసా పెన్షన్ ఇస్తున్నాం. దివ్యాంగుల పెన్షన్ రూ.6వేల నుంచి 15 వేలకు పెంచి ఇస్తున్నాం. లాండ్ టైటిలింగ్ చట్టం రద్దు చేశాం. 16వేల టీచర్ పోస్టులు భర్తీ చేయబోతున్నాం. అన్న క్యాంటీన్లు పునరుద్ధరించాం. దీపం పథకం కింద ఏడాదికి 3 సిలిండర్లు ఉచితంగా ఇస్తున్నాం. ఉచిత ఇసుక విధానం అమలు చేస్తున్నాం. రాబోయే రోజుల్లో ఇంకా బలంగా చేస్తాం.

- మిగతా3లో



## 'స్వర్ణాంధ్ర' సాధనలో భాగస్వాములు కండి!

- ఆర్యవైశ్యులకు చంద్రబాబు పిలుపు
- త్యాగం, శక్తికి ప్రతీక వాసవీ మాత: సీఎం
- పెనుగొండలోని వాసవీ ధామ్ సందర్శన
- అమ్మవారికి తొలిసారి పట్టువస్త్రాల సమర్పణ
- కన్యకా పరమేశ్వరికి ప్రత్యేక పూజలు
- కల్లుగీత కార్మికులతో మాట్లాడిన చంద్రబాబు
- కార్పొరేషన్ ద్వారా వ్యాపారాభివృద్ధికి తోడ్పాటు
- రాజకీయంగా, ఆర్థికంగా పైకి తీసుకొస్తామని హామీ

స్వర్ణసాగరం పెనుగొండ

రాష్ట్ర అభివృద్ధి కోసం రూపొందించిన స్వర్ణాంధ్ర విజన్-2047లో ఆర్యవైశ్యులు భాగస్వాములు కావాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పిలుపునిచ్చారు. వ్యాపార, వాణిజ్య రంగాల్లో ఆర్యవైశ్యులను వృద్ధి చేయాలన్న ఉద్దేశంతో ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటైందన్నారు. దాని ద్వారా వారి

- మిగతా3లో

## అందరికీ దేశాభివృద్ధి ఫలాలు



- రాష్ట్రపతి ద్రౌపది ముర్ము
- "బడ్జెట్-2025లో రైతులు, మహిళలు, పేదలు, యువతకు ప్రాధాన్యం ఇస్తున్నాం.
- మా ప్రభుత్వం మూడో టెర్మ్‌లో మూడు రెట్ల వేగంతో అభివృద్ధి దూసుకెళ్తోంది
- దేశాభివృద్ధి ఫలాలు అందరికీ అందాలన్నదే మా లక్ష్యం
- అందుకే వేగంగా నిర్ణయాలు తీసుకుని అమలు చేస్తున్నాం.



## వికసిత్ భారత్‌కు ఊతమిచ్చేలా బడ్జెట్

- దేశ ప్రజల ఆశలు, ఆకాంక్షలు నెరవేర్చేలా బడ్జెట్ ఉంటుంది
- 2014 తరువాత మొదటి సారిగా విదేశాల నుంచి ఎటువంటి ప్రయత్నమూ జరగలేదు
- ఈ దఫా పార్లమెంట్ సెషన్ ఒక విధంగా విశిష్టమైనది.
- ప్రతిపక్షాల తీరుపై కూడా వ్యంగ్యోక్తులు విసిరిన ప్రదాని మోడీ.
- 2047 నాటికి 'వికసిత్ భారత్' లక్షాన్ని సాధించడంలో కొత్త విశ్వాసాన్ని, శక్తిని ఈ బడ్జెట్ సెషన్ ఇస్తుందనే దృఢనమ్మకం




## యూనిఫామ్ ఇక ఉండదంటేనే భావోద్వేగంగా ఉంది

- నా జీవితంలో ఇవి ఉద్విగ్నభరిత క్షణాలు
- సర్వీసులో చేరినప్పటి నుంచి అనేక సవాళ్లు చూశా
- సంప్రదాయ పోలీసింగ్ నుంచి సాంకేతిక పోలీసింగ్ వైపు మారాం
- పదవీ విరమణ వీడ్కోలులో
- ఏపీ డీజీపీ ద్వారకా తిరుమలరావు
- తిరుమలరావు పోలీసు శాఖలో చెరగని ముద్రవేశారు: నూతన డీజీపీ హరీష్ కుమార్ గుప్తా

# ఉద్యోగాలే.. ఉద్యోగాలు

- యువతకు ప్రభుత్వం బంపర్ బొనాంజా
- ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ ముగియగానే డీఎస్సీ నోటిఫికేషన్
- మంత్రి నారా లోకేశ్
- డీఎస్సీ అభ్యర్థులకు తియ్యని కబురు చెప్పిన కూటమి ప్రభుత్వం
- మార్చిలో డీఎస్సీ నోటిఫికేషన్
- విద్యా సంవత్సరం ప్రారంభంలోపే నియామకాలు పూర్తి



స్వర్ణసాగరం అమరావతి

డీఎస్సీ నోటిఫికేషన్‌పై మంత్రి నారా లోకేష్ కీలక ప్రకటన చేశారు. శుక్రవారం పార్టీ కేంద్ర కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో లోకేష్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ ముగియగానే డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయనున్నట్లు తెలిపారు. మార్చిలో ప్రక్రియ ప్రారంభించి విద్యాసంవత్సరం ప్రారంభంలోనే టీచర్ల భర్తీ పూర్తి చేస్తామన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోనూ, నవ్యాంధ్రలోనూ 80 శాతంపైగా టీచర్ల నియామకం చేసింది తెలుగుదేశం ప్రభుత్వమే అని చెప్పుకొచ్చారు. ఉపాధ్యాయ సంఘాలతో నిత్యం సంప్రదింపులు జరుపుతూ ప్రజాస్వామ్య స్వేచ్ఛ కల్పిస్తున్నామన్నారు. ప్రభుత్వం తీసుకునే ప్రతీ నిర్ణయంలోనూ టీచర్ల అభిప్రాయ సేకరణ

- మిగతా3లో

# ఏపీలో గవర్నన్స్ ప్రపంచానికే రోల్ మోడల్

- వాట్సప్ గవర్నెన్స్ లాంటి ఆలోచన నారా లోకేష్ మదిలో పుట్టిన వినూత్న ఆలోచన
- ఈ సేవల ద్వారా ప్రభుత్వ సేవలు ప్రజలకు మరింత చేరువ
- వాట్సప్ గవర్నెన్స్ ని సద్వినియోగం చేసుకోవాలనీ ప్రజలను కోరిన మంత్రి ఎన్ఎండి ఫరూక్




## 'పేలవంగా ఉంది'

- 'రాష్ట్రప్రతి చివరి వరకు చాలా అలసిపోయారు
- ఆమె మాట్లాడలేకపోయారు.
- రాష్ట్రపతి ప్రసంగంపై సోనియా గాంధీ వ్యాఖ్యలు
- మరోవైపు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ వ్యాఖ్యలపై బీజేపీ మండిపాటు



స్వర్ణసాగరం
జాతీయ తెలుగు దినపత్రిక



# అందరికీ దేశాభివృద్ధి ఫలాలు

ఢిల్లీ: ప్రపంచంలోనే భారత్‌ను మూడో ఆర్థిక శక్తిగా నిలపనున్నట్లు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము తెలిపారు. దేశాభివృద్ధి ఫలాలు అందరికీ అందించడమే లక్ష్యమని అన్నారు. వన్ నేషన్.. వన్ ఎలక్షన్‌కు తమ ప్రభుత్వం కట్టుబడి ఉన్నట్లు రాష్ట్రపతి పేర్కొన్నారు. జనవరి 31న పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు ప్రారంభం అయ్యాయి. ఈ సందర్భంగా ఉభయసభలను ఉద్దేశిస్తూ పార్లమెంట్‌లో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రసంగించారు. ఈ నేపథ్యంలో మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్‌కు పార్లమెంట్ ఉభయ సభలు నివాళులు అర్పించాయి. ప్రధానిగా ఆయన చేసిన సేవలను పార్లమెంట్ సాక్షిగా కొనియాడారు. మరోవైపు మహా కుంభమేళా తొక్కిసలాట ఘటనలో మృతులకు సైతం ఉభయ సభల సభ్యులు నివాళులు అర్పించారు.

ఈ సందర్భంగా రాష్ట్రపతి ప్రసంగిస్తూ.. "బడ్జెట్–2025లో రైతులు, మహిళలు, పేదలు, యువతకు ప్రాధాన్యం ఇస్తున్నాం. మా ప్రభుత్వం మూడో టెర్మ్‌లో మూడు రెట్ల వేగంతో అభివృద్ధి దూసుకెళ్తోంది. దేశాభివృద్ధి ఫలాలు అందరికీ అందాలన్నదే మా లక్ష్యం. అందుకే వేగంగా నిర్ణయాలు తీసుకుని అమలు చేస్తున్నాం. 3 కోట్ల మంది పేద కుటుంబాలకు ఇళ్లు నిర్మిస్తున్నాం. పేద, మధ్యతరగతి



ప్రజలకు హోమ్ లోన్ సబ్సిడీ ఇస్తున్నాం. 25 కోట్ల మందిని పేదరికం నుంచి బయటకు తెచ్చాం. రూ.70 వేల కోట్లతో గ్రామీణ రహదారులు అభివృద్ధి చేస్తున్నాం. ఉద్యోగుల కోసం 8వ వేతన సంఘాన్ని నియమించాం. వన్ నేషన్ – వన్ ఎలక్షన్ దిశగా అడుగులు వేస్తున్నాం. ట్యాక్స్ విధానాలను సరళీకరించాం. భారత్ త్వరలోనే మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా మారుతుంది. చట్ట సభల్లో మహిళలకు రిజర్వేషన్లతో గొప్ప ముందడుగు వేస్తున్నాం. 70 ఏళ్లు దాటిన 6 కోట్ల మందికి ఆరోగ్య బీమా కల్పిస్తున్నాం. యువతకు ఉద్యోగాల కల్పనపై ప్రత్యేక దృష్టి పెట్టాం. భారతీయులు అంతరిక్షంలో అడుగుపెట్టే రోజు దగ్గర్లోనే ఉంది. భారత మహిళలు ఒలింపిక్స్‌లో పతకాలు సాధిస్తున్నారు. విద్యా రంగంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టింది. భారత్‌ను గ్లోబల్ ఇన్నోవేషన్ పవర్ హౌస్‌గా మారుస్తాం. ఇండియా ఏఐ మిషన్‌ను ప్రారంభించాం. నేషనల్ రీసెర్చ్ ఫౌండేషన్ ప్రారంభించాం. స్పోర్ట్స్ నుంచి స్పేస్ వరకూ భారత్ దూసుకుపోతోంది. ఎంఎస్ఎమ్ఈల కోసం క్రెడిట్ గ్యారెంటీ స్కీమ్ తీసుకొచ్చాం. ఇ–గవర్నెన్స్‌కు ప్రాధాన్యం ఇస్తున్నాం. ప్రపంచస్థాయి మౌలిక వసతులు కల్పిస్తున్నాం. పౌర విమానయాన రంగం అభివృద్ధి చెందుతోంది. పోలవరం ప్రాజెక్టు పూర్తి చేయడానికి కృషి చేస్తున్నాం. పోలవరం నిర్మాణానికి రూ.12 వేల కోట్లు ఖర్చు చేస్తున్నాం. సైబర్ సెక్యూరిటీలో సమర్థత పెంచుతున్నాం. దేశ ఆర్థిక, సామాజిక, జాతీయ భద్రతకు పని చేస్తున్నాం. డిజిటల్ మోసాలు, సైబర్ క్రైమ్, డీప్ ఫేక్ పెనుముప్పుగా మారాయి. దళితులు, వెనకబడిన వర్గాలకు ప్రభుత్వ అభివృద్ధి ఫలాలు అందిస్తున్నాం. ఆదివాసీ ప్రాంతాల్లో 30 వైద్య కళాశాలలు ప్రారంభించాం. అమృత్ భారత్, నమో భారత్ రైళ్లు అందుబాటులోకి తెచ్చాం. ప్రజారోగ్యానికి అధిక ప్రాధాన్యం ఇస్తున్నాం. పెరుగుతున్న క్యాన్సర్ కేసుల దృష్ట్యా ఔషధాలపై కస్టమ్స్ సుంకం తగ్గించామని" చెప్పారు.

# వికసిత్ భారత్‌కు ఊతమిచ్చేలా బడ్జెట్

**న్యూఢిల్లీ :** పార్లమెంట్ సెషన్ ప్రారంభం కావడానికి ముందు దేశంలో 'అగ్గి రగిల్చేందుకు' బహుశా 2014 తరువాత మొదటి సారిగా విదేశాల నుంచి ఎటువంటి ప్రయత్నమూ జరగలేదని ప్రధాని నరేంద్ర మోడీ శుక్రవారంచెప్పారు. పార్లమెంట్ బడ్జెట్ సెషన్‌కు ముందు విలేకరులతో మాట్లాడిన ప్రధాని మోడీ ప్రతిపక్షాల తీరుపై కూడా వ్యంగ్యోక్తులు విసిరారు. 2014 దరిమిలా ప్రతి సెషన్‌కు ముందు ఏదో ఒక అలజడి రేకెత్తించేందుకు విదేశాల్లో కొందరు సిద్ధంగా ఉండేవారని, అటువంటి యత్నాలను ఎగసనదోసేవారికి ఇక్కడా కొరత ఉండేది కాదని ఆయన ఆరోపించారు. (బహుశా 2014 తరువాత మొదటిసారిగా పార్లమెంట్ బడ్జెట్ సెషన్‌కు ఒకటి రెండు రోజుల ముందు విదేశాల నుంచి అగ్గి రగిల్చేందుకు ఎటువంటి యత్నమూ జరగలేదు' అని అన్నారు. 'విదేశాల్లో ఎక్కడ నుంచీ అగ్గి రగిల్చే యత్న ఏదీ జరగకనపోవడం గల పది సంవత్సరాల్లో మొదటిసారిగా చూస్తున్నాను' అని ప్రధాని చెప్పారు.తన ప్రభుత్వం మూడవ విడత శనివారం తన పూర్తి స్థాయి బడ్జెట్‌ను ప్రవేశపెట్టనుండడంతో, నిరుపేద, మధ్య తరగతి వర్గాలవారిని లక్ష్మీదేవి కనికరించాలని తాను ప్రార్థించినట్లు తెలియజేశారు. పార్లమెంట్ సమావేశాలు సజావుగా సాగేందుకు ప్రతిపక్షాలు సహకరిస్తాయని భావిస్తున్నట్లు చెప్పారు. మూడోసారి ఎన్డీయేకు ప్రజలు పట్టం కట్టారని.. పార్లమెంట్‌లో సంపూర్ణ బడ్జెట్ ప్రవేశపెడుతున్నట్లు చెప్పారు. ఈ బడ్జెట్ ప్రజల్లో కొత్త విశ్వాసం నింపుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. పేదలు, సామాన్యులపై మహాలక్ష్మి కృప ఎప్పటికీ ఉండాలని ఆకాంక్షించారు. భారత శక్తి సామర్థ్యాలు మనకు విశేష గుర్తింపునిస్తాయన్నారు. ఈ బడ్జెట్ ప్రజల్లో కొత్త విశ్వాసం నింపుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. దేశ ప్రజల ఆశలు, ఆకాంక్షలు నెరవేర్చేలా బడ్జెట్ ఉంటుందన్నారు. 2047 నాటికి 'వికసిత్ భారత్' లక్ష్యాన్ని సాధించడంలో కొత్త విశ్వాసాన్ని, శక్తిని ఈ బడ్జెట్ సెషన్ ఇస్తుందనే దృఢనమ్మకాన్ని మోడీ వ్యక్తం చేశారు. సర్వతోముఖ అభివృద్ధి కోసం తన ప్రభుత్వం మూడవ విడత మిషన్ తరహాలో వ్యవహరిస్తోందని ఆయన చెప్పారు.



సృజనాత్మకత, సమ్మిళితం, పెట్టుబడి ప్రభుత్వ ఆర్థిక అజెండాను తీర్చిదిద్దాయని ఆయన తెలిపారు. ఈ సెషన్‌లో పలు చరిత్రాత్మక బిల్లులు చేపట్టనున్నట్లు, దేశ పటిష్ఠతకు సమగ్ర చర్చ అనంతరం అవి చట్టాలు కానున్నట్లు మోడీ చెప్పారు. 'ముఖ్యంగా, మహిళలు సమాన హక్కులు పొందేందుకు, వర్గ లేదా మతవిశ్వాస ఆధారిత వివక్ష తొలగించేందుకు వీలుగా వారి సాధికారతకు ఈ సెషన్‌లో ముఖ్యమైన నిర్ణయాలు తీసుకోనున్నారు' అని ఆయన సూచించారు.ప్రతి ఎంపి, ముఖ్యంగా యువ ఎంపిలు ఈ సెషన్‌లో 'వికసిత్ భారత్' అజెండాకు దోహదం చేస్తారనే దృఢనమ్మకాన్ని కూడా మోడీ వ్యక్తం చేశారు. 'సంస్కరణ, వ్యవహరణ, పరివర్తన' మంత్రం గురించి మోడీ వక్కాణిస్తూ, శీఘ్రతర అభివృద్ధిని సాధించవలసి ఉంటుందని, సంస్కరణపైననే గరిష్ఠ స్థాయిలో ప్రాధాన్యం ఉందని చెప్పారు. రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు కలసి వ్యవహరించవలసి ఉంటుందని, ప్రజల భాగస్వామ్యం ద్వారా పరివర్తనను చూడవచ్చునని ఆయన సూచించారు. 'మనది పిన్న వయస్క దేశంఁ ఇప్పుడు 2025 వయోవర్గంలో ఉన్న యువజనులు 45, 50 ఏళ్ల వారు అయినప్పుడు వారి అభివృద్ధి భారతదేశ అతిపెద్ద లబ్ధిదారులు అవుతారు. వారి వయో దశలో వారు విధాన నిర్ణయ వ్యవస్థలో కూర్చుంటారుఁ వారు గర్వంగా అభివృద్ధి చెందిన భారత్‌తో పాటు ముందుకు సాగుతారు' అని మోడీ పేర్కొన్నారు.ఈ బడ్జెట్ సెషన్‌లో ఎంపిలు అందరూ అభివృద్ధి భారతం సంకల్పాన్ని పటిష్ఠం చేసేందుకు కృషి చేస్తారని మోడీ అన్నారు. 'ముఖ్యంగా మన యువ ఎంపిలకు ఇది సువర్ణావకాశం, ఎందుకంటే ఇప్పుడు సభలో మరింత చైతన్యం, భాగస్వామ్యంతో అభివృద్ధి భారత ఫలాలను వారు తమ కళ్ల ముందు చూడగలరు. అందువల్ల ఇది యువ ఎంపిలకు అమూల్య అవకాశం' అని ప్రధాని అన్నారు. 'మనం ఈ బడ్జెట్ సెషన్‌లో దేశం ఆశలు, ఆకాంక్షల సాఫల్యానికి కృషి చేయగలమని ఆశిస్తున్నాను' అని మోడీ చెప్పారు. కాగా, శుక్రవారం బడ్జెట్ సెషన్ ప్రారంభానికి ముందు లోక్‌సభలో సమీకృతమైన పార్లమెంట్ ఉభయ సభలను ఉద్దేశించి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రసంగించారు. కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ వరుసగా ఎనిమిదవ సారి శనివారం కేంద్ర బడ్జెట్‌ను ప్రవేశపెట్టనున్నారు.

ఈ బడ్జెట్ వికసిత్ భారత్‌కు ఊతం ఇస్తుందని పేర్కొన్నారు. వికసిత్ భారత్ 2047 లక్ష్యంతో పనిచేయాలని ప్రధాని మోదీ పేర్కొన్నారు. ఇన్నోవేషన్, ఇన్‌క్లూజన్, ఇన్వెస్ట్‌మెంట్ లక్ష్యంతో దూసుకెళ్తున్నట్లు చెప్పారు. కొత్త విధానాలపైనే ఆర్థిక ప్రగతి ఆధారపడి ఉంటుందని మోదీ వివరించారు. ఈ సమావేశాల్లో కీలక బిల్లులు ప్రవేశపెట్టనున్నట్లు చెప్పారు. అన్ని అంశాలపై సమగ్ర చర్చ జరిగేలా సభ్యులు సహకరించాలని, బిల్లులకు విపక్షాలు మద్దతు తెలపాలని విజ్ఞప్తి చేశారు.

కాగా, జనవరి 31 నుంచి ఏప్రిల్ 4 వరకు రెండు విడతల్లో బడ్జెట్ సమావేశాలు జరుగుతాయి. మొదటి విడత సమావేశాలు ఫిబ్రవరి 13న ముగుస్తాయి. ఈ సమావేశాల్లో 16 బిల్లులను ప్రవేశపెట్టాలని ప్రభుత్వం భావిస్తున్నది. వక్ఫ్(సవరణ) బిల్లు, బ్యాంకింగ్ చట్టాల(సవరణ) బిల్లు, రైల్వే(సవరణ) బిల్లు, విపత్తు నిర్వహణ(సవరణ) బిల్లుతో పాటు వలస, విదేశీయుల బిల్లులను ప్రభుత్వం ప్రవేశపెట్టనున్నది. ఈ నేపథ్యంలో గురువారం రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అధ్యక్షతన అఖిలపక్ష సమావేశం జరిగింది. పార్లమెంటరీ కమిటీల్లో మెజార్టీని ఉపయోగించి అజెండాను కేంద్రం బలవంతంగా రుద్దుతున్నదని విపక్షాలు ఆరోపించాయి.

# 'స్వర్ణాంధ్ర' సాధనలో భాగస్వాములు కండి!

-మొదటిపేజీ తరువాయి

వ్యాపారాభివృద్ధికి సహకరిస్తామని భరోసా ఇచ్చారు. వాసవీ మాత ఆత్మార్పణదినం సందర్భంగా శుక్రవారం పశ్చిమగోదావరి జిల్లా పెనుగొండలో నగరేశ్వరస్వామి ఆలయంలో కొలువుదీరిన వాసవీ కన్యకా పరమేశ్వరి అమ్మవారిని ముఖ్యమంత్రి దర్శించుకున్నారు. వేద పండితులు శాస్త్రోక్తంగా ముఖ్యమంత్రితో అమ్మవారికి పూజలు చేయించి ఆయనకు ఆశీర్వచనాలు అందించారు. అనంతరం ఆయన సమీపంలోని వాసవీధామ్‌ను సందర్శించారు. ఈ ఆలయాన్ని దర్శించడం తన పూర్వజన్మ సుకృతం అన్నారు. దేశవ్యాప్తంగా అమ్మవారికి ఆర్యవైశ్యులు ఆలయాలు నిర్మించారని, ఇక్కడి వాసవీ మాత ఆలయానికి భవిష్యత్తులో మరింత పేరు ప్రఖ్యాతలు లభిస్తాయని ముఖ్యమంత్రి చెప్పారు. 90 అడుగుల పంచలోహ వాసవీ మాత విగ్రహానికి పూజలు చేశారు. ఈ సందర్భంగా వాసవీధామ్ ట్రస్ట్ సభ్యులు చంద్రబాబును సత్కరించారు. తర్వాత సీఎం భక్తులనుద్దేశించి మాట్లాడారు. "మహిళల ఆత్మగౌరవాన్ని వాసవీ కన్యకాపరమేశ్వరి అమ్మవారు చాటారు. శాంతి కోసం వాసవీ మాత ఆత్మ బలిదానం చేశారు. ఆర్యవైశ్యుల ఇలవేల్పు, అహింసకు, ఆత్మ త్యాగానికి, ధర్మనిరతికి, శాంతికి ప్రతిరూపం వాసవీ కన్యకాపరమేశ్వరి. అమ్మను వేడుకుంటే శాంతి, సంపద, రక్షణ. ఆశీస్సులు మెండుగా లభిస్తాయని అందరికీ నమ్మకం. దేశవ్యాప్తంగా ఆర్యవైశ్యులు కొలిచే దేవత వాసవీ కన్యకా పరమేశ్వరి. త్యాగానికి, శక్తికి, సంకల్పానికి ప్రతీకైన అమ్మవారికి ప్రభుత్వం తరఫున తొలిసారిగా పట్టువస్త్రాలను సమర్పించడం పూర్వ జన్మ సుకృతం" అని చంద్రబాబు పేర్కొన్నారు. వాసవీ మాత ఆలయం, వాసవీధామ్‌లో చంద్రబాబు సుమారు రెండు గంటలు గడిపారు.



### నేడు అన్నమయ్య జిల్లాకు సీఎం

ముఖ్యమంత్రి చంద్రబాబు శనివారం అన్నమయ్య జిల్లా సంబేపల్లెలో పర్యటించనున్నారు. గన్నవరం నుంచి విమానంలో బయలుదేరి కడప విమానాశ్రయానికి మధ్యాహ్నం 12.05 గంటలకు చేరుకుంటారు. అక్కడి నుంచి హెలికాప్టర్‌లో బయలుదేరి 12.20 గంటలకు సంబేపల్లెకి వస్తారు. ఒంటిగంటకు సంబేపల్లెలో ఎన్టీఆర్ విగ్రహ ఆవిష్కరణలో పాల్గొంటారు. 1.50 గంటలకు పింఛన్ లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి వారితో మాట్లాడి పింఛన్ అందజేస్తారు. అనంతరం తిరుగు ప్రయాణం అవుతారు.

### బీసీలకు అన్ని విధాల అండగా ఉంటాం

బీసీలకు స్థానిక సంస్థల్లో రిజర్వేషన్‌లు కల్పించిన ఘనత ఎన్టీఆర్‌దేనని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. దానికి కొనసాగింపుగానే తెలుగుదేశం పార్టీ చట్ట సభల్లో ఎంపీలుగా, ఎమ్మెల్యేలుగా బీసీలకు అవకాశాలు కల్పించిదన్నారు. పెనుగొండ హెలిప్యాడ్ వద్ద శెట్టిబలిజ, గౌడ, యాదవ, శ్రీశయన తదితర గీత కార్మిక సంఘాల సభ్యులతో చంద్రబాబు మాట్లాడారు. "బీసీలంటే తెలుగుదేశం.. తెలుగుదేశం అంటే బీసీలు. వారిని రాజకీయంగా, ఆర్థికంగా పైకి తీసుకొచ్చింది టీడీపీ. వారికి ఎంపీలుగా, ఎమ్మెల్యేలుగా కూడా రిజర్వేషన్‌లు కల్పించాలని పోరాడుతున్నది టీడీపీయే. గడిచిన ఎన్నికల్లో 141 బీసీ కులాలు ఏకమై టీడీపీకి అండగా నిలబడ్డాయి. అన్ని స్థాయిల్లోనూ బీసీలకు టీడీపీ న్యాయం చేసింది. ఎన్నికల్లో హామీ ఇచ్చిన విధంగా 10 శాతం మద్యం షాపులను కల్లుగీత కార్మికులకు కేటాయించాం. అందులో 50 శాతం డిపాజిట్‌తోనే షాపులు ఇచ్చేలా చర్యలు తీసుకున్నాం. యాంత్రీకరణతో కుల వృత్తులు పోయాయి. చేతి వృత్తులకు కష్టకాలం వచ్చింది. కల్లుగీతకు కష్టం వచ్చింది. అందుకే బీసీ వర్గాల్లో కుల వృత్తులందరికీ, వెనుకబడిన వర్గాలకు పూర్వ వైభవం తీసుకురావడానికి ఎన్డీఏ, టీడీపీ కట్టుబడి ఉన్నాయి. నేను.. పవన్ కల్యాణ్.. బీజేపీ కూడా బీసీల అభ్యున్నతికి కట్టుబడి ఉన్నాం. ఈ విషయాన్ని పది మందికీ చెప్పండి. పార్టీ బలంగా ఉంటేనే ప్రభుత్వం బలంగా ఉంటుంది. గత ఐదేళ్లు రాష్ట్రం అధోగతి పాలైంది. పార్టీ శ్రేణులు తిరిగే పరిస్థితి లేకుండా పోయింది. అటువంటి చీకటి రోజులు మళ్లీ రాకూడదు. భవిష్యత్తుపై భరోసా ఇవ్వడానికి 2047 విజన్ తీసుకొచ్చాం. అప్పటికి రాష్ట్రాన్ని స్వర్ణాంధ్రగా తీర్చిదిద్దుతాం. గీత కార్మికులను అభివృద్ధి చేస్తాం" అని చంద్రబాబు భరోసా ఇచ్చారు. పెనుగొండకు విచ్చేసిన చంద్రబాబుకు మంత్రి నిమ్మల రామానాయుడు, ఎమ్మెల్యేలు పితాని సత్యనారాయణ, ఆరిమిల్లి రాధాకృష్ణ, పులపర్తి అంజిబాబు, బొలిశెట్టి శ్రీనివాస్, ఏపీఐఐసీ చైర్మన్ మంతెన రామరాజు తదితరులు స్వాగతం పలికారు.

## దేశంలోకి చొరబడేందుకు యత్నించిన ఇద్దరు టెర్రరిస్టులు.. మట్టుబెట్టిన సైన్యం




శ్రీనగర్: జమ్ముకశ్మీర్‌లో అక్రమచొరబాటుకు యత్నించిన ఇద్దరు ఉగ్రవాదులను భద్రతాబలగాలు మట్టుబెట్టాయి. గురువారం రాత్రి పూంచ్ సెక్టార్‌లోని సరిహద్దు నియంత్రణ రేఖ వద్ద ఇద్దరు ముష్కరులు దేశంలోకి చొరబడేందుకు ప్రయత్నించారు. గుర్తించిన భద్రతా బలగాలు వారిని అడ్డుకునేందుకు యత్నించగా, ఇరుపక్షాల మధ్య భారీగా కాల్పులు చోటుచేసుకున్నాయి. ఈ క్రమంలో భారత సైన్యానికి చెందిన వైట్ నైట్ కార్ప్స్ జరిపిన కాల్పుల్లో ఇద్దరు టెర్రరిస్టులు హతమయ్యారు. ఎల్ఓసీ వద్ద రాత్రంతా కాల్పులు జరిగాయని, ఘటనా స్థలంలో భారీగా ఆయుధాలను స్వాధీనం చేసుకున్నామని వైట్ నైట్ కార్ప్స్ ఎక్స్ వేదికగా వెల్లడించింది. ఆ ప్రాంతంలో గాలింపు చేపట్టామని తెలిపింది. గత నెలలో కుల్గామ్‌లో జరిగిన ఎన్‌కౌంటర్‌లో ఐదుగురు ఉగ్రవాదులు హతమయ్యారు. డిసెంబర్ 18న కుల్గామ్ జిల్లాలోని బెహిబాగ్ ప్రాంతంలో టెర్రరిస్టులు ఉన్నారనే సమాచారంలో భద్రతా బలగాలు కార్డన్ సెర్చ్ నిర్వహించాయి. ఈ సందర్భంగా ఉగ్రవాదులు, భద్రతా దళాలకు మధ్య జరిగిన కాల్పుల్లో ఐదుగురు ముష్కరులు చనిపోయారు.

## మోదీ ఆమెరికా పర్యటనపై విదేశాంగ శాఖ ఏం చెప్పిందంటే?




**న్యూఢిల్లీ:** ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అమెరికాలో పర్యటించే అవకాశంపై కేంద్ర విదేశాంగ శాఖ స్పష్టత ఇచ్చింది. కొద్దిరోజుల క్రితమే ప్రధాని మోదీ, అధ్యక్షుడు ట్రంప్ ఫోనులో సంభాషించుకున్నారని, సాధ్యమైనంత త్వరగా మోదీ అమెరికాలో పర్యటించేందుకు ఇరుదేశాల అధికారులు కసరత్తు చేస్తున్నారని ఎంఈఏ ప్రతినిధి రణ్‌ధీర్ జైశ్వాల్ చెప్పారు. ఇండో–అమెరికా సంబంధాలు మరింత బలోపేతం చేసే దిశగా మోదీ పర్యటన ఉంటుందని, ఏ తేదీల్లో అమెరికా వెళ్తారనేది త్వరలోనే తెలియజేస్తామని వివరించారు. 26/11 ముంబై పేలుళ్ల నిందితుడు తహవూర్ రాణాను ఇండియాకు రప్పించే విషయమై జైశ్వాల్ మాట్లాడుతూ, నిందితుడి పిటిషన్‌ను అమెరికా సుప్రీంకోర్టు కొట్టేసిందని, దీంతో సాధ్యమైనంత త్వరగా అతన్ని భారతదేశానికి అప్పగించేందుకు అవసరమైన విధివిధానాలపై అమెరికాతో సంప్రదింపులు సాగిస్తున్నామని చెప్పారు.

అక్రమ వలసలపై..

అక్రమ వలసలపై ఇండియా వైఖరి చాలా స్పష్టంగా ఉందని, వీటిని ఎట్టపరిస్థితుల్లోనూ అంగీకరించరాదన్నదే భారత్ వైఖరి అని తెలిపారు. మైగ్రేషన్, మొబిలిటీపై ఇండియా–యూఎస్ మధ్య పరస్పర సహకారం ఉందన్నారు. అక్రమ వలసల నిరోధానికి అవసరమైన ప్రక్రియతో ముందుకు వెళ్తామని చెప్పారు.

## ఆప్‌కు షాక్.. ఏడుగురు సిట్టింగ్ ఎమ్మెల్యేలు రాజీనామా



**న్యూఢిల్లీ:** అసెంబ్లీ ఎన్నికల వేళ ఆమ్ ఆద్మీ పార్టీకి గట్టిదెబ్బ తగిలింది. ఏడుగురు సిట్టింగ్ ఎమ్మెల్యేలు పార్టీకి శుక్రవారంనాడు రాజీనామా చేశారు. మరో ఐదు రోజుల్లో (ఫిబ్రవరి 5) పోలింగ్ ముంచుకొస్తున్న తరుణంలో ఎమ్మెల్యేల రాజీనామా ఆ పార్టీలో అసంతృప్తి పెరిగిందనే సంకేతాలకు తావిస్తోందని అంటున్నారు. పార్టీకి రాజీనామా చేసిన ఎమ్మెల్యేలలో భావనా గౌర్ (పాలం), రాజేష్ రిషి (జనక్‌పురి), మదన్‌లాల్ (కస్తూర్బా నగర్), రోహిత్ కుమార్ మెహ్రౌలియా (త్రిలోక్‌పురి), భూపిందర్ సింగ్ జూన్ (బిజ్వాసన్), నరేష్ యాదవ్ (మెహ్రౌలి) పవన్ కుమార్ శర్మ (ఆదర్శ్ నగర్) ఉన్నారు. నరేష్ యాదవ్ శుక్రవారంఉదయం తన రాజీనామాను ప్రకటించడంలో పార్టీలో అంతర్గత కలహాలు ముదిరినట్టు ఊహాగానాలు మొదలయ్యారు. అయితే మరో ఆరుగురు ఎమ్మెల్యేలు కూడా రాజీనామా చేయడం పార్టీకి గట్టిదెబ్బగా అంచనా వేస్తున్నారు. ఈ పరిణామం అరవింద్ కేజ్రీవాల్‌కు గట్టి సవాలు కావచ్చని చెబుతున్నారు.

ఎమ్మెల్యేల తదుపరి చర్య ఏమిటి?

అసెంబ్లీ ఎన్నికల్లో టిక్కెట్లు ఇవ్వకపోవడం, పార్టీలో అంతర్గత పరిస్థితులపై అసంతప్తి వంటి కారణాలు ఎమ్మెల్యేల రాజీనామాకు దారితీసినట్టు ప్రచారం జరుగుతుండగా, వీరి తదుపరి చర్యపై కూడా చర్చ జరుగుతోంది. రాజీనామా చేసిన ఎమ్మెల్యేలు మాత్రం వేరే పార్టీలో చేరే అవకాశాలపై ఇంతవరకూ ఎలాంటి ప్రకటన లేదు. మరోవైపు, ఎమ్మెల్యేల సామూహిక రాజీనామాపై ఆప్ సైతం అధికారికంగా ఎలాంటి వ్యాఖ్యలు చేయలేదు. అయితే, సామూహిక రాజీనామాలతో కీలక నియోజకవర్గాల్లో ఆప్ విజయావకాశాలపై ప్రభావం చూపే అవకాశాలు ఉండవచ్చని రాజకీయ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు.

## 'పేలవంగా ఉంది'..



**న్యూఢిల్లీ:** పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల తొలి రోజు ఉభయసభలనుద్దేశించి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రసంగించారు. రాజ్యసభ ఎంపీ, కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీ దీనిపై స్పందించారు. రాష్ట్రపతి ప్రసంగం పేలవంగా ఉందని వ్యాఖ్యానించారు. దీనిపై వివాదం చెలరేగింది. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రసంగంపై స్పందించాలని సోనియా గాంధీని మీడియా ప్రతినిధులు అడిగారు. 'తప్పుడు వాగ్దానాలు' అని మెల్లగా ఆమె అన్నారు. 'రాష్ట్రప్రతి చివరి వరకు చాలా అలసిపోయారు. ఆమె మాట్లాడలేకపోయారు. పేలవంగా ఉంది' అని వ్యాఖ్యానించారు. కాగా, లోక్‌సభలో ప్రతిపక్ష నేత అయిన రాహుల్ గాంధీ కూడా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రసంగంపై స్పందించారు. తన తల్లి వ్యాఖ్యలను ఆయన సమర్థించారు. 'బోరింగ్ నో కామెంట్స్ అదే విషయాన్ని మళ్లీ మళ్లీ చెబుతున్నారా?' అంటూ సోనియా గాంధీ మాటల భావాన్ని ప్రస్తావించారు. మరోవైపు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ వ్యాఖ్యలపై బీజేపీ మండిపడింది. వారు అవమానకరమైన వ్యాఖ్యలు చేశారని బీజేపీ ఎంపీ సుకాంత మజుందార్ విమర్శించారు. 'సోనియా గాంధీ, రాహుల్ గాంధీ వంటి నాయకులు రాష్ట్రపతిపై ఇలాంటి వ్యాఖ్యలు చేయకూడదు. ద్రౌపది ముర్ము ఆదివాసీ కుటుంబానికి చెందినవారు. ఇప్పుడు ఆమె మన దేశంలో నంబర్ వన్ పౌరురాలు. కాంగ్రెస్ జమీందారీ మనస్తత్వం దానిని అంగీకరించదు. అందుకే వారు ఆమె ప్రసంగాన్ని వ్యతిరేకిస్తున్నారు' అని అన్నారు.

# జూన్‌లోపు ముచ్చటగా మూడు

-మొదటిపేజీ తరువాయి

ఇప్పటికే 70 శాతం హామీలు అమలు చేయగలిగాం' అని వివరించారు. ప్రఖ్యాత కిమ్స్ ఆస్పత్రి అమరావతిలో మెడికల్ కళాశాల, డీమ్డ్ మెడికల్ యూనివర్సిటీ పెట్టడానికి ముందుకొచ్చిందని సీఎం చెప్పారు. వినుకొండలో తమకున్న 700 ఎకరాల్లో వైద్య రంగానికి సంబంధించిన వివిధ విభాగాల వారికి శిక్షణ ఇవ్వడానికి భారీ శిక్షణ కేంద్రం ఏర్పాటుకు కూడా ఆ సంస్థ నిర్ణయించిందని, లక్షల ఉద్యోగాలు కల్పిస్తామందని తెలిపారు.



**పొలిట్‌బ్యూరో నిర్ణయాలివీ..**

డాక్టర్ సుధాకర్‌కు వేధింపులు, ఆయన మరణం.. మాచర్లలో జరిగిన చంద్రయ్య రాజకీయ హత్య మొదలైనవాటిపై విచారణ జరిపి బాధ్యులను శిక్షించడానికి ప్రత్యేక ట్రైబ్యునల్ ఏర్పాటు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఇతర బడుగు వర్గాల వారిని ఊచకోత కోసిన సంఘటనలు ఈ ట్రైబ్యునల్ పరిధిలోనికే.రామతీర్థంలో శ్రీరాముడి విగ్రహం శిరస్సు ఖండించడం, అంతర్వేదిలో రథం దహనం సహా ఆలయాలపై దాడుల వెనుక ఎవరున్నారో తేల్చి శిక్షించడానికి ప్రత్యేక కార్యాచరణ.

ఉపాధ్యాయులు, ఉద్యోగులు, పాత్రికేయులు వంటివారిపై మోపిన అక్రమ కేసులపై పరిశీలన జరిపి ఎత్తివేత.

టీడీపీ కార్యకర్తలు, నాయకులకు సంబంధించి వైసీపీ ప్రభుత్వం పెండింగ్‌లో పెట్టిన బిల్లులు త్వరగా చెల్లించాలని నిర్ణయం.

కింది స్థాయిలో ప్రజల నుంచి వినతులను స్వీకరించి వాటిని సత్వరం పరిష్కరించడానికి ప్రతి ఎమ్మెల్యే ప్రతి శనివారం విజ్ఞప్తుల కార్యక్రమం నిర్వహిస్తారు. టీడీపీ కేంద్ర కార్యాలయంలో రోజూ నిర్వహిస్తున్న విజ్ఞప్తుల కార్యక్రమాన్ని ఇకపై ప్రతి శనివారం మాత్రమే నిర్వహిస్తారు.

ఇన్‌చార్జి మంత్రులు తమకు కేటాయించిన జిల్లాల్లో రెండ్రోజుల పర్యటనలు పెట్టుకోవాలి. మొదటి రోజు టీడీపీ జిల్లా విస్తృత స్థాయి సమావేశంలో పాల్గొని ప్రజా సమస్యలు చర్చించాలి. సాయంత్రం కూటమి పార్టీల నేతలతో సమావేశం జరపాలి. రెండో రోజు డీడీఆర్‌సీ సమావేశంలో.. ప్రజా సమస్యలపై సమీక్ష.

అగ్రిగోల్డ్ సంస్థకు చెందిన భూములన్నీ ప్రభుత్వ అధీనంలోకి వచ్చినందువల్ల వాటిని విక్రయించి డబ్బులు పంచే బదులు ఆ భూములనే బాధితులకు పంపిణీ చేయడంపై పరిశీలనకు నిర్ణయం.

సౌర విద్యుత్‌ను అందుబాటులోకి తేవడం ద్వారా ఈ ఏడాది కరెంటు కొనుగోలు ఖర్చును యూనిట్‌కు 35 పైసల వరకు తగ్గించడానికి ప్రయత్నించాలి. వచ్చే ఏడాది కూడా మరో 35 పైసలు తగ్గించాలన్నది లక్ష్యం.

ఉద్యోగుల పింఛను పథకం(సీపీఎస్)పై పరిశీలన జరిపి వారికి వీలైనంత వరకూ పాత పింఛనుతో సమానంగా కొత్త పింఛను వచ్చే మార్గాలు అన్వేషించాలి.

ఈ ఏడాది మే 27 నుంచి 29వరకూ కడపలో టీడీపీ మహానాడు నిర్వహణ. చివరి రోజున భారీ బహిరంగ సభ.

మహానాడులోపు కింది స్థాయిలో పార్టీ కమిటీల ఎన్నికలు. మహానాడు తర్వాత రాష్ట్ర కమిటీ, కేంద్ర కమిటీల నియామకం. ప్రతి 40 కుటుంబాలకు ఒకరి చొప్పున పార్టీ తరఫున కుటుంబ సారథి వ్యవస్థ ఏర్పాటు, బలోపేతానికి నిర్ణయం. పార్టీలో ప్రతి నేతా ఇందులో సభ్యుడిగా ఉండాలి.

స్థానికసంస్థల్లో బీసీ వర్గాలకు వైసీపీ హయాంలో తగ్గిన రిజర్వేషన్లపై సమావేశంలో చర్చ. వాటిని పాత స్థాయికి తీసుకురావడానికి చిత్తశుద్ధితో పనిచేయాలని నిర్ణయం.

జిల్లాల పునర్విభజనపైనా చర్చ.. మార్కాపురం కేంద్రంగా కొత్త జిల్లా, పోలవరం ముంపు మండలాలు కలిపి జిల్లా ఏర్పాటుకు ఇచ్చిన హామీల అమలుపై ఆలోచన. అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటిలో పెట్టడం, మదనపల్లె మరీ దూరం కావడంపైనా పరిశీలనకు నిర్ణయం. డోన్ కేంద్రంగా కొత్త జిల్లా ఏర్పాటు చేయాలని మాజీ ఉప ముఖ్యమంత్రి కేఈ కృష్ణమూర్తి వినతి.

కోటి సభ్యత్వాల నమోదులో ముఖ్య పాత్ర పోషించినందుకు మంత్రి లోకేశ్‌కు పొలిట్‌బ్యూరో అభినందన.

వైసీపీ నుంచి వస్తున్న వారిని కూటమి పార్టీలు పోటీ పడి చేర్చుకోవడం కొన్ని సమస్యలు తెస్తోందని మాజీ మంత్రి అశోక్ గజపతిరాజు చెప్పారు. దీనిపై కూటమి పార్టీలతో చర్చిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు.

**కేంద్రానికి ధన్యవాదాలు..**

రాష్ట్రం తీవ్ర ఆర్థిక సంక్షోభంలో ఉన్న సమయంలో ఉదారంగా ఆదుకున్నందుకు కేంద్ర ప్రభుత్వానికి పొలిట్‌బ్యూరో సమావేశం ధన్యవాదాలు తెలిపింది. అమరావతి, విశాఖ ఉక్కు, పోలవరం, కొప్పర్తి, ఓర్వకల్లు పారిశ్రామిక పార్కులకు కేంద్రం నిధులిచ్చిందని ముఖ్యమంత్రి తెలిపారు. వైసీపీ హయాంలో వచ్చిన చెడ్డపేరు పోగొట్టి రాష్ట్రానికి పరిశ్రమలను ఆకర్షించగలుగుతున్నామని చెప్పారు. రూ.లక్ష కోట్లతో రామాయపట్నం వద్ద బీపీసీఎల్ ఆయిల్ రిఫైనరీకి 2-3 నెలల్లో శంకుస్థాపన చేస్తామని.. రూ.లక్షన్నర కోట్ల పెట్టుబడితో ఆర్సెలార్ ఉక్కు ఫ్యాక్టరీకి త్వరలోనే శంకుస్థాపన ఉంటుందని తెలిపారు.

## యూనిఫామ్ ఇక ఉండదంటేనే భావోద్వేగంగా ఉంది

**అమరావతి :** యూనిఫామ్ ఇక ఉండదంటేనే భావోద్వేగంగా ఉందని ఏపీ డీజీపీ సీహెచ్ ద్వారకా తిరుమల రావు అన్నారు. శుక్రవారం డీజీపీ ద్వారకా తిరుమలరావుకు పదవీ విరమణ వీడ్కోలు పరేడ్‌ను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నా జీవితంలో ఇవి ఉద్విగ్నభరిత క్షణాలు. సర్వీసులో చేరినప్పటి నుంచి అనేక సవాళ్లు చూశా. సంప్రదాయ పోలీసింగ్ నుంచి సాంకేతిక పోలీసింగ్ వైపు మారాం. సైబర్ క్రైమ్, గంజాయి, చిన్నారులపై నేరాల విషయంలో చర్యలు చేపట్టాం. విపత్తుల సమయంలో ఏపీ పోలీసులు సాహసోపేతంగా పనిచేశారు. ప్రభుత్వ సహకారం వల్లే పోలీసు వ్యవస్థను బలోపేతం చేశాను అని వివరించారు. అనంతరం నూతన డీజీపీ హరీశ్ కుమార్ గుప్తా మాట్లాడుతూ తిరుమలరావు పోలీసు శాఖలో చెరగని ముద్రవేశారని కొనియాడారు. ప్రజల భద్రత, సేఫ్టీ కోసం అనేక సంస్కరణలు చేపట్టారని గుర్తు చేశారు. మత్తు పదార్థాల నియంత్రణకు ఈగల్ టీమ్ ఏర్పాటు చేశారని పేర్కొన్నారు. నూతన డీజీపీగా నా శక్తిమేర పనిచేస్తా. ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తా. సైబర్ నేరాల నియంత్రణపై ప్రత్యేక దృష్టి పెడతాం. సోషల్ మీడియాలో అసభ్య పోస్టులు పెట్టేవారిపై కఠిన చర్యలు తీసుకుంటాం అని హరీశ్‌కుమార్ గుప్తా పేర్కొన్నారు.

## ఏపీలో గవర్నన్స్ ప్రపంచానికే రోల్ మోడల్




**నంద్యాల :** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ బాబు ఆధ్వర్యంలో ఏపీలో సుపరిపాలన విధానం ప్రపంచానికే రోల్ మోడల్ గా మారుతోందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ అన్నారు. రాష్ట్రంలో వాట్సప్ గవర్నెన్స్ ప్రారంభించిన నేపథ్యంలో సీఎం చంద్రబాబు నాయుడు కి , మంత్రి నారా లోకేష్ కి మంత్రి ఫరూక్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ గతంలో ప్రజల వద్దకే పాలన తెచ్చామని గొప్పలు చెప్పుకున్న వైసిపి నాయకులు చిన్న సమస్యను కూడా పరిష్కరించలేకపోయారన్నరు. ప్రజల సమస్యల కోసం కార్యాలయాల చుట్టూ ప్రదక్షణలు తప్ప ప్రజలకు జరిగిన ప్రయోజనం లేదన్నారు. ప్రజల ఎదుర్కొంటున్న కష్టాలపై ఎన్నో అంశాలు టీడీపీ యువ నాయకుడు నారా లోకేష్ గారికి యువగళం పాదయాత్ర ద్వారా తెలిశాయన్నారు. అందుకే అప్పట్లోనే తట్టిన వినూత్న ఆలోచనే ఇలాంటి గవర్నెన్స్ తీసుకురావాలని మంత్రి నారా లోకేష్ బాబు కోరిక మేరకు కూటమి ప్రభుత్వం ఈ పథకాన్ని అమలకు శ్రీకారం చుట్టిందన్నారు. దేశంలోనే తొలిసారిగా ఇలాంటి వాట్సప్ గవర్నెన్స్ తీసుకొచ్చిన ఏపి కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి చంద్రబాబు , డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ నాయకత్వంలో మంత్రి నారా లోకేష్ ఆలోచనతో ఈ విధానం ద్వారా ప్రజల సమస్యలు త్వరగా పరిష్కారమవుతాయన్నారు. తొలివిడతలో దేవాదాయ, విద్యుత్, ఆర్టీసీ , రెవెన్యూ, అన్నక్యాంటీన్, సీఎంఆర్ఎఫ్, మున్సిపాల్ శాఖల్లో 161 సేవలు అందించనున్నట్టు చెప్పారు. దీని ద్వారా వేగంగా పౌరసేవలు, పారదర్శకత, జవాబుదారీతనంలో భాగంగా వాట్సాప్ గవర్నెన్స్ ఉపయోగపడుతుందన్నారు. రెండో విడతలో వాట్సాప్?లో 360 సేవలను అందుబాటులో ఉంచుతారన్నారు. ప్రజలు గతంలోగా ఏదైనా సర్టిఫికెట్ కావాలంటే కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేదని వాట్సప్ గవర్నెన్స్ ద్వారా పొందవచ్చన్నారు. ప్రతి సర్టిఫికెట్ పైన క్యూఆర్ కోడ్ ఉంటుందని.. వాట్సాప్ గవర్నెన్స్ తో ఎక్కడా నకిలీకి ఆస్కారం ఉండదన్నారు. ప్రభుత్వం అందిస్తున్న ఈ సేవల్ని 9552300009 వాట్సాప్ నెంబర్ ద్వారా ప్రజలు అన్ని సేవలు సద్వినియోగం చేసుకోవాలని మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ పిలుపునిచ్చారు.

## కేంద్రానికి మద్దతు ఉపసంహరించుకోవాలి..

-మొదటిపేజీ తరువాయి

హోదాపై నిలదీయాలని చంద్రబాబుకు రాసిన సుదీర్ఘ లేఖలో పేర్కొన్నారు. మీ మద్దతుతో అధికారం అనుభవిస్తున్న నరేంద్ర మోదీ రాష్ట్ర విభజన హామీలను వెంటనే నెరవేర్చాలని కోరారు. పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల్లో కూటమి పార్టీ ఎంపీలు తమ గళాన్ని విప్పాలని సూచించారు. 10 ఏళ్లు హోదా ఇస్తామని ప్రధాని హామీని ప్రశ్నించాలన్నారు. కూటమి తమ చిత్తశుద్ధిని నిరూపించుకోలేకపోతే రాష్ట్ర ప్రజల ముందు మరోసారి మిమ్మల్ని ద్రోహిగా నిలబెడతామని హెచ్చరించారు.

2014లో బీజేపీ ప్రత్యేక హోదా ఇస్తుందని ఎన్డీయేలో భాగస్వామ్యమై కేంద్ర క్యాబినెట్‌లో పదవులు అనుభవించారని, ప్రస్తుత కేంద్ర మంత్రి వర్గంలోనూ ప్రాతినిధ్యం అనుభవిస్తున్న దృష్ట్యా హోదాపై స్పందించాలని డిమాండ్ చేశారు.

రాష్ట్రం అప్పుల్ల ఉందని, కొత్తగా అప్పులు పుట్టడం లేదని, రాష్ట్ర అభివృద్ధి జరగాలంటే సంపద సృష్టి జరగాలని చెప్పే మీరు హోదాతోనే సంపద సృష్టి జరుగుతుందని తెలుసుకోకపోవడం మీ అవివేకానికి నిదర్శనమని విమర్శించారు.

రిజిస్ట్రేషన్ చార్జీలు పెరిగాయని ప్రజలు ఆందోళన వ్యక్తం చేశారు.

# ఉద్యోగాలే ఉద్యోగాలు..

-మొదటిపేజీ తరువాయి

ఉంటోందన్నారు. ప్రతీ శుక్రవారం కమిషనర్ ఉపాధ్యాయులకు వారి సమస్యలపై అందుబాటులో ఉంటున్నారని.. తాను కలుస్తున్నట్లు తెలిపారు. టీచర్ల బదిలీ పారదర్శకంగా ఉండేందుకు ట్రాన్స్ఫర్ యాక్ట్ తీసుకొస్తున్నామన్నారు. విద్యా వ్యవస్థ అంటే అనాలోచిత నిర్ణయాలు తీసుకునే వ్యవస్థ కాదని నిరూపిస్తున్నామని.. అందులో భాగస్వామ్యులైన వారందరితో చర్చించాకే నిర్ణయం తీసుకుంటూ ప్రజాస్వామ్య విలువలు చాటుతున్నామని మంత్రి వెల్లడించారు.

**వైసీపీ ఆందోళనలు విడ్డూరం**

జగన్ ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు 3 వేల కోట్లు పెట్టి దిగిపోయారని విమర్శించారు. “మేము మా విడతగా రూ.800 కోట్లు చెల్లింపులు చేశాం. జగన్ పెట్టిన జగన్ ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలపై వైసీపీ నేతలు ఆందోళనలు చేయటం విడ్డూరంగా ఉంది” అని మండిపడ్డారు. జగన్ రైతులకు పెట్టిన ధాన్యం బకాయిలు, పెండింగ్ బిల్లులు, ఉద్యోగుల బకాయిలు అన్నీ తామే తీరుస్తున్నామన్నారు. అలాగే జగన్ పెట్టిన ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు తీర్చేది కూడా తామే అని స్పష్టం చేశారు. విద్యా వ్యవస్థలో విద్యార్థులు, ఉపాధ్యాయుల వివరాలను వైసీపీ ప్రభుత్వం గందరగోళం చేసిందని వ్యాఖ్యలు చేశారు. విద్యార్థుల సంఖ్య ఖచ్చితత్వాన్ని తెలుసుకునేందుకు ఆపార్ కార్డ్ విధానం తెస్తున్నామన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల డ్రాప్ ఔట్స్ నివారణకు ప్రత్యేక వ్యవస్థ తీసుకొస్తున్నామని మంత్రి పేర్కొన్నారు.

**నాయకల ఎదుగుదలకు కొత్త ప్రతిపాదన**



నాయకులు, పార్టీ శ్రేణులు ఎదుగుదల కోసం ఒకే పదవిలో మూడు సార్లు కంటే ఎక్కువ ఉండకూడదనే ప్రతిపాదన తెచ్చానన్నారు. దీనిపై విస్తృత చర్చ తర్వాత పార్టీ నిర్ణయం తీసుకుంటుందని తెలిపారు. గ్రామ స్థాయి నాయకుడు మండల స్థాయికి, మండలి స్థాయి వాళ్లు నియోజకవర్గ స్థాయికి, అక్కడి నుంచి జిల్లా స్థాయికి ఎదిగేందుకు ఈ విధానం ఉపయోగపడుతుందన్నారు. తెలుగుదేశం సంస్థాగత నిర్మాణం ఎంతో గొప్పదని చెప్పుకొచ్చారు. అధినేత మినహా ఈ విధానం తనతో సహా అందరికీ వర్తింప చేస్తేనే కొత్తతరం రాజకీయాల్లోకి వస్తుందన్నారు. 40 ఏళ్లుగా పార్టీ పటిష్ఠంగా పనిచేస్తోందంటే అందుకు కారణం ఎన్టీఆర్ వేసిన బలమైన పునాదే అని అన్నారు.

**లోకేష్ సీరియస్...**

పార్టీ కేంద్ర కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో పోలీసుల అత్యుత్సాహంపై నారా లోకేష్ అసహనం వ్యక్తం చేశారు. పార్టీ కార్యాలయంలో పోలీసులు ఎందుకు ఎక్కువ ఉన్నారంటూ మంత్రి సీరియస్ అయ్యారు. ఇంతమంది పోలీసులు ఎందుకు వచ్చారనే దానిపై అధికారులను ప్రశ్నించారు. పార్టీ కార్యాలయంలో జరిగే పొలిట్ బ్యూరో సమావేశానికి ఇంతమంది పోలీసులు అవసరమా అని అధికారులను అడిగారు. బందోబస్తు పేరుతో పార్టీ కార్యాలయానికి వచ్చే కార్యకర్తలను ఇబ్బందులకు గురి చేయొద్దని స్పష్టం చేశారు. పార్టీ కేంద్ర కార్యాలయానికి ప్రతిరోజు కార్యకర్తలు వస్తారు కాబట్టి, వారి వారి సమస్యలు చెప్పుకునేందుకు వచ్చే కార్యకర్తలను పోలీసులు ఇబ్బంది పెట్ట వద్దంటూ హితువు పలికారు. “మా పార్టీకి కార్యకర్తలే బలం... కార్యకర్తలు సమస్యలపై వచ్చినప్పుడు పోలీసులు హడావుడితో వారిని ఇబ్బంది పెట్టొద్దు” అని మంత్రి లోకేష్ స్పష్టం చేశారు.

# మంగళగిరిలో మినీ దుబాయ్!

**ముంబైకి దీటుగా ఏర్పాటుకు సన్నాహాలు..**
**60 ఎకరాల్లో జెమ్స్-జ్యూయలరీ పార్కు**
**12 వేలమంది స్వర్ణకారులకు ఉపాధి..**
**లోకేశ్ సొంత ఖర్చులతో గోల్డ్‌స్మిత్ ఫౌండేషన్**
**స్వర్ణకారులకు డిజైన్లపై శిక్షణ..**
**అంతర్జాతీయ ప్రమాణాలతో ఆభరణాల తయారీ**

(మంగళగిరి-ఆంధ్రజ్యోతి)

రాష్ట్ర రాజధాని పరిధిలోని మంగళగిరి రూపురేఖలు మారుతున్నాయి. ఇప్పటికే ఎయిమ్స్, ప్రముఖ విద్యా సంస్థలు, పలు ప్రభుత్వ కార్యాలయాలు, ఇతర సంస్థలు ఇక్కడ కొలువుదీరాయి. త్వరలో దేశంలోనే అతిపెద్ద గోల్డ్‌హబ్ ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం సన్నాహాలు చేస్తోంది. దేశంలో నవీముంబైతో పాటు కోల్‌కతా, కోయంబత్తూరు వంటి నగరాల్లో ఇలాంటి జ్యూయలరీ పార్కులున్నాయి. వీటిలో ముంబైలోని జ్యూయలరీ పార్కు వ్యాపార రీత్యా అతిపెద్ద వాణిజ్య కేంద్రంగా వెలుగొందుతోంది. రూ.50 వేలకోట్ల పెట్టుబడులతో దాదాపు లక్షమందికి ఉపాధి కల్పిస్తోంది. ముంబైలోని జ్యూయలరీ పార్కుకు దీటుగా మంగళగిరిలో అతిపెద్ద జెమ్స్ అండ్ జ్యూయలరీ పార్కు ఏర్పాటు చేయాలని మంత్రి నారా లోకేశ్ పట్టుదలగా ఉన్నారు. లోకేశ్ ప్రాతినిధ్యం వహిస్తున్న మంగళగిరిలో గోల్డ్‌హబ్ నిర్మాణానికి వేగంగా కసరత్తు చేస్తున్నారు. ఈ ప్రాంతంలో స్వర్ణకార వృత్తిదారులు గణనీయంగా ఉండడంతో ఆయన ఎన్నికల సమయంలో ఈ హామీ ఇచ్చారు. స్వర్ణకారులకు చేతినిండా పని ఉండేలా చేయడంతో పాటు ఆర్థికంగా ఉన్నత స్థాయికి చేరుకునేందుకు తగిన చర్యలు చేపడతామని చెప్పారు. మంత్రిగా బాధ్యతలు చేపట్టిన తొలిరోజు నుంచే ఈ దిశగా కార్యాచరణ మొదలు పెట్టారు.

**60 ఎకరాల ఎంపిక**

మంగళగిరిలోని తెనాలి రోడ్డు వెంబడి అక్షయపాత్ర భవన సముదాయానికి దక్షిణంగా ఆత్మకూరు ప్రాంత పరిధిలోకి వచ్చే భూముల్లో గోల్డ్‌హబ్ ఏర్పాటు చేయబోతున్నారు. ఆత్మకూరు సర్వే నంబర్లు 133, 134, 135, 136లలో ఉన్న ప్రభుత్వ ఖాళీ, ఎసైన్డ్ భూముల్లో జిల్లా అధికారులు సుమారు 60 ఎకరాలను ఎంపిక చేశారు. రెండు మూడు మాసాలలో జ్యూయలరీ పార్కు నిర్మాణ పనులను ప్రారంభించేందుకు అధికారులు సిద్ధం కావాలని మంత్రి లోకేశ్ ఇప్పటికే ఆదేశించారు. ఇక్కడ ఎక్కువగా ఉన్న చేనేత కార్మికుల కోసం మెగా హ్యాండ్లూమ్ పార్కు, స్వర్ణకార వృత్తిదారుల కోసం జ్యూయలరీ పార్కును ఏకకాలంలో నిర్మించే విధంగా లోకేశ్ అడుగులు వేస్తున్నారు. ప్రస్తుతం 12 వేలమంది స్వర్ణకార వృత్తిదారులకు ఉపాధి కల్పించే లక్ష్యంతో జ్యూయలరీ పార్కును ఏర్పాటు చేస్తున్నారు. తరువాత దీనిని అంచెలంచెలుగా అతిపెద్ద గోల్డ్‌హబ్‌గా అభివృద్ధి చేస్తారు. రాబోయే రోజుల్లో మంగళగిరిలో ఓ మినీ దుబాయ్ ఆవిర్భవించనుంది!



**ప్రత్యేకతలు ఏంటంటే...**

మంగళగిరిలో ఏర్పాటు చేయనున్న గోల్డ్‌హబ్‌లో రత్నాలు, బంగారంతో కూడిన ఆభరణాలను అంతర్జాతీయ ప్రమాణాలతో అత్యంత నైపుణ్యంగా తయారు చేస్తారు. ఈ ఆభరణాలకు తరుగు కూడా చాలా తక్కువస్థాయిలోనే ఉంటుంది. సాధారణంగా వృత్తిదారులు, వ్యాపార సంస్థలు తరుగును పదిశాతంగా లెక్కిస్తుంటాయి. కానీ ఈ పార్కులో కొనుగోలుదారులకు తరుగు దాదాపు మూడు శాతంగా మాత్రమే ఉండే అవకాశముంది. ఇదో పెద్ద వెసులుబాటు కానుంది. ఇక్కడ ముక్కుపుడక నుంచి వడ్రాణం వరకు అన్నిరకాల మోడళ్లలో ఆభరణాలను చాలా తొందరగా తయారు చేయనున్నారు. ఇందుకు అవసరమైన అత్యాధునిక మిషనరీ అంతా పార్కులో అందుబాటులో ఉంటుంది. ఎన్ఏబీఎల్ గుర్తింపు పొందిన టెస్టింగ్ ల్యాబ్‌లతో సహా అవసరమైన సౌకర్యాలన్నీ ఉంటాయి. ఈ జ్యూయలరీ పార్కు నుంచి ఎగుమతులు కూడా అంతర్జాతీయస్థాయిలో ఉంటాయి. రాష్ట్రం నుంచే కాకుండా దేశంలోని ఇతర ప్రాంతాల నుంచి కూడా పెద్ద పెద్ద జ్యూయలరీ షోరూమ్‌ల నుంచి భారీగా ఆర్డర్లు తీసుకుని సరికొత్త మోడళ్లలో అన్నిరకాల బంగారు, రత్నాలతో కూడిన ఆభరణాలను తయారు చేసి ఇస్తారు. అంతర్జాతీయ స్థాయిలో కొత్తగా వచ్చే అన్నిరకాల మోడళ్లను ఇక్కడి నిపుణులైన డిజైనర్లు రూపొందిస్తారు.

**ఏవేవి ఉంటాయంటే...**

ఈ జ్యూయలరీ పార్కులో పరిపాలనా భవనం, హాల్‌మార్కింగ్ సెంటర్, గోల్డ్ వాల్ట్, సర్టిఫికేషన్ సెంటర్, లేజర్ ఎన్‌గ్రేవింగ్ సెంటర్, కో-ఆపరేటివ్ డిస్‌ప్లే సెంటర్, కేడ్‌తో కూడిన డిజైన్ సెంటర్, బిజినెస్ సెంటర్, ఇంపోర్ట్ అండ్ ఎక్స్‌పోర్ట్ నోడల్ ఏజెన్సీ, క్లియరింగ్ ఏజెంట్ ఆఫీసెస్, ఫైర్ స్టేషన్, సెక్యూరిటీ భవనం, డిస్పెన్సరీ, నీటి సరఫరా కేంద్రంతో పాటు ట్రీట్‌మెంట్ ప్లాంటు, ఎస్టీపీ, ఈటీపీ, సర్వీస్ బ్లాకు, ఇంటర్నల్ ఎలక్ట్రికల్ సబ్‌స్టేషన్, పైపులతో కూడిన గ్యాస్ బ్యాంకు తదితర సౌకర్యాలను ఏర్పాటు చేస్తారు. అలాగే వివిధ మెగా షోరూమ్‌లకు చెందిన షాపులను కూడా ప్రత్యేకంగా ఏర్పాటు చేస్తారు.

**స్వర్ణకారులకు శిక్షణ**

ఈ జ్యూయలరీ పార్కు కోసం స్వర్ణకారులను ముందుగానే సిద్ధం చేయనున్నారు. మంత్రి లోకేశ్ సొంత ఖర్చులతో ఎల్ఎన్ గోల్డ్‌స్మిత్ ఫౌండేషన్ పేరిట ఓ సంస్థను స్థాపించి మంగళగిరిలోని స్వర్ణకారులందరికీ ఆధునిక డిజైన్ల తయారీపై శిక్షణ ఇప్పించబోతున్నారు. ఇందుకోసం నగరంలోని గౌతమబుద్ధ రోడ్డులో ఐదు అంతస్తుల భవనాన్ని అద్దెకు తీసుకున్నారు. ఈ ఫౌండేషన్ కోసం గుంటి నాగరాజు, గాజుల శ్రీనివాసరావు, పడవల మహేశ్, మండవ హారికలతో డైరెక్టర్ల బృందాన్ని ఏర్పాటు చేశారు. ప్రస్తుతం ఇందులో 77 మంది సభ్యులుగా ఉన్నారు. ఈ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 670 మంది స్వర్ణకారులకు ఉచితంగా శిక్షణ ఇస్తారు. పూర్తి చేసుకున్న వృత్తిదారులకు పని కల్పించే బాధ్యతను కూడా లోకేశ్ వ్యక్తిగతంగా తీసుకున్నారు. రాష్ట్రంలోని ప్రముఖ బంగారు నగల షోరూమ్‌ల నుంచి ఆర్డర్లను గోల్డ్‌స్మిత్ ఫౌండేషన్‌కు ఇప్పించేందుకు ఆయన కృషి చేస్తున్నారు.

తిరుపతి

చిత్తూరు నెల్లూరు అనంతపురం

విలేకరులు కావలెను

సంప్రదించండి : 9440352036

# విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయులదే కీలకపాత్ర

### 40 సంవత్సరాలు వృత్తి పట్ల అంకితభావంతో పనిచేశాను

### పదవీ విరమణ సభలో గెజిటెడ్ ప్రధానోపాధ్యాయురా లు పరుచూరి జయవాణి

స్వర్ణసాగరం సూర్యాపేట జిల్లా జనవరి / 31

సూర్యాపేట జిల్లా హుజూర్‌నగర్ ఉపాధ్యాయ వృత్తి సవాళ్లతో కూడుకున్నదని విభిన్న మనస్తత్వాలు గల విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పి వారిని సమాజంలో ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయులదే కీలక పాత్ర అని గెజిటెడ్ ప్రధానోపాధ్యాయురాలు పరుచూరి జయవాణి భావోద్వేగంతో తెలిపారు. శనివారం హుజూర్ నగర్ పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గెజిటెడ్ ప్రధానోపాధ్యాయురాలు జయవాణి పదవీ విరమణ చేశారు.ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన ఆత్మీయ పదవీ విరమణ సమావేశంలో ఆమె మాట్లాడుతూ తన ఉపాధ్యాయ వృత్తిలో విద్యార్థులను చదువుల పట్ల మక్కువ పెంచి,వారి కెరీర్‌పై శ్రద్ధ చూపేలా ప్రోత్సహించానని తెలిపారు.తమ జ్ఞానాన్ని నైపుణ్యాలను యువ తరానికి అందజేసేది ఉపాధ్యాయులు మాత్రమేనని అన్నారు. విద్యార్థులలో అంతర్గతంగా దాగి ఉన్న సహజ సామర్థ్యాలను వెలికి తీసి,వారికి అభిరుచి ఉన్న రంగంలో రాణించేలా ఎంతో మంది విద్యార్థులను ప్రోత్సహించానని తెలిపారు. విద్యార్థులకు నైతికత క్రమశిక్షణతో కూడిన విలువలను అందించడానికి తన వంతు కృషి చేశానని అన్నారు. ఉపాధ్యాయ వృత్తిలోకి ప్రవేశించిన నాటి నుండి, రిటైర్మెంట్ అయ్యేంతవరకు తాను బోధించిన పాఠశాలల్లో తనకు




సహకరించిన ఉపాధ్యాయులందరికీ కృతజ్ఞతలు తెలిపారు.పదవీ విరమణ పొందిన ప్రధానోపా ధ్యాయురాలు జయవాణి,వెంకటేశ్వర్లు దంపతులను పాఠశాల ఉపాధ్యాయ బృందం పూల మాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు.వారి శేష జీవితం ఆయురారోగ్యాలతో కుటుంబ సభ్యులతో ఆనందంగా గడపాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఎంఈఓ దేవదానం, ప్రధానోపాధ్యాయులు పెనుగొండ శ్రీనివాస్,బీరెల్లి శ్రీనివాస్ రెడ్డి, జయప్రద ఉపాధ్యాయులు తాతరాజు శ్రీనివాస్,శ్రీదేవి,కొండా వెంకటేశ్వర్లు,మాతంగి ప్రభాకర్, ప్రసాద్,శేషగిరి,జనార్ధన్ రెడ్డి ,అన్వేష్,జగదీశ్వర్ రెడ్డి, శేఖర్,విజయలక్ష్మి, అరుణ,సుజాత, శైలజ,మున్ని బేగం, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

# ఇళ్ల పట్టాల కై అర్జీలు సమర్పిద్దాం రండి. సిపిఐ చిన్ని రాజు పిలుపు

వరదయ్య పాలెం స్వర్ణ సాగరం జనవరి 31

వరదయ్యపాలెం మండల కేంద్రంలో నియోజకవర్గస్థాయి భారత కమ్యూనిస్టు పార్టీ ప్రజాసంఘాల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి అంబాకం చిన్ని రాజ్ మాట్లాడుతూ ఇళ్ల స్థలాలు లేని నిరుపేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని గతంలో జగనన్న కాలనీ పేరుతో ఇచ్చిన పట్టాలను నివాసయోగ్యమైన ప్రాంతంలో గ్రామీణ ప్రాంతాల్లో మూడు సెంట్లు పట్టణ ప్రాంతాలు రెండు సెంట్లు ప్రస్తుత ప్రభుత్వం ఇవ్వాలని డిమాండ్ చేస్తూ అందుకు కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తలు నియోజకవర్గంలోని పది రోజులు పాటు గ్రామీణ ప్రాంతాల్లో పర్యటించి ఇల్లు కట్టుకొని పట్టా లేని వారిని. పట్టా ఉన్న ఇంటి స్థలాన్ని అధికారులు సుపని వారిని. పూర్తిగా ఇంటి స్థలమే లేని వారిని గుర్తించి అర్జీలు తయారు చేసి ఫిబ్రవరి 10 సోమవారం రోజున మండల కేంద్రంలోని తాహసిల్దార్లు ఆఫీసుల వద్ద ఇళ్ల స్థలాలకు అర్జీలు సమర్పణ పోరాట కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఇళ్ల స్థలాలు ఇవ్వడం పక్కా ఇల్లు కట్టించడం ప్రజలకు హక్కుగా ఉండాలని




ప్రభుత్వాలు గుర్తించాలని ఆయన కోరారు. పై ఇంటి నివేశ స్థలాలు సమస్య మానవుని యొక్క పుట్టుక. మరణించుట అనే కాలచక్రం పై ఆధారపడి ఉంటుందని ప్రజా శ్రేయస్సు కోరే ప్రభుత్వాలైతే ముందు చూపుతో వ్యవహరించాలని చిన్ని రాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. భూమి మీద పుట్టిన ప్రతి మానవునికి విద్యా వైద్యం ఉపాధి తన కుటుంబం మంచి నివేశ స్థలములో జీవించే హక్కు ఉండాలని ఇది ప్రభుత్వాలు గుర్తించి చట్టాలు చేయాలని ఆయన కోరారు ఎక్కడో గ్రహాలలో చోటు సంపాదించాలని ప్రయత్నిస్తున్న మానవుడికి భూమి మీద కనీసం నివేశ స్థలం ఇవ్వలేని స్థితిలో ప్రభుత్వాలు ఉన్నాయని దీనిని ప్రజలు గుర్తించి పోరాడాల్సిన పరిస్థితి ఉందని అందుకే భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ రాష్ట్రవ్యాప్తంగా ఇల్లల స్థలాల ఉద్యమాన్ని ఒక యజ్ఞంలో చేస్తూ ఉందని ఇందులో ప్రజలందరూ పాల్గొని ఫిబ్రవరి 10వ తేదీ జరిగే మండల తాసిల్దార్ ఆఫీస్ వద్ద పోరాట కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా రైతు సంఘం నాయకులు సుధాకర్ రెడ్డి సిపిఐ జిల్లా సభ సభ్యులు దొడ్డి సిద్దులయ్య బుర్ర చంద్రశేఖర్ ఏఐటీయూసీ నాయకులు ముని చంద్ర నాగేంద్ర. సిపిఐ మండల కార్యదర్శి కాతారి తరుణ్ కుమార్ పి బాల గురునాథం తదితరులు పాల్గొన్నారు.

# అదనపు గిర్దావర్ సూర్య నారాయణ పదవి విరమణ పాల్గొని సన్మానించిన టీజేఏ జిల్లా కమిటీ



స్వర్ణసాగరం సూర్యాపేట జిల్లా జనవరి / 31

విధుల్లో చేరిన నాటి నుంచి అహర్నిశలు కృషి చేసే ప్రభుత్వ ఉద్యోగి జీవితంలో పదవీ విరమణ తప్పనిసరని తెలంగాణ జర్నలిస్టుల అసోసియేషన్ సూర్యాపేటజిల్లా అధ్యక్షులు షేక్ సైదా అన్నారు. సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ తహశీల్దార్ కార్యాలయంలో శుక్రవారం మండల అదనపు గిర్దావర్ పోటు సూర్య నారాయణ– జ్యోతి పదవీ విరమణ సందర్భంగా తహశీల్దార్ నాగార్జున రెడ్డి ఏర్పాటు చేసిన సమావేశంలో తెలంగాణ జర్నలిస్టుల అసోసియేషన్ సూర్యాపేట జిల్లా కమిటీ అధ్యక్షుడు షేక్ సైదా,సభ్యులు కొల్లుజు నాగేంద్ర చారి,కొత్తపల్లి మధుసూదన్,భీమపంగు వెంకటేశ్వర్లు,నందిగామ నాగేంద్రకుమార్,షేక్ నవాబ్ జాని లతో కలిసి పాల్గొని పోటు సూర్య నారాయణ–జ్యోతి దంపతులకు పదవీ విరమణ శుభాకాంక్షలు తెలియజేసి శాలువాతో సన్మానం చేసి పూలమాలలతో సత్కరించి మెమంటో అందజేశారు.ఈ సందర్భంగా అధ్యక్షుడు సైదా మాట్లాడుతూ రిటైర్మెంట్ అనేది వర్కింగ్ ప్రొఫెషనల్ జీవితంలో ఒక ప్రధాన అంశమని పదవీ విరమణ చేసే వ్యక్తికి సంతోషకరమైన మరియు విచారకరమైన మిశ్రమ భావాల క్షణాలు రెండూ కండ్ల ముందు మెరుస్తాయన్నారు.వృత్తి పరమైన జీవితంలో ఒత్తిడి నుండి ఉపశమనం పొంది తన కోసం సమయాన్ని కేటాయించే సమయమే రిటైర్మెంట్ అని అన్నారు. పోటు సూర్యనారాయణ గత 40 ఏళ్ల ఉద్యోగ జీవితంలో ఎక్కువ కాలం హుజూర్ నగర్ తహశీల్దార్ కార్యాలయంలో గ్రామ రెవెన్యూ అసిస్టెంట్ గా జీవితం మొదలుపెట్టి రిటైర్మెంట్ సమయంలో మండల అదనపు గిర్ధవర్ గా తనకు కేటాయించిన విధుల పట్ల నిబద్ధతో పనిచేస్తూ తన పనితో పని పాటు అందరు పనిని తన పనిగా భావించి పని చేసే వారిని తోటి సిబ్బందితోనూ ప్రజలతోనూ స్నేహభావంగా ఉంటూ క్రమ శిక్షణతో విధులు నిర్వహించారని సూర్య నారాయణ జీవితం తెరిచిన పుస్తకము అని సేవలను కొనియాడారు.

# వయోవృద్ధుడికి సాయంగా...

స్వర్ణ సాగరం కుప్పం న్యూస్ జనవరి 31 :



కుప్పం పట్టణ పరిధిలోని నందమూరి తారక రామారావు క్రీడా సముదాయ ప్రాంగణం నందు ఒక గుంత ప్రాంతంలో వయోవృద్ధుడిని స్థానికులు గుర్తించారు. వృద్ధుడి వివరాలు ఆరా తీయగా తమిళనాడు రాష్ట్రం ధర్మపురి ప్రాంతానికి చెందిన వ్యక్తిగా గుర్తించడం జరిగిందన్నారు. వెంటనే సమాచారాన్ని కుప్పం నియోజకవర్గ టిడిపి విస్తరణ విభాగ కమిటీ సభ్యులు కన్నన్ కు చేరవేశారు. సమాచారాన్ని అందుకున్న ఆయన వెంటనే నందమూరి తారక రామారావు క్రీడా ప్రాంగణానికి చేరుకుని వయోవృద్ధుని ఆప్యాయంగా దగ్గరకు తీసుకుని, భోజనం పెట్టి, తన స్వగ్రామం చేరుకోవడానికి వృద్ధుని బస్సు ఎక్కించి, ప్రయాణపు ఖర్చులను సైతం వారే భరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ కృష్ణన్, దళిత నాయకులు నాగరాజు, దిలీప్ తదితరులు పాల్గొన్నారు.

# పారిశుద్ధ్య కార్మికులను సన్మానించిన వరదయ్యపాలెం ఎస్సై మల్లికార్జున



వరదయ్య పాలెం స్వర్ణ సాగరం జనవరి 31

వరదయ్య పాలెం మండలం ఎస్సై మల్లికార్జున మాట్లాడుతూ పారిశుద్ధ్య కార్మికులు లేకపోతే సమాజం మొత్తం రోగాల కుంపటిగా మారిపోతుంది... పారిశుద్ధ్య కార్మికులతోనే సమాజం సుభిక్షంగా ఉంది..మనం పనికిరాదని పడేసే చెత్త చెదారం వారి చేతులతో ఎత్తి పరిసర ప్రాంతాలను శుభ్రపరిచి నివాస గృహాల నుండి వీధుల వరకు ఎల్లప్పుడు మనం ఆరోగ్యంగా ఉండేటందుకు వారు చెత్తను ఏరివేసి పరిసరాలను శుభ్రంగా ఉంచి వారు చేస్తున్న వృత్తి కి సలాం చేయుట తప్పదు....ప్రమాదం అని తెలిసిన ఈ పనిని వారు ఎన్నుకొని ఈ వృత్తి దేవుడిచ్చిన వరమని భావించి వారు చేస్తున్న ఈ వృత్తి ప్రత్యేకమైనది వెలకట్టలేని విలువైనది ఏ ఇతర వృత్తులతో వీళ్ళని పోల్చడం కూడా సబబుకాదు అందుకోసమే సన్మానించడం జరిగింది.....సమాజ శ్రేయస్సు ప్రజల ఆరోగ్యం కోసం తమ ఆరోగ్యాన్ని సైతం లెక్క చేయకుండా వృత్తినే దైవంగా భావించి వారు అపరిశుభ్ర ప్రాంతాలను శుభ్రపరిచే క్రమంలో తమ శరీరాలను అపరిశుద్ధ మురుగు నీటి గుంటల్లో దిగుతూ శుభ్రపరుస్తూ వా రు చేసే పని నిజంగా అన్ని సేవల్లో అత్యుత్తమమైన మొదటి సేవ అనక తప్పదు...అని తెలిపారు...

ఏది ఏమైనా విలువలతో వృత్తిని నిర్వహిస్తూ... సమాజానికి కీలకంగా ఉపయోగపడే పారిశుద్ధ కార్మికులను సన్మానించి వారి సేవలు ఎంత విలువైనవో.... సమాజం గుర్తు పెట్టుకోవాలని సందేశం ఇస్తూ ఎస్సై మల్లికార్జున చేసిన కార్యక్రమానికి సత్యవేడు నియోజకవర్గ ఎలక్ట్రానిక్ , ప్రింట్ మీడియా తరఫున అభినందిస్తూ... సలాం....

# నూతన డీజీపీని మర్యాదపూర్వకంగా కలిసిన ఎస్పీ ఏ ఆర్ దామోదర్



ఒంగోలు స్వర్ణ సాగరం, జనవరి 31:

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నూతన డిజిపి గా పదవి బాధ్యతలను స్వీకరించిన హరీష్ కుమార్ గుప్తాని మర్యాద పూర్వకంగా కలిసిన ప్రకాశం జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్. శుక్రవారం మంగళగిరి రాష్ట్ర పోలీస్ ప్రధాన కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నూతన డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ హరీష్ కుమార్ గుప్తాని మర్యాద పూర్వకంగా కలిశారు.

# తాసిల్దార్ కు వినతి పత్రం అందజేసిన ఈడిగ సంఘం



స్వర్ణ సాగరం.రామకుప్పం. జనవరి 31

మండల పరిధిలోని ఈడిగ సంఘం తరపున లేఖ తీసుకున్న వారికి మాత్రమే క్యాస్ట్ సర్టిఫికెట్లు అందజేయాలని తాసిల్దార్ కి వినతి పత్రం అందజేశారు అనర్హులకు ఈడిగ క్యాస్ట్ సర్టిఫికెట్లు మంజూరు కాకుండా చర్యలు తీసుకోవాలని తాసిల్దారును కోరారు ఈ కార్యక్రమంలో ఈడిగ సంఘ నాయకులు పాల్గొన్నారు.

# వాసవి కన్యకాపరమేశ్వరి ఆలయంలో ఆత్మార్పణ దినోత్సవం సందర్భంగా ప్రత్యేక పూజలు



స్వర్ణ సాగరం. రామకుప్పం. జనవరి 31

వాసవి కన్యకాపరమేశ్వరి ఆలయంలో ఆత్మార్పణ దినోత్సవం సందర్భంగా ఆర్యవైశ్యులు ప్రత్యేక పూజలు నిర్వహించారు అమ్మవారికి ప్రత్యేక అభిషేకం ప్రత్యేక అలంకరణ చేసి విశేష పూజలు చేశారు ఈ కార్యక్రమంలో టిడిపి నేతలు పాల్గొని ఆర్యవైశ్యులకు తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందని వాసవి కన్యకా పరమేశ్వరి ఆత్మర్పణ దినోత్సవంని కూటమి ప్రభుత్వం అధికారం గా నిర్వహిస్తుందని తెలిపారు ఆలయ నిర్వహణకు టిడిపి నేతలు పొట్టి శ్రీరాములు చిత్రపటాన్ని బహుకరించారు

# శునకాలకు ఉచిత యాంటీ రాబిస్ టీకాలు


స్వర్ణ సాగరం డోర్నకల్ జనవరి 31



జంతు సంక్షేమ పక్షోత్సవాలలో భాగంగా శుక్రవారం డోర్నకల్ మండల ప్రాథమిక పశువైద్య కేంద్రంలో శునకాలకు యాంటీ రేబిస్ టీకాలను ఉచితంగా వేయడం జరిగింది. అదేవిధంగా మండల కేంద్రంలో గల జిల్లా పరిషత్ హై స్కూల్ విద్యార్థులతో పట్టణంలో ర్యాలీ నిర్వహించడం జరిగింది వారికి వ్యాసరచన పోటీలు నిర్వహించి, గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేయడం జరిగింది. ఈ బహుమతుల కార్యక్రమంలో డాక్టర్ నాగేశ్వర రావు, మాట్లాడుతూ జంతువుల పట్ల ప్రేమ దయ, జాలి, కరుణ కలిగి ఉండాలని వాటిపట్ల ప్రేమతో వ్యవహరించాలని తెలిపారు. అలాగే జంతు సంరక్షణ చట్టాలు మరియు సంక్షేమం గురించి వివరించారు. విచ్చలవిడి ప్లాస్టిక్ వినియోగం వలన అవి తిన్న పశువులు మరణిస్తున్నాయని , విచక్షణ రహితంగా అడవిలోనే చెట్లను నరకడం వలన అడవి జంతువులు ఆవాసం కోల్పోయి జనావాసంలోకి వస్తున్నాయని తెలిపారు. ఎండా కాలంలో పక్షులు అంతరించిపోకుండా వాటికి ఇంటి వద్ద నీటి వసతి ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి డాక్టర్ లక్ష్మణ్ పర్యావరణ పరిరక్షణ కోసం జంతువులని కాపాడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు శ్రీ బండి నరసింహారావు, మరియు ఇతర ఉపాధ్యాయులు మరియు స్థానిక పశువైద్యాధికారి డాక్టర్ సురేష్ కుమార్, సిబ్బంది చంద్రయ్య, సులేమాన్,వెంకన్న, పశుమిత్రలు రజిని,హేమలత,అశోక్ చేతన్,పాల్గొన్నారు

# డ్యూటీ చేస్తుండగా అనారోగ్యం పాలైన విఆర్ఓ పి.ఇ.ఎస్ హాస్పిటల్కు తరలింపు

### అతన్ని చూడడానికి కదిలిన మండల రెవెన్యూ యంత్రాంగం



స్వర్ణ సాగరం బైరెడ్డిపల్లి జనవరి 31:-

చిత్తూరు జిల్లా బైరెడ్డిపల్లి మండలం విఆర్ఓ గురువిరెడ్డి తీర్థం రెవెన్యూ లేఔట్ లో డ్యూటీ చేస్తూ ఉండగా కళ్ళు తిరిగి కింద పడడంతో స్థానికులు ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించగా లో బిబి.తో బాధపడుతున్నారని డాక్టర్ గుర్తించి మెరుగైన సేవలు కోసం కుప్పం పిఇఎస్ హాస్పిటల్ కు 108 వాహన ద్వారా తరలించినట్లు సమాచారం అందించారం ఇది తెలుసుకున్న మండల రెవెన్యూ యంత్రాంగం అతని చూడడానికి కుప్పం పిఇఎస్ కు తరలి వెళ్ళినట్లు రెవెన్యూ సిబ్బంది తెలిపారు.

# నేడు గోకుల షెడ్లు ప్రారంభం

పూతలపట్టు స్వర్ణ సాగరం జనవరి 31

పూతలపట్టు మండలం, వావిల్ తోట దళితవాడలో రేపు అనగాశనివారం సాయంత్రం 4 గంటలకు గోకులం షెడ్లు ప్రారంభోత్సవం, మరియు డ్రైనేజీ పనులకు భూమి పూజ జరుగును. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పూతలపట్టు శాసనసభ్యులు డాక్టర్ శ్రీ కలికిరి మురళీమోహన్ గారు ముఖ్యఅతిథిగా హాజరు కానున్నారు

# కోటలో ఘనంగా నల్లపరెడ్డి గోపాల్ రెడ్డి 36వ వర్ధంతి వేడుకలు



**కోట స్వర్ణసాగరం జనవరి 31**

దివంగత ప్రజా నేత నల్లపరెడ్డి గోపాల్ రెడ్డి 36వ వర్ధంతి సందర్భంగా కోట పట్టణంలోని గోపాల్ రెడ్డి విగ్రహానికి పార్టీలకు అతీతంగా పలువురు నాయకులు ,అభిమానులు పూలమాలలు వేసి ఘన నివాళ్ళు అర్పించారు.గోపాల్ రెడ్డి తనయుడు శ్రీ కోటమ్మతల్లి దేవాలయం ఛైర్మెన్ నల్లపరెడ్డి జగన్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గోపాల్ రెడ్డి వర్ధంతి కార్యక్రమానికి కోట, వాకాడు,చిట్టమూరు మండలాల నుంచి నల్లపరెడ్డి కుటుంబ అభిమానులు,టిడిపి నాయకులు హాజరయ్యారు.ఈ సందర్భంగా నల్లపరెడ్డి వినోద్ రెడ్డి,షేక్.జలీల్ అహ్మద్,పెళ్లూరు కోటేశ్వర రెడ్డి, మీజూరు మల్లికార్జున్ రావు లు మీడియాతో మాట్లాడుతూ నల్లపరెడ్డి సోదరుల్లో ఒకరైన నల్లపరెడ్డి గోపాల్ రెడ్డి ఈ ప్రాంత పేదల కోసం శ్రమించారని,నల్లపరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి,నల్లపరెడ్డి శ్రీనివాసులు రెడ్డి రాష్ట్ర రాజకీయాల్లో బిజీగా ఉంటే కోట,వాకాడు,చిట్టమూరు మండలాల్లోని ప్రజల సంక్షేమం కోసం గోపాల్ రెడ్డి కృషి చేసేవారిని కొనియాడారు.అలాంటి మహనీయులను స్మరించుకోవడం ఆనందంగా ఉన్నట్లు చెప్పారు.ఈ కార్యక్రమంలో యరటపల్లి మధుసూదన్ రెడ్డి,చిల్లకూరు దశరథ రామిరెడ్డి,వాకాటి బాలకృష్ణ రెడ్డి, సర్పంచ్ ఇండ్ల వెంకట రమణమ్మ, కొకర్ల మధుయాదవ్,తన్నమాల వెంకట కృష్ణారెడ్డి,రఘురామి రెడ్డి, జితేంద్ర రెడ్డి,శ్రీరాం గురుస్వామి, ఉలవకాయల ప్రసాద్,కోటేశ్వర ప్రసాద్,సారంగం రమేష్ బాబు, నర్రమాల రమణయ్య,అల్లం రమణయ్య,ఆవుల సుబ్బయ్య, వెంపులూరు బాబురావు,సిద్ధపరెడ్డి పొలమ్మ, మర్రి పొలయ్య,గూడూరు కిరణ్,నందం మోహన్,శరవణ తదితరులు పాల్గొన్నారు.

# ద్రావిడ విశ్వవిద్యాలయ విద్యార్థులకు ప్రత్యేక తరగతులు



**స్వర్ణ సాగరం కుప్పం న్యూస్ జనవరి 31 :**

ద్రావిడ విశ్వవిద్యాలయంలోని విద్యార్థిని విద్యార్థులకు "సి", "బి"సర్టిఫికేట్ పరీక్ష కోసం జనవరి 31 నుండి ఫిబ్రవరి 4 వరకు చిత్తూరు నుండి వచ్చిన ఎన్సిసి ప్రత్యేక సిబ్బంది తరగతులు నిర్వహిస్తున్నట్లు అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తమ విశ్వవిద్యాలయం నుండి ఎన్సిసి అందం అల్ ఇండియా నేషనల్ క్యాంపులకు హాజరు అయినట్టు తెలిపారు. 23 డిసెంబర్ 2024 నుండి 3 జనవరి 2025 వరకు డెహ్రాడూన్‌లోని ఇండియన్ మిలిటరీ అకాడమీ అటాచ్‌మెంట్ క్యాంప్‌కు ఎస్ ఓ యు బి.విజయ్ కుమార్, ఎస్ కె.శివ కుమార్ క్యాంపుకి హాజరు అయ్యి క్యాంపును విజయవంతంగా పూర్తి చేసినట్టు తెలిపారు. ఆల్ ఇండియా ట్రెక్కింగ్ క్యాంప్ బెలగావిలో 15 డిసెంబర్ 2024 నుండి 22 డిసెంబర్ 2024 వరకు జరుగగా అందులో జె యు ఓ కె. ప్రశాంత్ క్యాంపుకి హాజరు అయ్యి విజయవంతంగా పూర్తి చేశారన్నారు. ఆల్ ఇండియా గర్ల్స్ ట్రెక్కింగ్ క్యాంప్ –2 గుంటూరులో 16 జనవరి 2025 నుండి 23 జనవరి 2025 వరకు జరిగిందన్నారు. ఇందులో తమ విశ్వవిద్యాలయం నుండి క్యాడెట్లు కె.రేష్మా, రమణి, ఎం.అంజినీదేవి క్యాంపు కి హాజరు అయ్యి విజయవంతంగా పూర్తి చేయడం జరిగిందన్నారు.

# విజయవంతంగా ముగిసిన పశు ఆరోగ్య శిబిరాలు



**ఇందుకూరుపేట స్వర్ణ సాగరం జనవరి 31**

ఇందుకూరుపేట మండలంలో ఏడిఏ డాక్టర్ బి మురళీకృష్ణ పర్యవేక్షణలో పశు వైద్య శిబిరాలు విజయవంతంగా ముగిశాయి. మండలంలోని జగదేవిపేట మైపాడు ముదివర్తి పాలెం పశువైద్యశాల పరిధిలోని ప్రాంతాలలో ఏడి డాక్టర్ మురళీకృష్ణ డాక్టర్ నాగేంద్ర డాక్టర్ అస్లాంఅత్తర్ డాక్టర్ హరిబాబు వారి ఆధ్వర్యంలో నాలుగు టీములుగా ఏర్పడి జనవరి 20వ తారీకు నుంచి 31వ తేదీ వరకు ప్రతి గ్రామంలో పశువైద్య శిబిరాలు మొత్తం 38 క్యాంప్స్ నిర్వహించారు . ఈ శిబిరాల తో పాటు పాడి రైతుల అవగాహన సదస్సులు కూడా ఏర్పాటు చేశారు. లేగ దూ డలకు మరియు పెద్ద పశువులకు నట్టల నివారణ మందులు ఎదకురాని పశువులకు చికిత్సలు గర్భకోశ వ్యాధులకు చికిత్సలు ప్రతి గ్రామంలో మందుల పంపిణీ చేశారు మినీ గోకులాలు బహు వార్షిక పశుగ్రాసాల సాగు పశు కిసాన్ క్రెడిట్ కార్డులు, పెయ్యదూడల వీర్యము మొదలగు వాటి గురించి రైతులకు పూర్తి అవగాహన కల్పించారు ఈ కార్యక్రమాలు అన్నింటిలో డాక్టర్లతో పాటు పశువైద్య పేరా సిబ్బంది శానంపూడి రవి,కరిముల్లా, రాజేశ్వరి, సునీత, జ్యోతి ఏ హెచ్ ఏ లు రమేష మౌనిక,జగదీష్, జస్వంత్,అరుణ్, శేఖర్, గీతమ్మ, శ్యామలమ్మ ఓఎస్ లు రాజశేఖర్,మస్తానయ్య మొదలగు వారు పాల్గొన్నారు

# నూతన ఆర్టీసీ బస్సు సర్వీసులను ప్రారంభించిన పూతలపట్టు ఎమ్మెల్యే

**ఇప్పటి వరకూ ఉన్న రెండు సర్వీసులకు అదనంగా ఐదు సర్వీసులు చేర్చి మొత్తం ఏడు సర్వీసులను ప్రారంభించిన ఎమ్మెల్యే**

**గ్రామ ప్రజలతో కలిసి ఆర్టీసీ బస్సులో ప్రయాణం..**

**బస్సు సర్వీసు పెంచిన ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపిన గొడుగుచింత గ్రామస్తులు**

**ఈ మట్టిలో పుట్టి పెరిగిన నేను.. నా గ్రామాన్ని అభివృద్ధి చేసి ముందంజలో ఉంచుతా**

**మీతోనే నేను ఉన్నాను.. మీ కోసం నేను నిరంతరం కృషి చేస్తాను**

**నాకు ఈ గ్రామం ఒక కుటుంబం.. గ్రామ అభివృద్ధి అంటే నా అభివృద్ధి**



**పూతలపట్టు స్వర్ణ సాగరం జనవరి 31**

చిత్తూరు జిల్లా, పూతలపట్టు మండలం, గొడుగుచింత గ్రామంలో నూతన ఆర్టీసీ బస్సు సర్వీసును పూతలపట్టు శాసనసభ్యులు మురళీమోహన్ గారు శుక్రవారం ప్రారంభించారు. నిత్యం ప్రజల్లో ఉండే పూతలపట్టు శాసనసభ్యులు డాక్టర్ శ్రీ కలికిరి మురళీమోహన్ గారు ప్రజా సమస్యలకు ఎప్పటికప్పుడు పరిష్కారం చూపుతున్నారు. పూతలపట్టు నియోజకవర్గంలోని మారుమూల ప్రాంతాల్లో స్వయంగా తిరుగుతూ ప్రజలతో మమేకం అవుతున్నారు. ఓవైపు అభివృద్ధి, మరోవైపు సంక్షేమ కార్యక్రమాలను నిరంతరాయంగా కొనసాగిస్తున్నారు. ఈ నేపథ్యంలో తాను పుట్టి పెరిగిన స్వగ్రామం గొడుగుచింతలో ఆర్టీసీ బస్సు సర్వీసులపై ఎమ్మెల్యే ప్రత్యేక దృష్టి పెట్టారు. గతంలో రెండు సార్లు మాత్రమే ఈ సర్వీసులు నడుస్తూ ఉండేవి. గొడు గుచింత గ్రామం మారు మూల ప్రాంతం కావడ ంతో సరైనా రవాణా సౌఖర్యం లేకుండా ఎన్నో ఇబ్బందులు గ్రామస్తులు పడేవారు. అయితే ఎమ్మెల్యే దృష్టికి గ్రామస్తులు తీసుకెళ్ళడంతో చిత్తూరు ఆర్టీసీ డిఎంతో మాట్లాడి గొడు గుచింత గ్రామానికి మరింత బస్సు సర్వీసులు పెంచాల్సిన అవసరం ఉందని డిపో మేనేజర్ దృష్టికి తీసుకెళ్ళారు. ప్రస తం నడుస్తున్న రెండు సర్వీసులతో పాటు మొత్తం ఏడు సర్వీ సు గొడుగుచింతకు నడపాలని డిపో మేనేజరును ఆదేశిం చారు. ఈ క్రమంలో గొడుగుచింత గ్రామంలో ఎమ్మెల్యే పర్యటించి బస్సు సర్వీసులను ప్రారంభిం చిన అనంతరం గొడుగుచింత నుండి ఎమ్మెల్యే స్వయంగా ఆ ర్టీసీ బస్సులో ప్రయాణించి గ్రా మస్తులందరికి టిక్కెట్ తీసు కున్నారు. ఈ సందర్భంగా బస్సులో ప్రయాణిస్తున్న ఎమ్మె ల్యేకు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. గతంలో బస్సు సర్వీ సులు తక్కువగా ఉండడంతో విద్యార్థులు, ఉద్యో గులు, మహిళలు, వృద్దులు, రైతులు ఎన్నో ఇబ్బందులు పడే వాళ్ళ మని, గమ్య స్థానంకు వెల్లాల ంటే ప్రైవేటు ఆటో డ్రైవ ర్స్ ఇష్టారాజ్యంగా డబ్బులు వ సూలు చేసే వారని తెలిపారు. ఇప్పుడు బస్సు సర్వీసులు పెం చడంతో సులువుగా గమ్య స్థా నంకు వెళ్తామని తెలిపారు. ఈ సందర్భంగా పూతలపట్టు శాస నసభ్యులు మురళీమోహన్ గారు మాట్లాడుతూ... " ఈ మట్టిలో నేను పుట్టి, పెరిగాను. నా గ్రామాన్ని అభివృద్ధి చేసి ముందంజలో ఉంచే భాధ్యత తనపై ఉందని, మీతోనే నేను ఉంటానని, మీ సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తాను" అని తెలిపారు.. "నాకు ఈ గ్రామం ఒక కుటుంబం.నా అభివృద్ధి అంటే నా అభివృద్ధి. గొడుగుచింత గ్రామాన్ని పూతలపట్టు నియోజకవర్గంలోనే కాకుండా, చిత్తూరు జిల్లాలోనే ఆదర్శ గ్రామంగా మారుస్తాను" అని ఆయన హామీ ఇచ్చారు. గ్రామంలో అన్ని సౌఖర్యాలు కల్పించేందుకు కృషి చేస్తున్నాని, గ్రామంలో ఎలాంటి సమస్య ఉన్న తన దృష్టికి తీసుకురావాలని, వేంటనే సమస్య పరిష్కరించేందుకు కృషి చేస్తాను అని చెప్పిన ఆయన, ఇప్పటికే గ్రామలో పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టడం జరిగిందని ఆయన వివరించారు. ఎన్నికలకు ముందే గొడుగుచింత గ్రామస్తులు బస్సు సర్వీసులకు సంబంధించిన విషయాన్ని తమ దృష్టికి తీసుకొచ్చారని తెలిపారు. గ్రామస్తులకు అప్పట్లోనే తాను హామీ ఇచ్చాని, ఎమ్మెల్యేగా భాధ్యతలు చేపట్టిన కొద్ది రోజులకే ఆర్టీసీ అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కరిస్తామని హామీ ఇచ్చిన ప్రకారం అధికారులతో మాట్లాడి సర్వీసులను పెంచినట్లు చెప్పారు. గొడుగుచింత గ్రామస్తులకు అండగా ఉంటానని, గ్రామంలో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టి వాటిని పూర్తి చేసి గొడుగుచింత గ్రామాన్ని అభివృద్ధిలో నియోజకవర్గంలో నే మొదటి స్థానంలో నిలుపుతామని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో చిత్తూరు 2డిపో మేనేజర్ రూపశ్రీ, పూతలపట్టు మండల అధ్యక్షులు దొరబాబు చౌదరి, టిడిపి సీనియర్ బాబురావు, చిత్తూరు జిల్లా అధికార ప్రతినిధి గంగారపు గోపి, పూతలపట్టు మండల మాజీ అధ్యక్షులు చంద్రమౌళి, చిత్తూరు జిల్లా ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు దాము, గొడుగుచింత సర్పంచ్ మోహనమ్మ, స్థానిక నాయకులు నేతాజీ, ప్రతాప్, యుగేష్ రెడ్డి, త్యాగరాజుల రెడ్డి, గుణరెడ్డి, మునిరెడ్డి, అమరనాథ్, నాథముని, ఆర్టీసీ డిపో యూనియన్ నాయకులు జీవానంద్, చిరంజీవి, వినోద్ మరియు గొడుగుచింత గ్రామస్తులు పాల్గొన్నారు.



# తిన్నెలపూడి వాటర్ ప్లాంట్ తాత్కాలికంగా మూత వేసిన ఎంపీడీవో వేణు



**కోట స్వర్ణసాగరం జనవరి 31**

కోట మండలం తిన్నెలపూడి లోని లక్ష్మక్కకండ్రిగ లో నడుపుతున్న ఆర్వో వాటర్ ప్లాంట్ కు ఒక్క అనుమతి పత్రం కూడా లేదని మండల అభివృద్ధి అధికారి ఏకొల్లు వేణు పేర్కొన్నారు.గత రెండు రోజులుగా వార్తా పత్రికలో వచ్చిన కథనాలకు, గ్రామ ప్రజలు గురువారం ఇచ్చిన ఫిర్యాదుతో మండల అభివృద్ధి అధికారి శుక్రవారం వాటర్ ప్లాంట్ ను సిబ్బందితో కలిసి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వాటర్ ప్లాంట్ యజమానిని విచారించారు. వాటర్ ప్లాంట్ లోని అన్ని యంత్రాలను పరిశీలించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ వార్త కథనాలు, గ్రామస్తుల ఫిర్యాదు మేరకు ఆర్వో ప్లాంట్ ను తనిఖీ చేయడం జరిగిందన్నారు.విచారణలో ఈ వాటర్ ప్లాంట్ కు ఎటువంటి అనుమతులు లేవని గుర్తించడం జరిగిందన్నారు.2017 నుంచి కనీసం ఒక్క అనుమతి పత్రం కూడా లేకుండా వ్యాపారం చేస్తున్నట్టు గుర్తించామన్నారు.నిర్వాహకుడికి రసాయనిక పదార్థాల పట్ల సరైన అవగాహన కూడా లేదన్నారు. ఎటువంటి అనుమతులు లేకుండా నిర్వహిస్తున్నందున తాత్కాలికంగా మూసివేయమని నోటీసులు జారీ చేయడం జరిగిందన్నారు.వాటర్ శాంపిల్స్ను ల్యాబ్ కు పంపించి ఉన్నామని,ఆ రిపోర్ట్స్ నెగటివ్ గా వస్తే శాశ్వతంగా మూసివేస్తామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సెక్రటరీ రియాజుద్దీన్, ఇంజనీరింగ్ అసిస్టెంట్, ఏఎన్ఎంలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు

# ఎ1 ఫౌండేషన్( ఎన్జీవో) ఆధ్వర్యంలో అన్నదాన వితరణ కార్యక్రమం

**వి కోట స్వర్ణ సాగరం జనవరి 31:-**



చిత్తూరు జిల్లా వి.కోట మండలం లోశుక్రవారం రోజు కర్ణాటక కు చెందిన తాతిరె డ్లపల్లి గ్రామ వాస్తవ్యులు కళ్యాణమ్మ కుమారుడైన, బి.రా మక్రిష్ణప్ప జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యు లు చిత్తూరు జిల్లా.వి.కోట పట్టణం లోని సంఘమిత్ర వృద్ధాశ్రమా నికి, ఆదర్శ పాఠశాలకు, పేద వలస కార్మికులకు దిక్కులేని వారికి అన్నదాన వితరణ కార్యక్రమం చేశారు.వారికి వారి కుటుంబ సభ్యులకు( ఎ1 ఫౌండేషన్) ట్రస్ట్ టీమ్ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో ఎ1 ఫౌండేషన్ స్టేట్ జాయింట్ సెక్రటరీ జిక్రియ,చిత్తూరు జిల్లా జాయింట్ సెక్రటరీ, సెక్రటరీ నాగరాజు(జేమ్స్),హరి, మరి యు కుటుంబ సభ్యులు శ్రీనివాసులు,సునీల్, మంజుల,సుబ్రమణి,శాంతకుమారి,కుటుంబ సభ్యులు పాల్గొనారు.

# సచివాలయం అంగన్వాడి సెంటర్ సందర్శించిన సీఈవో రవికుమార్ నాయుడు

**ఐరాల, జనవరి 31 స్వర్ణ సాగరం**



ఐరాల మండలం ముదిగోళం సచివాలయం మరియు అంగన్వాడి సెంటర్ లను సందర్శించిన జిల్లా ప్రజా పరిషత్, సిఇఓ రవికుమార్ నాయుడు , ఈ సందర్భంగా సచివాలయం సిబ్బంది హాజరు రికార్డులను పరిశీలించి ప్రభుత్వ పని వేళల యందు ప్రజలకు సిబ్బంది అందరూ అందుబాటులో ఉండాలని, ప్రభుత్వ పద్ధకాలను ప్రతి లబ్దిదారుకు లబ్ది పొందేలా చూడాలని సూచించనారు. మరియు అంగన్ వాడి సెంటర్ లో గర్భిణీలకు మరియు 3 సంవత్సరాలు లోపు పిల్లలకు అందిస్తున్న పౌష్టికా ఆహార రిజిస్టర్ లను తనిఖీ చేసి సంతృపి వ్యక్తం చేసినారు. ఈ కార్యక్రమం లో ఐరాల మండలం ఎంపీడీఓ ధనలక్ష్మి పంచాయతీ కార్యదర్శి మధు తదితరులు పాల్గొనినారు.

# చెత్త నుండి సంపద కేంద్రాలను సందర్శించిన డి ఎల్ పి ఓ పార్వతి

**ఐరాల ,జనవరి 31 స్వర్ణ సాగరం**



మండలంలోని పలు చెత్త నుండి సంపద కేంద్రాలను సందర్శించిన డి. ఎల్ .పీ ఓ. పార్వతి.శుక్రవారం ఐరాల మండలంలో పలు చెత్త నుండి సంపద కేంద్రాలను సందర్శించిన డి.ఎల్.పి.ఓ, .శుక్రవారంపాత పాల్యం పంచాయతీలో సర్పంచ్ జి.లోకేష్ తో కలసి నూతనం గా వచ్చిన గ్రాస్ కటింగ్ మిషన్లతో పంచాయతీలో పనిచేస్తున్న ప్రదేశాలను పరిశీలించారు, అనంతరం 35 యర్లంపల్లి, నాగవం డ్లపల్లి, పంచాయతీలలో చెత్త నుండి సంపద కేంద్రా లను మండల ఎంపీడీవో ధనలక్ష్మి, విస్తరణ అధికారి కుసుమకుమారి, గ్రామపం చాయతీ కార్యదర్శులు మాధవి, తులసీరామ్, ఇం ద్రాణి తో కలిసి సంద ర్శించారు, సంబంధిత అధికారులకు పలు సూచనలు సలహాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పెద్దన్న అక్రమాలపై దర్యాప్తుజరిపించాలి.... ఎమ్మెల్యే బొజ్జల

స్వర్ణ సాగం -శ్రీకాళహస్తి

రాష్ట్ర మాజీ మంత్రి, పుంగనూరు ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అడవిని మింగి అక్రమ అటవీ సామ్రాజ్యం నిర్మించుకున్నారని శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్‌రెడ్డి ఆరోపించారు. శ్రీకాళహస్తి పట్టణంలోని పి.ఆర్.గెస్ట్ హౌస్‌లో పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మంగళంపేట రెవెన్యూ గ్రామ పరిధిలో చాలా దూరంగా దట్టమైన అటవీ ప్రాంతం ఉందని, ఆ అడవి మధ్యలో సువిశాలమైన రోడ్డు నిర్మించి, ఆ దారిలో పొడుగునా వెళితే వందలాది మామిడి చెట్లు, పశువుల కోసం నిర్మించిన భారీ షెడ్లతో పదుల కొద్దీ ఎకరాల్లో విస్తరించిన వ్యవసాయ క్షేత్రం విస్తరించారన్నారు. ఈ క్షేత్రంలో మరో పక్కగా నవీనత ఉట్టిపడేటట్టుగా అత్యంత విలాసవంతమైన భవంతి ఇదంతా.. మధ్యయుగాలనాటి ఫ్యూడల్ ప్రభువుల లక్షణాల్ని పుణికి పుచ్చుకున్న మాజీ మంత్రి, ప్రస్తుతం వైసీపీ పుంగనూరు ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అక్రమ అటవీ సామ్రాజ్యం అన్నారు. ప్రభుత్వ ప్రాజెక్టులకు ఒక్క చదరపు గజం అటవీ భూమి తీసుకోవాలన్నా సవాలక్ష అడ్డంకులు, వెరచి ఎన్నో రక్షాల ఆంక్షలు దాటి అనుమతులు పొందాలి. అంతేకాక కేంద్ర పర్యావరణ, అటవీ శాఖ నుంచి కూడా అనుమతి పొందాలంటే సామాన్యమైన విషయం కాదు. కానీ పెద్దిరెడ్డి ఎకరాలకొద్దీ అటవీ భూముల్ని దర్జాగా కబ్జా చేసేసి, దాన్నే వ్యవసాయ క్షేత్రంగా మార్చేసి, విలాసవంతమైన భవనం నిర్మించుకున్నాడన్నారు. అంతేకాదు అక్కడికి వెళ్ళడానికి అటవీభూమిలో ప్రభుత్వ సొమ్ముతో రహదారి కూడా నిర్మించేశారని, ఆ ప్రాంతంలోకి పెద్దిరెడ్డికి తెలియకుండా ఏ ఒక్కరు అడుగు పెట్టడానికి వీలులేకుండా కట్టుదిట్టంగా ఇనుప కంచె వేశారని తెలిపారు. పెద్దిరెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న పుంగనూరు నియోజకవర్గంలోని పులిచెర్ల మండలం మంగళంపేట సమీపంలోని అడవుల్లో.. గత ఐదేళ్ల వైసీపీ పాలనలో అధికారాన్ని అడ్డుపెట్టుకుని అడ్డగోలుగా నిర్మించుకున్న పెద్దిరెడ్డి అక్రమ అటవీ సామ్రాజ్యం అన్నారు.వైసీపీ ప్రభుత్వంలో సకల శాఖల మంత్రిగా చక్రం తిప్పిన సజ్జల రామకృష్ణారెడ్డిపైనా అటవీ భూముల్ని ఆక్రమించుకుని భవంతి కట్టుకున్నట్టు ఆరోపణలు వచ్చాయని తెలిపారు. ఇక పెద్దిరెడ్డి గురించి చెప్పేదేముంది? గుడినీ, గుడిలో లింగాన్నీ కలిపి మింగేయడంలో అందె వేసిన వైసీపీ నేతలకు ఆయన పెద్దన్న. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గనులు, అటవీ, విద్యుత్ వంటి కీలక శాఖలకు మంత్రిగా పనిచేసిన పెద్దిరెడ్డి ప్రకృతి వనరుల్ని చెరబట్టారని తెలిపారు. ఆయన అవినీతి సామ్రాజ్యాన్ని విస్తరించి, రూ.వేల కోట్లు వెనకేసుకున్నారని తీవ్ర ఆరోపణలు ఎదుర్కొన్నారని చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా ఆయన చేసిన అరాచకాలు ఒకెత్తైతే%% చిత్తూరు జిల్లాలో పెద్దిరెడ్డి, ఆయన సోదరుడు ప్రాతినిధ్యం వహిస్తున్న పుంగనూరు, తంబళ్లపల్లెతో పాటు చుట్టుపక్కల మరికొన్ని నియోజకవర్గాల్లో పెద్దిరెడ్డి కుటుంబం చేసిన అరాచకాలు మరో ఎత్తు. ఆ ప్రాంతాన్ని తన సామ్రాజ్యంగా మార్చేసుకుని.. ఒక నియంతలా చెలరేగిపోయార్న ఆరోపణలున్నాయన్నారు.

అదేమైనా మీ సొంత జాగీరా

పెద్దిరెడ్డి నిర్మించుకున్న సువిశాల వ్యవసాయక్షేత్రం ఎన్ని ఎకరాల్లో ఉందన్న కచ్చితమైన లెక్కలు అటవీ, రెవెన్యూశాఖల దగ్గర లేవని, ఎందుకంటే వైసీపీ అధికారంలో ఉన్నన్నాళ్లూ అక్కడ ఎన్ని అరాచకాలు జరుగుతున్నా అధికారులు కన్నెత్తి



చూసేందుకు కూడా సాహసించలేదంటే ఆయన ఎటువంటి వాడే తెలుస్తుందని ఎమ్మెల్యే బొజ్జల తెలిపారు. ఆ లెక్కలు తేలాలంటే రెవెన్యూ, అటవీశాఖలు సంయుక్త సర్వే చేయించాలని చెప్పారు. 295, 296 సర్వే నంబర్లను ఎప్పుడు సబ్‌డివిజన్ చేశారు? అక్కడ ఉన్న భూమి కంటే అదనంగా పెద్దిరెడ్డి కుటుంబం పేరు మీద ఎప్పుడు ఎక్కించారు? ఎవరు సహకరించారు? అన్న విషయాలు నిగ్గుతేలాల్సి ఉందన్నారు. అలాగే దాని చుట్టూ ఫెన్సింగ్ వేసి, పటిష్ఠమైన భద్రతా ఏర్పాట్లు చేసుకున్నారని, పెద్దిరెడ్డి వ్యవసాయ క్షేత్రానికి వెళ్లే మార్గం ఒకప్పుడు సన్నని కాలిబాటగా ఉండేది. అప్పుడప్పుడు ఎడ్లబళ్లు మాత్రం వెళ్లేవని, అయితే పెద్దిరెడ్డి మంత్రిగా ఉండగా మార్కెట్ యార్డు నిధులతో తారు రోడ్డు నిర్మించారని చెప్పారు. గ్రామం నుంచి పెద్దిరెడ్డి వ్యవసాయ క్షేత్రం వరకు సుమారు 6.5 కి.మీ. దూరం ఉంటుంది. అందులో 5 కి.మీ.ల దూరం వరకు అటూ ఇటూ పొలాలున్నాయి.

మిగతా ఒకటిన్నర కిలోమీటర్ల రోడ్డు.. కేవలం పెద్దిరెడ్డి వ్యవసాయ క్షేత్రానికి వెళ్లేందుకే వేశారని తెలిపారు. ఆయన మంత్రిగా ఉండగా ఆ ఎస్టేట్ కట్టుదిట్టమైన భద్రత మధ్య ఉండేది. అటువైపు చీమను కూడా చొరబడనిచ్చేవారు కాదు. పండుగలు, ఇతర సందర్భాల్లో పెద్దిరెడ్డి అక్కడికి వెళుతుంటారని, అలాంటప్పుడు భారీగా పోలీసుల్ని మోహరించేవారు. ఎస్టేట్ వరకు ఉన్న రహదారి వెంట ఎవరైనా పొరపాటున వెళితే అడ్డుకుని, సవాలక్ష ప్రశ్నలు వేసేవారు. వ్యవసాయ క్షేత్రం లోపలికి వెళ్లాలంటే రెండు గేట్లు దాటాలి. అడుగడుగునా నిఘా ఉండేదన్నారు.

ఆ సర్వే నంబర్లలోని భూమి అదేనా?

మంగళంపేటను ఆనుకుని ముంగిలిపట్టు రక్షిత అటవీ ప్రాంతంలో పెద్దిరెడ్డి వ్యవసాయ క్షేత్రం 295, 296 నంబరు సర్వే నంబర్లలోనే ఉందా? లేకపోతే ఆ సర్వే నంబర్లలోని భూమి ఒకచోట ఉంటే, పెద్దిరెడ్డి కుటుంబం మరోచోట అటవీ భూమి అక్రమించి వ్యవసాయ క్షేత్రం నిర్మించిందా? అన్న అనుమానాలూ ఉన్నాయని ఎమ్మెల్యే బొజ్జల అన్నారు. 1952 నాటి సర్వే ప్రకారం రూపొందించిన గ్రామ పటం, శాటిలైట్ మ్యాప్స్ ప్రకారం చూస్తే ఆ రెండు సర్వే నంబర్లలోని భూమి ఊరికి దగ్గరగా కనిపిస్తుండగా, పెద్దిరెడ్డి వ్యవసాయక్షేత్రం మాత్రం అక్కడికి చాలా దూరంగా ఉందని తెలిపారు. దీనిలో లోగుట్టు బయటపడాలంటే లోతైన దర్యాప్తు జరగాలని కోరారు.

భూ అక్రమణల వివరాలు

భూ ఆక్రమణ వివరాలు తెలియజేస్తూ మంగళంపేట రెవెన్యూ గ్రామ పరిధిలో గ్రామానికి చాలా దూరంగా అడవిలో 295 సర్వే నంబరులో 17.69 ఎకరాలు, 296 సర్వే నంబరులో 6 ఎకరాల పట్టా భూమి ఉన్నట్లు ఫెయిర్ అడంగల్, ఫీల్డ్ మెజర్‌మెంట్ బుక్ (ఎఫ్‌ఎంబీ)లో స్పష్టంగా రికార్డు అయ్యిందని, దానికి సరిహద్దులుగా రిజర్వు ఫారెస్ట్ ఉన్నట్టు రికార్డుల్లో ఉందవి, 1952లో చేసిన సర్వే ప్రకారం రూపొందించిన రికార్డులు అన్నారు. ఆ రెండు సర్వే నంబర్లలోని పట్టా భూమి మొత్తం పెద్దిరెడ్డి కుటుంబం స్వాధీనంలో ఉంది. వాటిలో పెద్దిరెడ్డి కుటుంబానికి ఎంత భూమి ఉంటుందని అడిగితే.. ఎవరిని అడిగినా 17.69ం 6= 23.69 ఎకరాలనే కదా చెబుతారు. అవే సర్వే నంబర్లలో (తర్వాత సబ్‌డివిజన్ చేశారు) పెద్దిరెడ్డి, ఆయన కుమారుడు మిథున్‌రెడ్డి, పెద్దిరెడ్డి లక్ష్మీరెడ్డి, పెద్దిరెడ్డి ఇందిరమ్మల పేరు మీద 2000, 2001 సంవత్సరాల్లో 45.8 ఎకరాల భూమి రిజిస్ట్రేషన్ జరిగిందని చెప్పారు. దేశిరెడ్డి సర్వేశ్వర్‌రెడ్డి, చెంగారెడ్డి, శ్రీరాములురెడ్డి, మంగమ్మల నుంచి వారు ఆ భూమి కొన్నట్లు రిజిస్ట్రేషన్ పత్రాల్లో ఉంది. అంటే 23.69 ఎకరాల భూమి.. 45.8 ఎకరాలకు పెరిగిందని, ఈ గ్రోత్ అంతటితో ఆగలేదు. రెవెన్యూ రికార్డుల్లో (అడంగల్)లో 295/1ఎ, 295/1బి, 295/1సి, 295/1డి, 296/1, 296/1బి సర్వే నంబర్లలో పెద్దిరెడ్డి, ఆయన కుటుంబసభ్యుల పేరు మీద 75.75 ఎకరాల భూమి ఉన్నట్టు నమోదైంది. ఇక్కడ 45.8 ఎకరాలు కాస్తా 75.75 ఎకరాలకు పెరిగిందన్నమాట! 295/1ఇ సర్వే నంబర్‌లో ఉన్న మరో 1.8 ఎకరాల్ని అడంగల్‌లో 'డమ్మీ'గా చూపించారని చెప్పారు. పెద్దిరెడ్డి కుటుంబం అటవీ భూమిని భారీగా కబ్జా చేసిందని, ఆ 75.75 ఎకరాలతో పాటు, మరో 30 ఎకరాల వరకు వారి ఆధీనంలో ఉందని అనుమానాలు వ్యక్తమవుతున్నాయన్నారు.

ఈ ప్రశ్నలకు సమాధానం చెప్పగలవా పెద్దిరెడ్డి ...

మంగళంపేట రెవెన్యూ పరిధిలో పెద్దిరెడ్డి కుటుంబం భూములున్న ప్రాంతానికి పక్కనగానీ, అక్కడికి సమీపంలోగానీ ఇంకెవరికీ పట్టా భూముల్లేవు. పెద్దిరెడ్డి కుటుంబానికి మాత్రమే అడవి మధ్యలో పట్టాభూములు ఎలా వచ్చాయని బొజ్జల ప్రశ్నించారు. 295, 296 సర్వే నంబర్లలో ఎఫ్‌ఎంబీ, ఫెయిర్ అడంగల్ ప్రకారం 23.69 ఎకరాలుంటే, 75.75 ఎకరాలున్నట్టు ఆన్‌లైన్‌లో ఎలా నమోదు చేశారు? అదనంగా 52.06 ఎకరాల భూమి ఎక్కడి నుంచి వచ్చింది? అటవీ భూమిని ఆక్రమించుకుని పట్టాభూమిలో కలిపేసుకున్నారా? రెవెన్యూ అధికారుల్ని మేనేజ్ చేసి ఆన్‌లైన్‌లో ఎక్కించుకున్నారా? 295, 296 సర్వే నంబర్లను ఎందుకు సబ్‌డివిజన్ చేశారు? అని ప్రశ్నించారు. అలాగే 295/1ఎలో పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి పేరిట 2009 జులై 1న 10 ఎకరాల్ని ఆన్‌లైన్‌లో ఎంటర్ చేశారని, 2017 అక్టోబరు 24న దానిలో మార్పులు చేసి, పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పేరు మీదకు మార్చారని, 10 ఎకరాలు కాస్తా ఈసారి 15 ఎకరాలు అయిపోయింది? ఇదెలా సాధ్యమైంది ? 295/1సి సర్వే నంబరులో ఎన్.షంషుద్దీన్ పేరిట ఉన్న 15 ఎకరాల్ని 2010 జులై 1న పి.లక్ష్మణరెడ్డి పేరు మీద రెవెన్యూ రికార్డుల్లో నమోదు చేశారని, ఆ భూమి 2015 మే 26న పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పేరు మీదకు మారిందని తెలిపారు. 2017 అక్టోబరు 24న పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి పేరు మీదకు మారింది. ఈసారి 15 ఎకరాలు కాస్తా 21 ఎకరాలకు పెరిగింది? ఇదెక్కడి చోద్యం అని ప్రశ్నించారు. పెద్దిరెడ్డి కుటుంబం ఆన్‌లైన్‌లో అదనంగా ఎక్కించుకున్న భూములతోపాటు, మరో 30 ఎకరాల వరకు ఆక్రమించుకుందని, ఆ కుటుంబానికి అక్కడ 100 ఎకరాల వరకు భూములున్నాయని నిఘా విభాగం చెబుతోందని శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్‌రెడ్డి తెలిపారు.

# అరసవల్లికి బయలుదేరిన స్వామివారి ప్రచార రథం



కాణిపాకం జనవరి 31 స్వర్ణ సాగరం

అరసవల్లి కి బయలుదేరిన స్వామి వారి ప్రచార రథం. కాణిపాకం శ్రీ వరసిద్ధి వినాయక స్వామివారి దేవస్థానం స్వామి వారి ప్రచారథం శుక్రవారం శ్రీకాకుళం జిల్లా అరసవల్లి సూర్యనారాయణ స్వామివారి దేవస్థానం కి బయలుదేరినది ఫిబ్రవరి 4వ తేదీన రథసప్తమి సందర్భంగా రాష్ట్రంలోని ప్రముఖ దేవాలయాల్లో ధర్మప్రచార రథములు శోభాయాత్ర నిర్వహించనున్న సందర్భంగా శుక్రవారం కాణిపాకం నుంచి స్వామి వారి ప్రచార రథం అరసవల్లి దేవస్థానంకు బయలుదేరినది, ఈ కార్యక్రమంలో ఆలయ ఏఈఓ రవీంద్రబాబు, సూపర్డెంట్ వాసు, టెంపుల్ ఇన్స్పెక్టర్ బాలాజీ నాయుడు, ఉన్నారు.

# గణనాధుని సేవలో ఏపీ హైకోర్టు న్యాయమూర్తి వెంకట జ్యోతిర్మయి



కాణిపాకం, జనవరి 31 స్వర్ణసాగరం

స్వామివారిని దర్శించుకున్న ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ వెంకట జ్యోతిర్మయి. కాణిపాకం శ్రీ వరసిద్ధి వినాయక స్వామివారి నీ దర్శించుకున్న ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ వెంకటా జ్యోతిర్మయి , కుటుంబ సమేతంగా స్వామివారిని దర్శించుకున్నారు, వీరికి స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేసి స్వామివారి తీర్థప్రసాదాలు శేషవస్త్రం చిత్రపటం అందజేసిన దేవస్థానం ఈ.వో పెంచల కిషోర్ , ఈ కార్యక్రమంలో ఆలయ ఏఈఓ రవీంద్రబాబు, సూపర్డెంట్ కోదండపాణి, వాసు, టెంపుల్ ఇన్స్పెక్టర్ బాలాజీ నాయుడు, ఐరాల ఎమ్మార్వో సురేష్ కుమార్, సీ.ఐ శ్రీధర్ నాయుడు, కాణిపాకం ఎస్.ఐ ధరణి ధర ,చిత్తూరు కోర్టు సిబ్బంది, పాల్గొన్నారు.

# ఈడిగ కుల వృత్తిదారులకు సహకరించండి



కుప్పం, స్వర్ణసాగరం :

ఈడిగ కుల వృత్తిదారులకు సహకరించాలని కోరుతూ కుల సంఘం అధ్యక్షులు సుధాకర్ గుడిపల్లి మండల తాసిల్దారు సీతారాం , మరియు ఆర్డిఓ కి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కల్లు గీత కార్మికులు అయిన ఈడిగ కులస్తులను గుర్తించిన రాష్ట్ర ప్రభుత్వం ఈడిగ కులస్తులకు ప్రత్యేకంగా మద్యం దుకాణం కేటాయించడం హర్షించదగ్గ విషయం అన్నారు. ఈ మద్యం దుకాణానికి అర్జీదారులు కుల ధ్రువీకరణ పత్రాన్ని తప్పనిసరిగా పొందుపరచాల్సి ఉందన్నారు. అయితే గతంలో కొంతమంది ఈడిగ కులస్తులమని చెప్పుకుంటూ తప్పుడు కుల ధ్రువీకరణ పత్రాలు పొందినట్టు అనుమానం వ్యక్తం చేశారు. కావున మద్యం దుకాణానికి అర్జీ చేసుకునేవారు నూతన కుల ధ్రువీకరణ పత్రాన్ని పొందుపరిచిన వారి అర్జీలను మాత్రమే స్వీకరించేలా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని తాసిల్దారుకు వినతి పత్రాన్ని అందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈడిగ గౌడ సంఘం గౌరవ అధ్యక్షులు గోవిందస్వామి, నారాయణమూర్తి, నాగేంద్ర ప్రసాద్, త్యాగరాజు, శివశంకర్, హరినాథ్ గౌడ్ రమేష్, తదితరులు పాల్గొన్నారు..

# కంగుందిలో అంగన్వాడి కేంద్రం అస్మికతనిఖీ... ఏపీఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్ పి ఎస్ మునిరత్నం...

స్వర్ణసాగరం న్యూస్ కుప్పం జనవరి 31 :



కుప్పం మండలం కంగుంది పంచాయతీలో అంగన్వాడి కేంద్రాన్ని ఏపీఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్ ఆకస్మిక తనికి చేశారు. రిజిస్టర్లు పరిశీలించారు.. ప్రభుత్వం నిర్దేశించిన మేర విద్యార్థులకు భోజనం అందించాలని సూచించారు.. గర్భవతులకు, బాలింతలకు పౌష్టికాహారాన్ని అక్రమంగా పంపిణీ చేయాలని కోరారు.

# "శ్రీ జ్వాలాముఖి దేవస్థానం సందర్శించిన కర్ణాటక హైకోర్టు న్యాయమూర్తి "సుమలత'



తోటపల్లి గూడూరు స్వర్ణ సాగరం జనవరి 31

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా తోటపల్లి గూడూరు మండలం వరిగొండ గ్రామంలోని ప్రముఖ శక్తి మాతశ్రీ జ్వాలాముఖి అమ్మవారి ఆలయాన్ని శుక్రవారం కర్ణాటక హైకోర్టు న్యాయమూర్తి సుమలత కుటుంబ సభ్యులతో కలిసి సందర్శించారు. అమ్మవారిని దర్శించి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. పూజారులు న్యాయమూర్తికి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి శ్రీ జ్వాలాముఖి దేవస్థాన చరిత్రను అడిగి తెలుసుకున్నారుఆలయం నిర్వహణ వసతుల పట్ల సంతృప్తిని వెలిబుచ్చారు. ఇక్కడి ప్రశాంతత తనను తన్మయపరిచినట్లు ఆమె తెలిపారుఇటీవల కాలంలో స్థానిక నేత కోడూరు శ్రీనివాసుల రెడ్డి ఈ ఆలయ అభివృద్ధికి దాతల సహాయ సహకారాలతో ఆలయంలో భక్తుల మనోభావాలకు ధీటుగామౌలిక వసతులు కల్పించడంలో గట్టి కృషి చేస్తున్నారు.

# కాంగ్రెస్ ను విమర్శించే నైతిక హక్కు బిఆర్ఎస్ కు లేదు

బిఆర్ఎస్ ఆగడాలను తట్టుకోలేక ప్రజలు కాంగ్రెస్ పార్టీని గెలిపించారు

మండలంలో బెల్లం బియ్యం ఇసుక దందా చేసింది ఎవరో ప్రజలకు తెలుసు

కాంగ్రెస్ నాయకులు తాళ్ళూరి హనుమా

స్వర్ణసాగరం డోర్నకల్ జనవరి 31



బలహీన వర్గాల సంక్షేమానికి అభివృద్ధి కి పనిచేసే చిత్తశుద్ధి కాంగ్రెస్ ప్రభుత్వానికి ఉందని డోర్నకల్ మండల కాంగ్రెస్ నాయకులు తాళ్ళూరి హనుమా అన్నారు.శుక్రవారం మీడియాతో ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ నాయకులు స్థానిక సంస్థల ఎన్నికల్లో ఉనికిని కాపాడుకొనుటకు ప్రజల్లో అబద్ధాలు,అపోహలు సృష్టించి, ధర్నాలు,నిరసనలతో అలజడి సృష్టిస్తున్నారు.డోర్నకల్ లో గత ప్రభుత్వాన్ని అడ్డుపెట్టుకొని చీకటి దందాలకు తెరతీసి బెల్లం, బియ్యం,ఇసుక దందాలు ,బు కబ్జాలు,దౌర్జన్యాలు, దాడులు చేసిందేవరో ప్రజలకు తెలుసని అన్నారు.వారి ఆగడాలు తట్టుకోలేని ప్రజలు కాంగ్రెస్ పార్టీని గెలిపించారని చెప్పారు. ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే రామచంద్రనాయక్, కృషి, పట్టుదల,అభివృద్ధి ఓర్వలేక అవాస్తవాలు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు.కొన్నేళ్లు పరిపాలించిన నాయకులు ఈ ప్రాంతంపై సవతి ప్రేమ చూపారని ఆరోపించారు.గాడి తప్పిన అభివృద్ధిని ఎమ్మెల్యే రామచంద్రనాయక్ పట్టా లెక్కిస్తున్నారని పేర్కొన్నారు. అంగు,ఆర్భాటాలు వదిలి నిశ్శబ్ద అభివృద్ధి జరుగుతుందన్నారు. రాబోయే స్థానిక సంస్థ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపు ఖాయమని ఆశాభావం వ్యక్తం చేశారు.

# రీ సర్వే ప్రాజెక్టు కార్యక్రమంలో రైతుల సమక్షంలోనే సర్వే చేయాలి..... జిల్లా డి ఎస్ ఎల్ ఓ,

స్వర్ణ సాగరం -శ్రీకాళహస్తి



తొట్టంబేడు మండలం లోని కొన్నలి గ్రామం లో రీ సర్వే ప్రాజెక్టు కార్యక్రమం లో పైలట్ గ్రామముగా ఎంపికైన కొన్నలి గ్రామంలో శుక్రవారం రైతులతో సమావేశం ఏర్పాటు చేశారు, ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా సర్వే, ల్యాండ్ రికార్డ్ ఆఫీసర్ డి అరుణ్ కుమార్, ఆర్డీవో భాను ప్రకాష్ రెడ్డి, ఐ ఓ ఎస్ రాంప్రసాద్,మండల తాసిల్దార్ మధుసూదన్ రావు, రీ సర్వే ప్రాజెక్టు కార్యక్రమంలో పాల్గొని,స్వయంగా రైతుల సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రీ సర్వే ప్రాజెక్ట్ కార్యక్రమం భాగంగాశుక్రవారం రైతుల సమక్షంలో 376, 377, 421, 422 సర్వే నెంబర్లు 18 ఎకరాల 13 సెట్లు సర్వే చేసి వాళ్ళ రికార్డుల ప్రకారం చూపించడం జరిగిందని అన్నారు. అనంతరం బోనుపల్లి గ్రామంలో కూడా ఆకస్మికంగా, డిస్టిక్ ఆఫీసర్,ఆర్డీవో రీ సర్వేపై రైతులతో చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆర్డీవో భాను ప్రకాష్ రెడ్డి, మండల తాసిల్దార్ మధుసూదన్ రావు, డిప్యూటీ తాసిల్దార్ జగన్మోహన్, డి ఐ ఎస్ ఓ రాఘవయ్య, మండల సర్వేయర్ హరి, వీఆర్వో లు ప్రసాద్, వెంకటేశ్వర్లు, చరిష్మా, సచివాలయం సర్వేయర్లు విజయ లోకేష్, రాఘవ,పవన్, అరిఫ్ హుస్సేన్, అంజలీదేవి,సుకన్య గ్రామస్తులు,తదితరులు పాల్గొన్నారు

# సర్పంచ్ ల సంఘం ఆధ్వర్యంలోఎంపీడీవో కు సన్మానం

స్వర్ణ సాగం -శ్రీకాళహస్తి



మండల ప్రజలకు విధి నిర్వహణలో ఉత్తమ సేవలు కనబరిచిన తొట్టంబేడు మండల ఎంపీడీవో పి.సురేంద్రనాథ్ కు గణతంత్ర దినోత్సవం నాడు తిరుపతిలో జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంసా పత్రాన్ని అందుకున్న సందర్భంగా శుక్రవారం సర్పంచ్ ల సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సర్పంచుల సంఘం అధ్యక్షుడు నాగోలు వెంకటరమణారెడ్డి మాట్లాడుతూ మండల ప్రజలకు రానున్న రాజుల్లో కూడా మరిన్ని సేవలు అందించాలని ఇంకా మరెన్నో ఉత్తమ పురస్కారాలు అందుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఈవోపీఆర్డి ఇంచార్జ్ అంకయ్య, లింగమ నాయుడు పల్లి సర్పంచ్ ఘట్టమనేని వెంకటేశ్వర నాయుడు తదితరులు పాల్గొన్నారు.

ప్రకాశం
ఒంగోలు గుంటూరు శ్రీసత్యసాయి
విలేకరులు కావలెను
సంప్రదించండి : 9966555303

# చదువుకు పేదరికం అడ్డు కాదు

### మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్

**కనిగిరి స్వర్ణ సాగరం, జనవరి 31:**



కనిగిరి మున్సిపాలిటీ పరిధిలోని మాచవరం వద్ద గల వెనుకబడిన తరగతుల బాలికల గురుకుల పాఠశాలను మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేసినారు. తరగతి గదులను వసతి గృహాన్ని, వంటగదిని డైనింగ్ హాల్ ను ఈ సందర్భంగా ఆయన పరిశీలించారు. బాలికలతో కలిసి చైర్మన్ భోజనం చేసి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ మాట్లాడుతూ గతంలో చదువుకి పేదరికం అడ్డుగా ఉండేదని ఇప్పుడు పేదరికం చదువుకు అడ్డు కాదని, విద్యార్థుల విద్యాభివృద్ధి కొరకు ప్రభుత్వం ఎన్నో పథకాలు ప్రవేశపెట్టి అమలు చేస్తుందన్నారు. కనిగిరి లోని గురుకుల పాఠశాల ఈ ప్రాంత వెనుకబడిన కులాల బాలికలకు దేవుడిచ్చిన వరమని అన్నారు. గురుకుల పాఠశాలలో ఐదవ తరగతి నుండి పదవ తరగతి వరకు ప్రతి తరగతి గదికి 40 మంది బాలికలకు ప్రవేశం కల్పిస్తూ, సదుపాయాలు ఉచితంగానే ప్రభుత్వం కల్పిస్తుందన్నారు. బాలికల చదువు విషయంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రభుత్వం అవకాశ మిస్తున్నదున్న బాలికలు ఈ అవకాశాన్ని సద్వినియోగపరుచుకొని క్రమశిక్షణతో చదువుకుంటే వారి జీవితాలు భవిష్యత్తులో ఉన్నతంగా ఉంటాయని చైర్మన్ తెలిపారు. త్వరలో స్థానిక ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి సహకారంతో గురుకుల పాఠశాలకు నూతన స్థలములో భవన నిర్మాణం చేసి బాలికలకు శాశ్వత వసతి గృహాన్ని అందుబాటులోకి తెస్తామన్నారు. బీసీ బాలికల గురుకుల పాఠశాల శాశ్వత వసతి గృహ నిర్మాణం కోసం ఎమ్మెల్యే చేస్తున్న కృషి ప్రశంసనీయమని మున్సిపల్ చైర్మన్ అన్నారు.

# ఉపకరణాల గుర్తింపు శిబిరానికి విశేష స్పందన

### గొట్టిపాటి లక్ష్మి కి కృతజ్ఞతల వెల్లువలు

**దర్శి, స్వర్ణ సాగరం, జనవరి 31:**





అలింకో, జిల్లా కలెక్టర్, జిల్లా వికలాంగ సంక్షేమ శాఖ మరియు దర్శి నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి ఆధ్వర్యంలో దర్శి లో గుర్తింపు శిబిరం ఏర్పాటు చేయటం జరిగినది. అవసరమైన వారికి కొన్ని రోజులు తరువాత చేతి కర్ర, వీల్ చైర్స్, ట్రై సైకిల్స్, కాలిపర్స్ తదితర పరికరాలు అందజేయటం జరుగుతుందని తెలిపారు.ఈ సందర్భంగా డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ మాట్లాడుతూ విభిన్న ప్రతిభావంతులు తాము ఎంచుకున్న వివిధ రంగాల్లో విజేతలుగా నిలిచారని ఆమె అన్నారు. దర్శి పట్టణంలో శుక్రవారం నిర్వహించిన విభిన్న ప్రతిభావంతులకు అవసరమైన పరికరాల ఎంపిక ప్రక్రియ శిబిరాన్ని ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నాటి ఐన్‌స్టీన్, న్యూటన్, లూయిస్ బ్రెయిలీ, హెలెన్ కెల్లర్, స్టీఫెన్ హాకింగ్ నుంచి నిక్ ఉయిచిచ్, ఇరా సింఘాల్ వరకూ ఇలా విభిన్న ప్రతిభావంతులైన వారంతా విజేతలుగా నిలిచారు అన్నారు. ఎవరి జీవితాన్ని తీసుకున్న స్ఫూర్తి ఎగసిపడుతుందని, వారంతా పట్టుదలకు మారు పేరు అని ఆమె అన్నారు. కఠోర శ్రమకు, ఆదర్శ జీవితాలకూ వన్నెలద్దిన వారు సభ్య సమాజం నుంచి ఎన్ని ఈసడింపులు ఎదురైనా ఆత్మవిశ్వాసమే ఊపిరిగా అనితర సాధ్యమైన మార్గంలో పయనిస్తూ నూతన శకానికి నాంది పలికిన వారు అని ఆమె అన్నారు. అసలు వైకల్యం అంటేనే పెద్ద సవాలు, దాన్ని ఎదిరించి మొక్కవోని దీక్షతో నేడు ముందుకు సాగుతున్నారు అని అన్నారు. లక్ష్యం ఎంతటి కష్టమైనదైనప్పటికీ దూసుకెళ్లడానికి సై అంటున్నారు అన్నారు. శ్రమిస్తే అసాధ్యమైనదంటూ ఏదీ లేదని నిరుపిస్తూ 'విభిన్న ప్రతిభావంతులు'గా నిలుస్తున్నారు అని అన్నారు. పరిపాలనాదక్షత గలిగిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ప్రజల మేలు కొరకు రాజకీయాల్లోకొచ్చిన సమర్థ నాయకుడు పవన్ కళ్యాణ్ డిప్యూటీ సీఎంగా, యువసత్తా నిరూపించి మంత్రిగా ప్రజల మన్ననలు అందుకుంటున్న నారా లోకేష్ నాయకత్వంలో ఇలాంటి మంచి కార్యక్రమాలు జరగడం ప్రతి ఒక్కరూ గమనించాలన్నారు. ప్రభుత్వం నెలవారీ పింఛన్ గా ఒక్కో విభిన్న ప్రతిభావంతునికి 6 వేలు, అదే పూర్తి అంగవైకల్యం కలిగిన వారికి 15 వేలు చొప్పున పంపిణీ చేయడం మెచ్చుకోదగిన విషయాన్ని ప్రతీ ఒక్కరూ గుర్తించాలి అని ఆమె అన్నారు. ఈనెల 27 నుండి 31 వరకు అలింకో సంస్థ, దివ్యాంగుల సంక్షేమశాఖ ఆధ్వర్యంలో జిల్లాలో ప్రత్యేక శిబిరాలు నిర్వహించడం అందులో భాగంగా దర్శిలో శుక్రవారం ఈ కార్యక్రమం ఏర్పాటు చేశామని దర్శి నియోజకవర్గం టీడీపీ ఇంఛార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి అన్నారు. ఇలాంటి శిబిరాలను విభిన్న ప్రతిభావంతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. మన కూటమి ప్రభుత్వం ఏర్పడ్డ ఏడు నెలలు ఆర్థిక సంక్షోభం నుండి సంక్షేమం అభివృద్ధి వైపు పరుగులు పెడుతూ దేశ చరిత్రలో ఎక్కడా లేని విధంగా ప్రజలకు మెరుగైన పౌర సేవల కోసం విప్లవాత్మకమైన వాట్సప్ గవర్నెన్స్ సేవలు మొట్ట మొదటిసారి ప్రారంభించడం మన యువ నేత మనందరి స్ఫూర్తి ప్రదాత ఐటీ శాఖ మంత్రి లోకేష్ కృషి అని చెప్పక తప్పదు అని ఆమె అన్నారు. అభివృద్ధిలో ఇది ఒక మైలురాయిగా డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి అభివర్ణించారు. ఇకపై కార్యాలయాలు చుట్టూ తిరగకుండా ఒక వాట్సాప్ మెసేజ్ తో బస్ టికెట్ల నుండి దేవాలయాల దర్శనాల వరకు అనేక రెవిన్యూ సర్టిఫికెట్లను పొందే అద్భుతమైన వాట్సప్ గవర్నమెంట్ తీసుకురావడం మన కూటమి ప్రభుత్వానికే సాధ్యమని ఆమె అన్నారు. రాష్ట్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావు మాట్లాడుతూ దర్శి నియోజకవర్గంలో టిడిపి ఇన్చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి కోరిన విధంగా త్వరలో గ్రంథాలయాన్ని ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. విభిన్న ప్రతిభావంతుల అభివృద్ధికి తోటి వ్యక్తిగా ఎల్లప్పుడూ మీ వెంట ఉండి కృషి చేస్తానని, మన కూటమి ప్రభుత్వం మనందరి అభివృద్ధి కోసం పాటుపడుతుందని ఆయన వివరించారు. ప్రజల హృదయాల్లో గెలిచిన డాక్టర్ లక్ష్మి దర్శి అభివృద్ధికి పడుతున్న తపన అభినందనీయమన్నారు. ఈ శిబిరంలో దర్శి నియోజకవర్గం లోని ఐదు మండలాల నుండి విభిన్న ప్రతిభావంతుల, టి.జి. మరియు వయో వృద్ధులు అధిక సంఖ్యలో హాజరై, వారి అర్హతకు తగిన పరికరాలను నమోదు చేపించుకోవటం జరిగినది. ఈ కార్యక్రమంలో టిడిపి యువ నాయకులు డాక్టర్ కడియాల లలిత్ సాగర్, మాజీ శాసనసభ్యులు నారపు శెట్టి పాపారావు, రాష్ట్ర గ్రంథాలయ సమస్థ చైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావు, దర్శి నగర పంచాయతీ చైర్మన్ నారపు శెట్టి పిచ్చయ్య, జిల్లా విభిన్న ప్రతిభావంతుల అధికారి (ఏడి) అర్చన, దర్శి మండల ఎంపీడీవో, దర్శి మున్సిపల్ కమిషనర్ మహేష్,వివిధ హెూదాల్లో ఉన్న నాయకులు మరియు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పై చేసిన వ్యాఖ్యలపై ఖండించిన విజయ్ కుమార్ చారి

### కాంగ్రెస్ నాయకురాలు సోనియా గాంధీ వెంటనే క్షమాపణ చెప్పాలి

**పామూరు, స్వర్ణ సాగరం, జనవరి 31**



ఆదివాసి గిరిజన సమాజానికి, భారత రాష్ట్రపతి ద్రౌపది ని ఓల్డ్ పూర్ లేడీ అని అవమానకరమైన వ్యాఖ్యలు చేసిన కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షురాలు సోనియాగాంధీ వెంటనే బహిరంగ క్షమాపణ చెప్పాలని కనిగిరి నియోజకవర్గ బిజెపి నాయకులు పేరమన విజయ్ కుమార్ చారి డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా శుక్రవారం పామూరు లో అయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ మొదటినుంచి కూడా గిరిజన ఆదివాసి వ్యతిరేక పార్టీ అని గిరిజన మహిళ రాష్ట్రపతిగా ఉండడం కాంగ్రెస్ పార్టీకి మొదటినుంచి కూడా ఇష్టం లేదన్నారు. భారత దేశ మొదటి గిరిజన మహిళ రాష్ట్రపతిని ఇలాంటి వ్యాఖ్యలు చేయడం సిగ్గుచేటు అని అన్నారు. రాష్ట్రపతి ఎలక్షన్స్ లో కూడా ఒక ఆదివాసి మహిళ పోటీ చేసినప్పుడు ఓడిపోతాం అని తెలిసి కూడా పోటీలో దింపి ఆదివాసి సమాజానికి అవమానించడం జరిగింది. ఒక గిరిజన మహిళ రాష్ట్రపతిగా ఉండడం కాంగ్రెస్ పార్టీకి సోనియా గాంధీకి ఇష్టం లేదు వెంటనే క్షమాపణ చెప్పాలని అయన డిమాండ్ చేసారు.

## సర్పంచ్ తిప్పేస్వామిని పరామర్శించిన ఈరలక్కప్ప

**మడకశిర స్వర్ణ సాగరం జనవరి 31**



మోరుబాగల్ గ్రామ పంచాయతీ వైస్సార్సీపీ సర్పంచ్ బి ఎమ్ తిప్పే స్వామి భార్య విమల ప్రమాదవశాత్తు కిందపడి మడకశిర ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స తీసుకుంటున్న విషయం తెలుసుకొని అక్కడకు వెళ్లి బాధితురాలును పరామర్శించిన మడకశిర నియోజకవర్గం వైస్సార్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త ఎస్ ఎల్ ఈరలక్కప్ప. వారి వెంట రాష్ట్ర కుంచిటిగా వక్కలిగా సంఘము అధ్యక్షులు రంగేగౌడ్, శ్రీ సత్య సాయి జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు జమ్మనపల్లి నరసింహమూర్తి, మడకశిర ఎంపీపీ కవిత సత్యనారాయణ , ముస్లిం ఐక్యవేదిక తాలూకా అధ్యక్షుడు నసీం బేగ్, మందలపల్లి సర్పంచ్ అశ్వత్, సి సి గిరి సర్పంచ్ డి ఎల్ ఎంజారేగౌడ్, నాయకులు పాల్గొన్నారు.

## టిడిపిలో చేరిన ఎక్స్ ఎంపీపీ నాదెండ్ల కోటేశ్వరరావు





### 400 మంది కార్యకర్తలతో ఎమ్మెల్యే కొండయ్య సమక్షంలో చేరిక

**చీరాల స్వర్ణ సాగరం, జనవరి 31:**

చీరాల మండలం ఎక్స్ ఎంపీపీ నాదెండ్ల కోటేశ్వరరావు ఆధ్వర్యంలో తోటవారిపాలెం గ్రామస్తులు 400 కుటుంబాలు శుక్రవారం చీరాల క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్యని మర్యాదపూర్వకంగా కలిసి తెలుగుదేశం పార్టీలో చేరారు. వారిని ఎమ్మెల్యే పార్టీ కండువా కప్పి సాధారణంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో టౌన్ అధ్యక్షులు, కౌన్సిలర్స్, కుటమి నాయకులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు గుడ్ అండ్ బ్యాడ్ టచ్, సైబర్ నేరాలపై విస్తృత అవగాహన కల్పిస్తున్న పోలీసులు



**ఒంగోలు స్వర్ణ సాగరం, జనవరి 31:**

ప్రకాశం జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ ఆదేశాల మేరకు ఆయా పోలీస్ స్టేషన్ పరిధిలో పోలీస్ అధికారులు సిబ్బంది శుక్రవారం పలు పాఠశాలు కళాశాలల్లోని విద్యార్థులకు గుడ్ టచ్ అండ్ బ్యాడ్ టచ్, లైంగిక వేధింపులు డయల్ 100/112 సేవల గురించి అవగాహన కల్పించడం జరిగింది. ముఖ్యంగా విద్యార్థినులకు గుడ్ టచ్ బ్యాడ్ టచ్ మధ్య తేడా తెలుసుకోవడం స్వీయ రక్షణ, మహిళలపై జరుగుతున్న నేరాలు, ఈవ్ టీజింగ్, ప్రేమ పేరుతో జరిగే మోసలపట్ల చట్టాలపై, ప్రస్తుత సమాజంలో ఆడపిల్లలు మహిళలు యువత ఎదుర్కొంటున్న సవాళ్ల గురించి కూడా అవగాహన కల్పించారు. బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని సూచించారు. పిల్లలు స్మార్ట్ ఫోన్లలో సోషల్ మీడియా వినియోగిస్తున్న సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరణ ఇచ్చారు. క్రమశిక్షణతో బాధ్యతగా చదువుకొని మీ యొక్క తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలి. విద్యార్థి దశ నుండి మంచి క్రమశిక్షణ కలిగి, చదువుకున్నటువంటి వారికి మంచి భవిష్యత్తు ఉంటుందని ఈ అవగాహన కార్యక్రమంలో తెలియజేశారు. ఏదైనా అత్యవసర సమయంలో పోలీసు వారి సహాయం పొందాలంటే అటువంటి సమయంలో సమీపంలోని పోలీస్ స్టేషన్ కు లేదా డయల్ 100/112 కు కాల్ చేయడం ద్వారా సత్వర సహాయం అందుతుందని తెలిపారు.

## ఆశ వర్కర్లతో వైద్యాధి కారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి



**కనిగిరి స్వర్ణ సాగరం, జనవరి 31:**

కనిగిరి అమరావతి గ్రౌండ్స్ లో శుక్రవారం కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి నియోజకవర్గంలోని ఆశా వర్కర్లతో వైద్యులతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించి సమస్యలను అడిగి తెలుసుకొని త్వరితగతన పరిష్కరించే దిశగా కృషి చేస్తానని ఆయన తెలిపారు.

## కృష్ణ మృతి పట్ల ఎమ్మెల్యే ఏలూరి దిగ్భ్రాంతి

**పర్చూరు స్వర్ణ సాగరం, జనవరి 31:**



తెలుగుదేశం పార్టీ పర్చూరు నగర అధ్యక్షుడు అగ్నిగుండాల వెంకటకృష్ణ మృతి పట్ల తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంట్ మాజీ అధ్యక్షులు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆయన మరణం చాలా బాధాకరమన్నారు. తెలుగుదేశం పార్టీ మంచి నాయకున్ని కోల్పోయిందన్నారు. కృష్ణ మరణం తెలుగుదేశం పార్టీకి తీరని లోటు అన్నారు. పర్చూరు నగరంలో తెలుగుదేశం పార్టీ అభివృద్ధికి కృష్ణ విశేష కృషి చేశారన్నారు. తెలుగుదేశం పార్టీ నిబద్ధత కలిగిన నేతను కోల్పోయిందన్నారు. కృష్ణ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. ఆయన కుటుంబానికి తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందన్నారు.

## సాక్షి విలేకర్ కిషోర్ మృతదేహానికి నివాళులర్పించిన వైసీపీ ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్

**కనిగిరి స్వర్ణ సాగరం, జనవరి 31:**



వెలిగండ్ల మండలం సాక్షి సీనియర్ విలేకరుగా పనిచేస్తున్న కిషోర్ అనారోగ్యం కారణంగా మృతి చెందడం భాదకరమణి కనిగిరి వైసీపీ ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ అన్నారు. శుక్రవారం ఉదయం ఆయన మృతదేహాన్ని సందర్శించి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపి ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని దేవుడిని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ గజ్జల వెంకటరెడ్డి, మాజీ జడ్పీటీసీ రామన తిరుపతిరెడ్డి, మండల నాయకులు ఎర్రబోయిన నాగూరు యాదవ్, సర్పంచ్ తాతపూడి సురేష్ బాబు, ఎస్సీ నాయకులు కటికల వెంకటరత్నం, ఎస్సీ సెల్ విభాగం అధ్యక్షులు గూడూరి అనిల్, హనుమంతుని పాడు మండల నాయకులు గాండ్లపర్తి ఆదినారాయణ రెడ్డి, జైపాల్, తాతపూడి నాని, గంజి రవీంద్రారెడ్డి, టీచర్ గొరిగే లక్ష్మి నారాయన, టీచర్ రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

# బీసీ కార్పొరేషన్, ఈ డబ్ల్యూ ఎస్ బ్యాంకు లోన్స్ కు ఆన్లైన్లో దరఖాస్తు స్వీకరణ

### ఎంపీడీవో ఎం రంగ సుబ్బారాయుడు

**సి యస్ పురం, స్వర్ణసాగరం, జనవరి 31:**

సిఎస్పురం మండలంలో స్వయం ఉపాధి పొందుటకు ఆర్థికంగా వెనుకబడిన పేదరిక నిర్మూలన కొరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం బీసీ కేటగిరి ఈడబ్ల్యూఎస్ కేటగిరి సంబంధించిన వారికి బ్యాంకులలో 50 శాతం రాయితీ రుణాలు మంజూరు కొరకు అర్హత కలిగిన ప్రతి ఒక్కరూ ఓబి ఎంఎంఎస్ లేదా ఆన్లైన్ బెనిఫిషియర్ మానిటరింగ్ సిస్టము వెబ్సైట్ ద్వారా దరఖాస్తు చేసుకొనుటకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం మార్గదర్శకాలు జారీ చేసిందని ఎంపీడీవో ఎం రంగ సుబ్బారాయుడు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీ ఏ కు ఓబి ఎంఎంఎస్ ద్వారా పదిమంది లబ్ధిదారులకు గాను ఏపీజిబి బ్యాంక్ 1 యూనిట్, కెనరా బ్యాంక్ 8 యూనిట్లు, స్టేట్ బ్యాంక్ ఒక యూనిట్ల ద్వారా మొత్తం 22 లక్షలు, బిసి బి కు కెనరా బ్యాంక్ ఐదు మంది లబ్ధిదారులకు గాను కెనరా బ్యాంక్ ఐదు యూనిట్లు, స్టేట్ బ్యాంక్ ఒక యూనిట్ ద్వారా మొత్తం 11 లక్షలు, బీసీ – డి కు 18 యూనిట్లకుగాను ఏపీజీబీ బ్యాంక్ ఒక యూనిట్, కెనరా బ్యాంక్ 14 యూనిట్లు, ఎస్బిఐ ఒక యూనిట్ ద్వారా మొత్తం 34 లక్షలు, బీసీ – ఈ కి రెండు యూనిట్లకుగాను కెనరా బ్యాంకు రెండు యూనిట్లు, నాలుగు లక్షలు, ఈ డబ్ల్యూ ఎస్ కింద రెడ్డి కి నాలుగు యూనిట్లకు గాను మొత్తం ఆరు లక్షలు, కమ్మ వారికి రెండు యూనిట్లకు గాను మొత్తం నాలుగు లక్షలు, క్షత్రియ కి ఒక యూనిట్ గాను రెండు లక్షలు అలాగే బిసి – డి ద్వారా జనరిక్ మెడికల్ షాపు నిర్వహించుటకు ఒక యూనిట్ 8 లక్షలు ఎస్బిఐ ద్వారా ఈ డబ్ల్యూ ఎస్ ద్వారా రెడ్డికి జనరిక్ మెడికల్ షాపు నిర్వహించుటకు ఒక యూనిట్ 8 లక్షలు మరియు ఈ డబ్ల్యూ ఎస్ ద్వారా కమ్మ వారికి జనరిక్ మెడికల్ షాపు నిర్వహించుటకు ఒక యూనిట్ ఎనిమిది లక్షలు రుణాలు మంజూరు చేయనున్నట్లు తెలిపారు. అర్హత కలిగిన బిసి ఈ డబ్ల్యూఎస్ లబ్ధిదారులు వారి సమీప బ్యాంకు పరిధికి సంబంధించిన ధ్రువీకరణ పత్రాలు, ఆధార్ కార్డు, రేషన్ కార్డు, బీసీ ఈ డబ్ల్యూ ఎస్ సర్టిఫికెట్లు, ఆదాయ ధ్రువీకరణ పత్రాలు ద్వారా తేదీ 7 ఫిబ్రవరి 2025 లోపు ఆన్లైన్ లో నమోదు చేసుకోవాలని ఎంపీడీవో తెలిపారు.

# ఉద్యోగ విరమణ చేసిన మన్నేపల్లి చిన్నిని సన్మానించిన డాక్టర్ గద్దె ఏడుకొండలు



**సి యస్ పురం, స్వర్ణసాగరం, జనవరి 31:**

సిఎస్పురం మండలం అరివేముల ఆయుర్వేదిక వైద్యశాలలో సుదీర్ఘ కాలం ఆఫీస్ లో సబార్డినేట్ గా పనిచేసి ఈ రోజు ఉద్యోగవిరమణ చేసిన మన్నేపల్లి చిన్ని కి శుక్రవారం అరివేముల వైద్యశాల యందు సన్మాన కార్యక్రమం వైద్యధికారి గద్దె ఏడుకొండలు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి గద్దె ఏడుకొండలు మాట్లాడుతూ ఆసుపత్రి అభివృద్ధికి చిన్ని చేసిన సేవలను కొనియాడారు. ఆయన శేష జీవితం సంతోషంగా సాగాలని ఆకాక్షించారు. అయన చేసిన సేవలను గ్రామస్తులు, పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ పుండరీకాక్ష, వైద్యసిబ్బంది, చిన్ని అభిమానులు, కుటుంబసభ్యులు సాలువాలు పూలమాలాలతో ఘనంగా సన్మానించారు.

# విద్యార్థుల జీవితాలతో కూటమి ప్రభుత్వం చలగాటం



### మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి

### ఫిబ్రవరి 5 న వైయస్సార్సీపీ 'ఫీజు పోరు'

### కేతిరెడ్డి కార్యాలయంలో పోస్టర్ ఆవిష్కరణ

**ధర్మవరం స్వర్ణ సాగరం, జనవరి 31:**

ధర్మవరంబీ విద్యార్థుల జీవితాలతో కూటమి ప్రభుత్వం చెలగాటం ఆడుతుందని మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి పేర్కొన్నారు. రాష్ట్రంలో ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిల విడుదల కోసం ఫిబ్రవరి 5న తలపెట్టిన 'ఫీజు పోరు' కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్ను కేతిరెడ్డి తన కార్యాలయంలో ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం విద్యార్థులకు సకాలంలో ఫీజు రీయింబర్స్మెంట్ చేయకపోవడంతో రాష్ట్ర వ్యాప్తంగా లక్షలాది విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారని అన్నారు. ఫిబ్రవరి 5న రాష్ట్ర వ్యాప్తంగా కలెక్టర్లకు డిమాండ్ పత్రాలు విద్యార్థులు, తల్లిదండ్రులతో కలిసి వైయస్ఆర్సీపీ ఆందోళన కార్యక్రమాన్ని చేపడుతుందన్నారు. ఇప్పటి వరకు రూ.3900 కోట్ల ఫీజులు, స్కాలర్షిప్స్ బకాయి ఫీజులు చెల్లించక పోవడంతో విద్యార్థులు నానా ఇబ్బందులకు గురవుతున్నారు. విద్యార్థులను నానా ఇక్కట్లకు గురి చేస్తున్న విద్యా సంస్థలు విద్యార్థుల జీవితాలతో కూటమి ప్రభుత్వం చెలగాటం దీన్ని వైయస్సార్సీపీ ఏ మాత్రం సహించబోదు అన్నారు. పిల్లలకు న్యాయం జరిగే వరకు తమ పార్టీ పోరాడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్సీపి సీనియర్ నాయకులు, నాయకులు, వైఎస్ఆర్సిపి పార్టీ అభిమానులు, కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి అభిమానులు పాల్గొన్నారు.

# 'ఫీజు పోరు'ను విజయవంతం చేయండి

### వైసీపీ మడకశిర నియోజకవర్గం ఇంచార్జ్ ఎస్ ఎల్ ఈరలక్కప్ప పిలుపు

**మడకశిర , స్వర్ణ సాగరం జనవరి 31 :**



కూటమి ప్రభుత్వంలో అన్యాయానికి గురవుతున్న విద్యార్థులకు అండగా ఉండేందుకు ఫిబ్రవరి 5వ తేదీన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో చేపట్టనున్న 'ఫీజు పోరు'ను విజయవంతం చేయాలని వైసీపీ మడకశిర నియోజకవర్గం సమన్వయకర్త ఈరలక్కప్ప పిలుపునిచ్చారు. శుక్రవారం మడకశిర వైస్సార్ సర్కిల్ వద్దు ఆ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులతో కలిసి 'ఫీజు పోరు'కు సంబంధించిన పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఈరలక్కప్ప మాట్లాడుతూ వైఎస్ జగన్మోహన్రెడ్డి సీఎంగా ఉన్న సమయంలో ప్రతి త్రైమాసికానికి ఒకసారి విద్యార్థుల ఫీజులను విడుదల చేసేవారని తెలిపారు. కానీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 8 నెలలు అవుతున్నా ఒక్క రూపాయి కూడా చెల్లించలేదన్నారు. గతంలో చంద్రబాబు ప్రభుత్వం రూ.1780 కోట్ల ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు పెట్టిపోతే వైఎస్ జగన్ సీఎం కాగానే ఆ బకాయిలను విడుదల చేసిన విషయాన్ని గుర్తు చేశారు. తాజాగా ఫీజులు చెల్లించాలని కళాశాలల యాజమాన్యాలు విద్యార్థులపై ఒత్తిడి తెస్తున్నారని తెలిపారు. లేకపోతే పరీక్షలకు సైతం అనుమతించేది లేదని తేల్చి చెబుతున్నారన్నారు. దీంతో విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నట్లు చెప్పారు. కొన్ని చోట్ల ఫీజుల ఒత్తిడి తట్టుకోలేక ఆత్మహత్యలు చేసుకుంటున్న పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి తరుణంలోనే విద్యార్థులకు తోడుగా ఉండేందుకు 'ఫీజు పోరు' నిర్వహించనున్నట్లు చెప్పారు. రూ.3900 కోట్ల బకాయిలను విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఫిబ్రవరి 5వ తేదీన ఉదయం 10.30 గంటలకు పుట్టపర్తి పార్టీ కార్యాలయం వద్ద నుంచి ర్యాలీ ప్రారంభమవుతుందన్నారు. కలెక్టరేట్ వరకు చేరుకుని జిల్లా కలెక్టర్కు వినతిపత్రం అందివ్వనున్నట్లు తెలిపారు. మడకశిర వ్యాప్తంగా ఉన్న విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు 'ఫీజుపోరు'లో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో, రాష్ట్ర కుంచిటిగా వక్కలిగా కమిటీ చైర్మన్ రంగేగౌడ్, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు నరసింహామూర్తి, జిల్లా అధికార ప్రతినిధి ఆనందరంగారెడ్డి, జిల్లా బిసి సెల్ అధ్యక్షులు సత్యనారాయణ, ముస్లిం ఐక్యవేదిక తాలూకా అధ్యక్షులు నసీం బేగ్, తాలూకా సోషల్ మీడియా కన్వినర్ మధు, సర్పంచులు అశ్వత్, డి ఎల్ యంజారేగౌడ్, కరియన్న, బుల్లసముద్రం సత్యనారాయణ, మున్సిపాలిటీ కౌన్సిలర్ విక్రమ్, అన్సర్ ఖాన్, టీడి పల్లి రంగనాథ్, జక్కేపల్లి హరి, నరేష్ గౌడ్, మల్లికార్జున, మెలవాయి తిప్పేస్వామి, నీలకంఠాపురం తిప్పేస్వామి, రవికుమార్, నరసింహ, లక్ష్మి నారాయణ, శివానంద, భాష, శశిధర్ మరియు వైయస్సార్ పార్టీ నాయకులు పాల్గొనడం జరిగింది.

# జీవాల్లో వ్యాధుల నివారణకు ఉచిత పశు ఆరోగ్య శిబిరాలు



### పశు వైద్యాధికారి షేక్ మునీర్

**సి యస్ పురం, స్వర్ణసాగరం, జనవరి 31:**

సిఎస్పురం మండలంలోని సిఎస్పురం రైతు సేవా కేంద్రం పరిధిలోని ముండ్లపాడు గ్రామంలో ఉచిత పశు ఆరోగ్య శిబిరంను డీజీ.పేట పశు వైద్యశాల పశు వైద్యాధికారి డాక్టర్ ఎస్.కె.మునీర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ మునీర్ మాట్లాడుతూ గ్రామంలో సన్న జీవాలకు రైతులు సకాలంలో టీకాలు వేయించుకొని జీవాలు వ్యాధి బారిన పడకుండా కాపాడుకోవాలని ముందుగా టీకాలు వేయించుకొని వ్యాధులను నివారించుకోవాలని, అందుకు కావలసిన టీకాలు పశు వైద్యశాలలో అందుబాటులో ఉన్నాయని టీకాలు వేయటానికి మీ గ్రామంలోని రైతు సేవా కేంద్రం నందు మా పశువైద్య సహాయకులు అందుబాటులో ఉంటారని ఈ అవకాశాన్ని పశు పోషకులు సద్వినియోగ పరుచుకొని నష్ట నివారణ అరికట్టవచ్చని తెలిపారు. ఈ సందర్భంగా గ్రామంలోని 48 గేదెలకు నట్టల నివారణ మందు తాపించడం జరిగింది. అలాగే 480 గొర్రెలు మేకలలో నట్టల నివారణ మందు 4 పశువులకు కృత్రిమ గర్భధారణ, 7 పశువులకు చూడి పరీక్షలు, 34 పశువులకు సాధారణ జబ్బులకు చికిత్స అందించారు. ఈ సందర్భంగా ఈ కార్యక్రమంలో డిజి పేట పశు వైద్యాధికారి డాక్టర్ మునీర్ మరియు కూటమి నాయకులు కోటిరెడ్డి, వెంకటనారాయణ రెడ్డి, పరమేశ్వర్ రెడ్డి, రవి, వెంకట్ రెడ్డి, నాగయ్య, నరసయ్య, బోడయ్య, పశు వైద్య సహాయకులు శివ నారాయణ, వెంకటేశ్వర్లు, హనుమంతు, నవీను, ఆది, నూర్జహాన్, గౌసియా, గ్రామంలోని సన్న జీవాల పెంపకం దారులు మరియు పాడే గేదెల రైతులు పాల్గొనడం జరిగింది.

# పి ఎస్ యు రాష్ట్ర మహాసభలు జయప్రదం చేయండి



### పెండింగ్లో ఉన్న ఫీజు రియంబర్స్ మెంట్ విడుదల చేయాలి

### పి ఎస్ యు రాష్ట్ర కార్యదర్శి సుబ్బరాయుడు

**ధర్మవరం స్వర్ణ సాగరం, జనవరి 31:**

సత్యసాయి జిల్లా ధర్మవరంలో పట్టణంలో ఫిబ్రవరి 25, 26 వ తేదీలలో జరుగు ప్రగతిశీల విద్యార్థి సంఘం రాష్ట్ర మూడో మహసభలు జయప్రదం చేయాలని ధర్మవరం పట్టణంలోని ఎన్జీవో కార్యాలయం నందు విలేకరుల సమావేశంలో కరపత్రాలు విడుదల చేయడం జరిగింది. అనంతరం పి ఎస్ యు రాష్ట్ర అధ్యక్షులు నరేంద్ర కార్యదర్శి సుబ్బరాయుడు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా డిగ్రీ, పిజీ ఇంజనీరింగ్ తదితర వృత్తి విద్యా కోర్సులు చదువుతున్న విద్యార్థులకు సంబందించి పెండింగ్లో వున్న 3580 కోట్ల ఫీజు రియంబర్స్ మెంట్ను విడుదల చేయాలనీ జీవో నెంబర్ 77ను రద్దు చేయాలని కోరారు. కార్పొరేట్ విద్యాసంస్థలలో అధిక ఫీజుల దోపిడీలను అరికట్టాలని ఫీజు నియంత్రణ చట్టాన్ని అమలుచేయాలని డిమాండ్ చేశారు. అలాగే సూపర్ సిక్స్ లో భాగమైన తల్లికి వందనం వెంటనే విడుదల చేయాలనీ డిమాండ్చేశారు. ఈ హాసభలలో రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలు చర్చించి భవిష్యత్ ఉద్యమాలకు సిద్ధమవుతున్నట్లు తెలిపారు. ఈ మహాసభలకు ముఖ్య అతిధులుగా పిఎస్ యు జాతీయ కార్యదర్శి మహమ్మద్ షఫి ఉల్లా హాజరు అవుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పి ఎస్ యు పట్టణ అధ్యక్షులు నందకిషోర్, గునవరణ్, సాయి, భాస్కర్, కిరణ్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్ఫోర్స్మెంట్ డీటీ గా ఎస్ రాధాకృష్ణ

**దర్శి, స్వర్ణ సాగరం, డిసెంబర్ 31:**



దర్శి సివిల్ సప్లై ఇంచార్జ్ డిప్యూటీ తహశీల్దార్ గా ఎస్. రాధాకృష్ణ ను నియమించడం జరిగింది. ప్రస్తుతం ఆయన వైపాలెం ఎన్ఫోర్స్మెంట్ డీటీగా విధులు నిర్వహిస్తున్నారు. అదనంగా దర్శి బాధ్యతలను కూడా అప్పగించినారు. బాధ్యతలు తీసుకున్న అనంతరం ఆయన దర్శి నియోజకవర్గ ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ ని కలిశారు. ఈ సందర్భంగా గొట్టిపాటి లక్ష్మి మాట్లాడుతూ మీ బాధ్యతలు పకడ్బందీగా నిర్వర్తించాలని ఆమె కోరారు.

# వాసవీమాత ఆశీస్సులు ధర్మవరం ప్రజలపై ఉండాలి

### వ్యాపార రంగంలో ఆర్య వైశ్యుల తెలివితేటలు ఆదర్శం

### వాసవీమాత ఆత్మార్పణ దినోత్సవంలో పరిటాల శ్రీరామ్

### ఇచ్చిన మాట ప్రకారం ఆత్మారణ దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహిస్తున్నాం

### త్వరలో ఆర్యవైశ్య కార్పొరేషన్ కు నిధులు వస్తాయన్న శ్రీరామ్

**ధర్మవరం, స్వర్ణ సాగరం, జనవరి 31:**

ఆర్యవైశ్యుల ఆరాధ్య దైవం వాసవీ మాత ఆశీస్సులు ధర్మవరం నియోజకవర్గ ప్రజలపై ఎప్పటికీ ఉండాలని ధర్మవరం తెలుగుదేశం పార్టీ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ ఆకాంక్షించారు. ధర్మవరం పట్టణంలోని తేరు బజార్ లో ఉన్న శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆలయంలో జరిగిన ఆత్మార్పణ దినోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. ముందుగా శ్రీరామ్ కు అర్చకులు, నిర్వాహకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అనంతరం అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేకంగా పూజలు నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలో నిర్వహించిన పలు కార్యక్రమాల్లో శ్రీరామ్ పాల్గొన్నారు. ఈసందర్భంగా శ్రీరామ్ మాట్లాడుతూ ధర్మవరంలో ఆర్యవైశ్యులతో తనకు ఎంతో అనుబంధం ఉందన్నారు. వారు మొదటి నుంచి నాకు సన్నిహితంగా ఉన్నారన్నారు. ఆదిశక్తి అవతారం అయిన వాసవీమాత ఆత్మార్పణం మనకు ఎన్నో నేర్పిందన్నారు. సమాజంలో స్త్రీల పట్ల గౌరవాన్ని కల్గి ఉండాలని ధర్మాన్ని కాపాడాలని ఆ రోజుల్లోనే సందేశం ఇచ్చారన్నారు. ఆర్యవైశ్యులకు ఇది ఎంతో ముఖ్యమైన రోజని అందుకే అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవాన్ని ప్రభుత్వం తొలిసారి అధికారికంగా నిర్వహించిందన్నారు. అంతే కాకుండా ముఖ్యమంత్రి చంద్రబాబు పశ్చిమ గోదావరి జిల్లా పెనుగొండలో ఈ



కార్యక్రమంలో స్వయంగా పాల్గొన్నా రన్నారు. ఆర్యవైశ్యులకు ఇచ్చిన హామీని నిలబెట్టుకున్న ప్రభుత్వం ఇది అన్నారు. ఆర్యవైశ్యులు సమాజంలో కష్టపడి పనిచేసే మనస్తత్వం ఉన్నవారని.. తాము సంపాదించిన సంపాదనలో సమాజ శ్రేయస్సు కోసం ఖర్చు చేసే గుణం వారిలో ఉంటుందన్నారు. ఆర్యవైశ్యులు ధనాన్ని ధర్మ కార్యక్రమాలకు వినియోగించడం అభినందనీయమని కొనియాడారు. ఆర్యవైశ్యులకు ప్రత్యేక కార్పొరేషన్ వారి తోడ్పాటుకు ఈ ప్రభుత్వం సహకరిస్తుందని శ్రీరామ్ అన్నారు.

స్వర్ణసాగరం
జాతీయ తెలుగు దినపత్రిక



# ప్రభుత్వ నియమ నిబంధనల ప్రకారం ప్రైవేట్ ఆసుపత్రులను నిర్వహించాలి ఆర్డీవో మహేష్.

**ధర్మవరం, స్వర్ణ సాగరం, జనవరి 31:**

ధర్మవరం, ప్రభుత్వ నియమ నిబంధనల ప్రకారం ప్రైవేట్ హాస్పిటల్స్ విధిగా నిర్వహించాలని ఆర్డిఓ మహేష్ తెలిపారు. ఈ సందర్భంగా వారు పట్టణంలోని స్పందన ఆసుపత్రి, దేవి నర్సింగ్ హెూమ్, విజయలక్ష్మి హాస్పిటల్ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. వీరి వెంట డిప్యూటీ డిఎంహెచ్వో సెల్వియా సాల్మన్ కూడా ఉండి నియమ నిబంధనలు ప్రకారం ఉన్న వాటిని వివరించారు. అనంతరం ఆసుపత్రిలోని స్కానింగ్ కేంద్రాలను వారు పరిశీలించారు. అనంతరం నియమ నిబంధనల ప్రకారం రికార్డులు సరిగా ఉన్నాయా? లేదా? అన్నవాటిని వారి క్షుణ్ణంగా పరిశీలించారు. తదుపరి లింగ నిర్ధారణ చేయరాదన్న నోటీస్ బోర్డును ఆసుపత్రి వెలుపలు కూడా తప్పకుండా పెట్టాలని సూచించడం జరిగింది. ప్రైవేట్ ఆసుపత్రులకు వచ్చే రోగులను నాణ్యతతో కూడిన వైద్య సేవలను అందించాలని తెలిపారు. తదుపరి నేరుగా రోగులతో కాసేపు మాట్లాడి వారికి అందుతున్న సేవలను అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రి రిజిస్ట్రేషన్ ఉన్నవా? రినీవల్ చేశారా? అన్న వివరాలను కూడా వివిధ రికార్డులు చూసి తనిఖీ చేశారు. ఓపి వివరాలు, వైద్య చికిత్సలు అందించే తీరు, వివిధ సేవలను అందించే వివరాలను ఆసుపత్రి యాజమాన్యం ద్వారా అడిగి తెలుసుకున్నారు. ఎన్టీఆర్ వైద్య సేవల వివరాలను, రికార్డును కూడా పరిశీలించడం జరిగింది. స్కానింగ్ విషయంలో సరైన క్రమంలో నిర్వహిస్తున్నారా లేదా అన్న వాటిని కూడా పరిశీలించడం జరిగింది. లింగ నిర్ధారణ విషయంలో తప్పకుండా విధిగా ఆ విషయాన్ని పాటించాలని, ఎవరు కూడా స్కానింగ్ చేసిన తర్వాత ఎటువంటి వివరాలు తెలపకూడదని తెలిపారు. డిప్యూటీ డిఎంహెచ్వో సెల్వియా సల్మాన్ తో పాటు ఆయా ఆసుపత్రి యాజమాన్యం పాల్గొన్నారు.



# దరఖాస్తు చేసిన ప్రతి రైతుకు విద్యుత్ కనెక్షన్ ఇవ్వాలి

## వైఎస్ఆర్సిపి జిల్లా అధికార ప్రతినిధి ఆనంద రంగారెడ్డి

**అమరాపురం స్వర్ణ సాగరం 31**

ప్రకృతి కరుణించక ప్రభుత్వాలు సహాయం విషయంలో ఇచ్చిన హామీలను పట్టించుకోక తీవ్ర ఇబ్బందుల్లో వ్యవసాయం చేస్తున్నటువంటి రైతులకు సక్రమంగా విద్యుత్ అందక రైతుల కోసం అరాకొరగా ట్రాన్స్ఫార్మర్లు మంజూరు చేసి , వాటిని కూడా అధికార పార్టీ నాయకులకు అప్పజెప్పడంతో పుండు పై కారంచేలినట్లు అయిందని శ్రీ సత్య సాయి జిల్లా వైఎస్ఆర్సిపి అధికార ప్రతినిధి ఆనందంగారెడ్డి విద్యుత్ అధికారులకు ఇచ్చిన వినతి పత్రంలో పేర్కొన్నారు. గురువారం రాత్రి అమరాపురం మండలం శివరం గ్రామ వద్ద నూతనంగా ఏర్పాటుచేసిన సబ్ స్టేషన్ చార్జి చేయడానికి వచ్చిన శ్రీ సత్య సాయి జిల్లా సూపరెంట డెంట్ ఇంజనీర్ మరియు హిందూపురం ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ లకు వినతి పత్రం అందించి సమస్యలను వివరించారు. అ వినతి పత్రంలో దరఖాస్తు చేసుకున్న ప్రతి రైతుకు యుద్ధ ప్రాతిపదికన ట్రాన్స్ఫార్మర్లు , ఇతర సామాగ్రిని అందించాలని కోరారు. ప్రస్తుతం వచ్చిన ట్రాన్స్ఫార్మర్లు అధికార పార్టీ నాయకులకు ఇచ్చిన వాటిని స్వాధీనం చేసుకొని హేతుబద్ధంగా అర్హులైన వారికి కేటాయించాలని కోరారు. ఇప్పటికే రైతులకు అందించిన ట్రాన్స్ఫార్మర్లకు అవసరమైన సామాగ్రి లేకపోవడంతో నిరుపయోగంగా ఉన్నాయని, ఆమిదాల గొంది మెడవాయి, గౌడనహళ్లి పంచాయతీలలో ఉన్నటువంటి ట్రాన్స్ఫార్మర్ల ను ఉదహరించారు. నిర్మాణం పూర్తి అయినా సబ్ స్టేషన్ లను వెంటనే చార్జ్ చేయాలని డిమాండ్ చేశారు శివరం మరియు వైబిహళ్లి సబ్ స్టేషన్లను ఉదహరించారు. కొత్తగా చార్జ్ చేసిన సబ్ స్టేషన్ పరిధిలో ఉన్న సమస్యలను పరిష్కరించాలని కోరారు. అంతరాయం లేకుండా నాణ్యమైన విద్యుత్తును పగటిపూటే 9 గంటలు ఇవ్వాలని కోరారు. ఈ సమస్యల వెంటనే పరిష్కరించకపోతే చట్టపకారం రైతులు వారికున్న వ్యవస్థలను న్యాయం కోసం ఆశ్రయించాల్సి వస్తుందని తెలియజేశారు. లో వోల్టేజ్ సరఫరా సమస్యలను నాలుగు రోజుల్లో పరిష్కరిస్తాం. ఈ సందర్భంగా విద్యుత్ శాఖ సూపర్డెంట్ ఇంజనీర్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు మాట్లాడుతూ నాలుగు రోజుల్లో లో వోల్టేజ్ మరియు సరఫరాలో అంతరాయాల సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. నూతనంగా ఏర్పాటు చేసి చార్జ్ చేసిన కదిరేపల్లి సబ్ స్టేషన్ పరిధిలో తలెత్తిన సమస్యలపై సంబంధిత అధికారులతో సంప్రదించి శుక్రవారం మే నూతన సబ్ స్టేషన్ లో ఏర్పడిన సమస్య పరిష్కరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి జిల్లా అధికార ప్రతినిధి ఆనంద రంగారెడ్డి తో పాటు తో రైతు ప్రతినిధులు దశనాథరెడ్డి అక్కంపల్లి నాగభూషణ్ , రంగధాంరెడ్డి గుడ్డంపల్లి దేవరాజ్ తదితర నాయకులు పాల్గొన్నారు.



# కెంచమాంబ దేవి ఉత్సవాల్లో పాల్గొన్న మాజీ మంత్రి



**స్వర్ణ సాగరం అమరాపురం జనవరి 31**

మండల పరిధిలో ఉదుగూరు గ్రామంలో వెలసిన కుంచిటిగ సోమేనహళ్ళి జానకల్లు గోత్రానికి చెందిన ఆరాధ్య దైవం శ్రీ కెంచమాంబ దేవి పెద్ద జాత్ర ఉత్సవాలలో శుక్రవారం మాజీ మంత్రి సి డబ్ల్యూ సి సభ్యుడు రఘువీరారెడ్డి శుక్రవారం పాల్గొని నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచులు చంద్రశేఖర్ గౌడ్, ప్రకాష్, సిద్దేశ్వర గౌడ్, శివకుమార్ ,పుటేగౌడ్ తదితరులు మాజీ మంత్రిని శాలువా తో సన్మానం చేశారు.. ఈ సందర్భంగా దేవాలయ ప్రాంగణంలో వేద పండితులు గణపతి పూజ కలసస్థాపన జలాధివాసం క్షీరాదివాసం మరియు మహా మంగళహారతి మరియు వాస్తు హెూమం తదితర కార్యక్రమాలను నిర్వహించి కేంచమంభ దేవికి ప్రాణ ప్రతిష్ట, ధ్వజస్తంభం మృత్యుంజయ హెూమం నవగ్రహ హెూమం తదితర కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారికి విశేష పూజలను నిర్వహించారు. ఇందులో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు గురుమూర్తి, శ్రీనివాస్ రెడ్డి, నాగరాజు, శ్రీనివాస్, శివన్న, హనుమంతు, మహాలింగప్ప, రాజప్ప, తదితరులు పాల్గొన్నారు. విచ్చేసిన భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని కూడా పెద్ద ఎత్తున ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కేంచమాంబ సేవా సమితి సభ్యులు సిద్ధేశ్వర్ గౌడ్, గోవర్ధన్, మూర?ంఢప్ప శివకుమార్, వీర లింగప్ప, చంద్రశేఖర్ గౌడ్, ప్రకాష్ ,జి కుమార్, వీరలింగప్ప హనుమంతరాయప్ప తదితరులు పాల్గొన్నారు.

# అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించిన డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి, కడియాల లలిత్ సాగర్







**కురిచేడు, స్వర్ణ సాగరం, జనవరి 30:**

దర్శి నియోజకవర్గం, కురిచేడు మండలంలో వేంచేసియున్న శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థానం నందు దర్శి నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ , డాక్టర్ కడియాల లలిత్ సాగర్ దంపతులు పాల్గొని ముందుగా అమ్మ వారికి పట్టు వస్త్రాలు సమర్పించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ మాట్లాడుతూ

ప్రాణంకన్నా మానమే గొప్పదని 102 ఆర్యవైశ్య పుణ్యదంపతులకు మోక్ష ప్రాప్తి కలిగించి, శ్రీవాసవి అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవం సందర్భంగా అమ్మవారి ఆశీస్సులు అందరికీ కలగాలి ఆమె అన్నారు. దుష్టులను శిక్షించి, శిష్టులను రక్షించడానికి జగజ్జనని కన్యకా పరమేశ్వరి అవతారం దాల్చారు అని కొనియాడారు. తన అవతార లక్ష్యాన్ని నెరవేర్చిన వాసవీ దేవీ ఆత్మార్పణ చేస్తూ అగ్ని ప్రవేశం చేశారు. యువగళంలో మన ప్రియతమ నాయకులు నారా లోకేష్ హామీ ఇచ్చినట్లుగా ఈ (మాఘ శుద్ధ విదియ) రోజుని ఆర్యవైశ్యుల ఇలవేల్పు శ్రీవాసవి అమ్మవారి ప్రభుత్వ అధికారిక ఆత్మార్పణ దినోత్సవం గా నిర్వహిస్తున్నామని అన్నారు. రాష్ట్రాభివృద్ధికి వాసవి అమ్మవారి ఆశీస్సులు కలిగి ఉండాలని చెప్పారు. ఈ కార్యక్రమానికి కురిచేడు మండలంలోని ఆర్యవైశ్య పెద్దలు మహిళలు తెలుగుదేశం,జనసేన, బిజెపి పార్టీ నాయకులు కార్యకర్తలు భారీగా పాల్గొని జయప్రదం చేశారు.

# రైతులకు సాగునీటి కష్టాలు చూసి వెంటనే స్పందించిన మంత్రి సత్యకుమార్ యాదవ్

## ఫిబ్రవరి 3 నుండి అదనంగా ఒక టీఎంసీ నీరు విడుదల చేయాలని ఆదేశించిన మంత్రి



**ధర్మవరం స్వర్ణ సాగరం, జనవరి 31:**

ధర్మవరం, సాగునీరు లేని కారణంగా పంటలు ఎండిపోయి ఇబ్బంది పడుతున్న రైతుల కోసం తుంగభద్ర హెచ్ఎల్సీ నుండిపీఏబీఆర్ ద్వారా అదనపు నీటిని తెప్పించి వారి కష్టాలు తీర్చనున్నట్లు రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ పేర్కొన్నారు. నియోజకవర్గంలోని బత్తలపల్లి మండలంలోని రాఘవంపల్లి, తాడిమర్రి నార్సింపల్లి చెరువులకు తుంగభద్ర హెచ్ ఎల్ సి నుండి పీఏబీఆర్ కాలువ ద్వారా ఫిబ్రవరి 3 నుండి అదనంగా ఒక టీఎంసీ నీటిని విడుదల చేయనున్నట్లు మంత్రి సత్యకుమార్ యాదవ్ శుక్రవారం ట్విట్టర్ లో పేర్కొన్నారు. ఈ చెరువుల నుండి నీటిని పొందుతున్న బత్తలపల్లి, రాఘవంపల్లి, నార్సింపల్లి, ఏకపాదంపల్లి, పిన్నదరి గ్రామాల రైతులు తమకు కావలసినంత సాగునీరు అందకపోవడంతో తాము సాగు చేసిన వేరుశనగ పంట ఎండిపోతున్నట్లు మంత్రి దృష్టికి తీసుకువెళ్లారు. ఈ సమస్యపై వెంటనే స్పందిస్తూ మంత్రి సత్య కుమార్ యాదవ్ ఈఎన్సీ, సత్య సాయి, అనంతపురం జిల్లాల కలెక్టర్లు, సాగునీటిశాఖ ఎస్ఈలతో మాట్లాడి వెంటనే తుంగభద్ర హెచ్ఎల్సీ నుండి పిఏబిఆర్ కాల్వ ద్వారా ఈ చెరువులకు సాగునీరు అందేలా చర్యలు తీసుకోవాల్సిందిగా ఆయన ఆదేశించారు. ఫిబ్రవరి 3 నుండి ఈ చెరువులకు అదనంగా ఒక టీఎంసీ సాగునీరు విడుదల చేయనుండడంతో ఇన్నేళ్లుగా పంటలు ఎండిపోయి కష్టాలు పడుతున్న ఈ గ్రామాల రైతులకు సాగునీటి కష్టాలు తీరునున్నాయి.

# అక్రమ కేసులు ఎత్తివేత



**దర్శి, స్వర్ణ సాగరం, జనవరి 31:**

దర్శి నియోజకవర్గంలో గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో పెట్టిన ఎన్నికల కేసులు, బైండోవర్ కేసులు, రౌడీ షీట్లు ను రాజకీయాలకతీతంగా నేడు ఎత్తివేయడం చర్చనియాంశంగా మారింది. నియోజకవర్గంలో దాదాపు 45 మంది వివిధ రాజకీయ పార్టీలకు చెందిన వారిపై ఉన్న కేసులను తొలగించినట్లు పోలీస్ శాఖ ప్రకటించడంతో నాయకులు, కార్యకర్తలు పైన అక్రమ రౌడీ షీట్ కేసులు బనాయించబడ్డ అమాయక ప్రజలు ఆనందాన్ని వ్యక్తం చేశారు. శుక్రవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో వారు మాట్లాడారు. దర్శి తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి, హెూం మంత్రి అనిత , జిల్లా మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి , గొట్టిపాటి రవికుమార్ అదే విధంగా జిల్లా ఎస్పీ దామోదర్ , జిల్లా కలెక్టర్ తో పదే పదే మాట్లాడి రాజకీయాలకతీతంగా అమాయకులు పై పెట్టిన కేసులు ఎత్తివేయాలని డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి చర్చించడం జరిగింది. ఆమె విన్నపాన్ని మన్నించి నియోజకవర్గంలోని పలువురు పై గత ఎన్నికల సమయంలో పెట్టిన కేసులు ఎత్తివేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా డాక్టర్ లక్ష్మి కి కృతజ్ఞతలు తెలియజేశారు. అదే విధంగా జిల్లా ఎస్పీ , కలెక్టర్ కి, జిల్లా మంత్రి కృతజ్ఞతలు తెలియజేశారు. కొత్త సాంప్రదాయానికి డాక్టర్ లక్ష్మి శ్రీకారం చుట్టి, రాజకీయాలకతీతంగా మాలాంటి అమాయక ప్రజానీకం పై పెట్టిన కేసులను తొలగించడం చరిత్రలో ఒక అధ్యాయంగా వారు పేర్కొన్నారు. దర్శిలో ప్రశాంతత నెలకొల్పాలన్న లక్ష్మి కృషిని వారు అభినందించారు. ఈ కార్యక్రమం లో కౌన్సిలర్ లు వి.సి. రెడ్డి, పసుపులేటి దత్తాత్రియా, టిడిపి నాయకులు దారం సుబ్బారావు, నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు పుల్లలచెరువు సత్యనారాయణ (చిన్న ), నియోజకవర్గ ఐ.టీ.డీ.పి అధ్యక్షులు యస్. వి. రామయ్య టిడిపి నాయకులు, సానే సుబ్బయ్య, కర్నా శ్రీను, ఊరిబింది మధు బ్రదర్స్, వివిద హెూదాల్లో ఉన్న నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# 'శ్రీ వాసవీ కన్యకాపరమేశ్వరి అమ్మవారి ఆత్మార్పణ దినం' కార్యక్రమంలో పాల్గొన్న తెదేపా రాష్ట్ర ఉపాధ్యక్షుడు గుండుమల తిప్పేస్వామి.



**మడకశిర స్వర్ణ సాగరం జనవరి 31**

మడకశిర పట్టణం శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి సన్నిధిలో ఈరోజు ఆంధ్రప్రదేశ్ రాష్టం అధికారికంగా ప్రకటంచిన ఆత్మార్పణ దినం కార్యక్రమంలో భాగంగా అమ్మవారికి పట్టు వస్త్రాల సమర్పించి అనంతరం, అమ్మవారికి ప్రత్యేక పూజలో పాల్గొన్న తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి మరియు రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ శ్రీనివాస్ మూర్తి, మున్సిపల్ కమిషనర్ రంగస్వామి. ఆర్యవైశ్య సంఘం నాయకులు, కుల పెద్దలు, అధ్య క్షులు, వాసవి సంఘం కార్యవర్గ సభ్యులు మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# బాధ్యతలు స్వీకరించిన నూతన తహసిల్దార్

**స్వర్ణ సాగరం అమరాపురం జనవరి 31**



అమరాపురం నూతన తహసిల్దార్ గా లక్ష్మీనరసింహ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా కార్యాలయంలో రెవిన్యూ ఇన్స్పెక్టర్ విన్సెంట్ పాల్, వీఆర్వోలు, సర్వేయర్లు మరియు సిబ్బంది నూతన తహసిల్దార్ ను శాలువావేసి పూలమాలతోసన్మానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి రెవిన్యూ పరమైన సమస్యలను తీర్చడానికి కృషి చేస్తానని ఆయన తెలిపారు.




# విజయ్ దేవరకొండ కొత్త సినిమా సామ్రాజ్యం?

రౌడీ హీరో విజయ్ దేవరకొండ, జెర్సీ ఫేమ్ గౌతమ్ తిన్ననూరి కాంబినేషన్ లో ఓ సినిమా తెరకెక్కుతున్న విషయం తెలిసిందే. 'వీడీ12' అనే వర్కింగ్ టైటిల్‌తో ఈ ప్రాజెక్ట్ రానుండగా విజయ్ దేవరకొండ కెరీర్‌లోనే అత్యంత భారీ బడ్జెట్‌తో ఈ సినిమా తెరకెక్కుతుంది. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్–శ్రీకర స్టూడియోస్ బ్యానర్ సంయుక్తంగా తెరకెక్కిస్తుండగా.. అనిరుధ్ రవిచందర్ సంగీతం అందిస్తున్నాడు. అయితే ఈ మూవీ టైటిల్‌కి సంబంధించి నిర్మాత నాగవంశీ నేడు ఒక పోస్ట్ పెట్టాడు. మీ అందరి (విజయ్ అభిమానుల) నిందల తర్వాత.. నేను గౌతమ్‌ను చాలా హింస పెట్టాక.. ఫైనల్‌గా టైటిల్‌ను లాక్ చేశాం. వీడీ 12 టైటిల్ త్వరలోనే వెల్లడిస్తామని నాగవంశీ ట్వీట్ చేశాడు. అయితే నాగవంశీ ప్రకటించడమే ఆలస్యం ఈ సినిమా టైటిల్ ఇదే అంటూ సోషల్ మీడియాలో ఒక పేరు హల్చల్ చేస్తోంది. ఈ సినిమాకు సామ్రాజ్యం అనే టైటిల్ ఖరారు చేసినట్లు తెలుస్తుంది. తన సామ్రాజ్యం కోసం విజయ్ ఏం చేశాడు.. ? అనే స్టోరీతో ఈ మూవీ రాబోతున్నట్లు తెలుస్తుంది. ఇక ఈ మూవీ టైటిల్ చాలా కొత్తగా ఉందని ఫ్యాన్స్ చెప్పుకొస్తున్నారు. మరోవైపు ఈ చిత్రంలో పోలీస్‌తో పాటు ఖైదీగా విజయ్ నటిస్తున్నాడని వార్తలు వస్తున్నాయి.

# పెళ్లి కూతురైన మన్మథుడు హీరోయిన్ అన్షు.. స్పెషల్ లుక్‌తో సూపర్ హైప్

అక్కినేని నాగార్జున నటించిన మన్మథుడు సినిమాతో హీరోయిన్‌గా సూపర్ ఫేం సంపాదించింది అన్షు. ఈ భామ లాంగ్ గ్యాప్ తర్వాత మళ్లీ తెలుగు సినిమాలో నటిస్తుందని తెలిసిందే. టాలీవుడ్ యాక్టర్ సందీప్ కిషన్ ధమాకా ఫేం త్రినాథరావు నక్కిన దర్శకత్వంలో నటిస్తోన్న చిత్రం మజాకా ఈ చిత్రంలో రీతూ వర్మ హీరోయిన్‌గా నటిస్తుండగా.. రావు రమేశ్, అన్షు మరో కీలక పాత్రల్లో నటిస్తున్నారు. తాజాగా అన్షుకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేస్తూ ఈ మూవీ లుక్ ఒకటి విడుదల చేశారు మేకర్స్. ఇందులో అన్షును స్టైలిష్ గాగుల్స్ పెట్టుకున్న పెళ్లికూతురు గెటప్‌లో చూడొచ్చు. ఈ లుక్ నెట్టింట వైరల్ అవుతూ సినిమాపై క్యూరియాసిటీ పెంచేస్తుంది. మాస్ ఎంటర్‌టైనర్‌గా వస్తోన్న మజాకా ఫిబ్రవరి 21న విడుదల కానుంది. ఈ మూవీని ఏకే ఎంటర్ టైన్ మెంట్స్, హాస్య మూవీస్, జీ స్టూడియోస్ సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. ఇప్పటికే విడుదల చేసిన మజాకా టైటిల్, ఫస్ట్ లుక్‌లో సందీప్ కిషన్ పంచె కట్టులో సరికొత్తగా కనిపిస్తూ సినిమాపై ఆసక్తిని పెంచుతున్నాడు. ఇటీవలే విడుదల చేసిన బ్యాచిలర్స్ ఆంథెమ్ సాంగ్‌కు మంచి స్పందన వస్తోంది. ఇక హీరోహీరోయిన్లు స్టేషన్‌లో ఉన్న సీన్లతో మొదలైన టీజర్.. అక్కడ పోసుకున్నది బీరు కాదండి.. నా ఉసురు అని సందీప్ కిషన్ అంటుంటే.. నాకు తెలియక అడుగుతున్నాను బీర్ బెటరా.. విస్కీ బెటరా అని అడుగుతోంది రీతూవర్మ. దీనికి రకుల్ బెటరా.. రెజీనా బెటరా అంటే ఏం చెప్తానండీ అంటూ రీతూ వర్మ డైలాగ్స్‌తో సినిమా ఫన్ ఎలిమెంట్స్‌తో సాగనున్నట్టు క్లారిటీ ఇచ్చేసింది.









# 'తమిళ్ అమ్మాయి' కీర్తి సురేశ్..

'మహానటి' సినిమాతో తెలుగుతోపాటు తమిళంలోనూ సూపర్ ఫేం సంపాదించుకుంది నేషనల్ అవార్డు విన్నింగ్ బ్యూటీ కీర్తి సురేశ్ తెలుగు, తమిళం, హిందీలో వరుస చిత్రాలతో బిజీగా మారిపోయింది. ఇటీవలే తన చిన్ననాటి మిత్రుడు ఆంటోనీ తట్టిల్ ను కీర్తి ప్రేమ వివాహం చేసుకున్న విషయం తెలిసిందే. గతేడాది డిసెంబర్‌లో గోవాలో డెస్టినేషన్ వెడ్డింగ్ చేసుకున్నారు. పెళ్లి అనంతరం వేడుకకు సంబంధించిన ఫొటోలను సోషల్ మీడియా వేదికగా అభిమానులతో పంచుకుంటోంది. తాజాగా తన ప్రీ వెడ్డింగ్‌కు సంబంధించిన అద్భుతమైన ఫొటోలను కీర్తి షేర్ చేసింది. 'తమిళ్ అమ్మాయి' అంటూ సంగీత్, మెహందీ ఫోటోలను పంచుకుంది. ఈ వేడుకల్లో కీర్తి ఎంతో జాయ్‌ఫుల్‌గా కనిపించింది. తన భర్త ఆంటోనీతో ఆటోలో వచ్చిన ఈ బ్యూటీ డ్యాన్స్ చేసి ఆకట్టుకుంది. సంగీత్ సందర్భంగా కీర్తి ధరించిన డ్రెస్ మరింత ఆకర్షణీయంగా కనిపించింది. ఈ ఫొటోలు ప్రస్తుతం నెట్టింట వైరల్ అవుతున్నాయి.



# స్పిరిట్ షూటింగ్‌కు ముహూర్తం ఫిక్స్!

సలార్, కల్కి సినిమాలతో బ్యాక్ టు బ్యాక్ హిట్స్ సొంతం చేసుకున్నాడు పాన్ ఇండియా స్టార్ నటుడు ప్రభాస్. ప్రస్తుతం ఈ స్టార్ హీరో చేతిలో దాదాపు అరడజనుకు పైగా సినిమాలున్నాయి. కాగా కొవిడ్‌కి ముందు ఏడాదిలో ప్రభాస్ ఒక్క సినిమా మాత్రమే రిలీజయ్యేది. అయితే 2023లో ఆ రూల్ ని బ్రేక్ చేశాడు ప్రభాస్. 2023లో డార్లింగ్ నటించిన రెండు సినిమాలు విడుదలయ్యాయి. కానీ 2024లో మళ్లీ కల్కి సినిమా మాత్రమే ప్రేక్షకుల ముందుకు వచ్చింది. అయితే ఇప్పుడు ఏడాదికి రెండు సినిమాల రూల్ ను కచ్చితంగా ఫాలో అవ్వాలని ప్రభాస్ గట్టిగా అనుకుంటున్నాడట. అందులో భాగంగానే ఈ ఏడాది డార్లింగ్ నటించిన రెండు సినిమాలు రిలీజ్ కానున్నాయని తెలుస్తోంది. త్వరలోనే ప్రభాస్ కొత్త సినిమా షూటింగ్ కూడా ప్రారంభించనున్నారు. ప్రస్తుతం ప్రభాస్ నటిస్తున్న 'ది రాజా సాబ్' సినిమా షూటింగ్ దాదాపు పూర్తి కావొచ్చింది. ఇక హను రాఘవపూడి దర్శకత్వంలో సినిమా షూటింగ్ కూడా జరుగుతోంది. వీటితో పాటు సందీప్ రెడ్డి వంగ దర్శకత్వంలో తెరకెక్కుతున్న 'స్పిరిట్' సినిమా షూటింగ్ కూడా స్టార్ట్ చేయనున్నాడు డార్లింగ్. మేలో 'స్పిరిట్' సినిమా షూటింగ్‌ను ప్రారంభించే అవకాశముంది. ఏడాదిలోగా ఈ సినిమా షూటింగ్ పూర్తవుతుందని సమాచారం. 2026 ప్రారంభంలో లేదా మధ్యలో స్పిరిట్ విడుదల అయ్యే అవకాశముంది. నిజాయతీపరుడైన ఓ పోలీస్ ఆఫీసర్ పగ ప్రతీకార కథతో 'స్పిరిట్' సినిమా తెరకెక్కుతోందని తెలుస్తోంది. తన నిజాయితీ కారణంగా ఉద్యోగం పోగొట్టుకున్న ఓ పోలీసు అధికారి తన కుటుంబాన్ని చంపడానికి ప్రయత్నించిన విలన్‌ని వేటాడడం అనే కథాంశంతో ఈ సినిమా సాగుతుందని సమాచారం. సినిమా ఫస్ట్ హాఫ్‌లో నిజాయితీగా, క్రమశిక్షణతో ఉండే ప్రభాస్ సెకండ్ హాఫ్‌లో మోస్ట్ వయలెంట్ గా కనిపించనున్నడని టాక్ . 'అర్జున్ రెడ్డి', 'యానిమల్' వంటి సినిమాలకు దర్శకత్వం వహించిన సందీప్ రెడ్డి ఈ స్పిరిట్ సినిమాను తెరకెక్కిస్తున్నారు. ఈ చిత్రం తన గత రెండు చిత్రాలకు భిన్నంగా ఉంటుందని ఇది వరకే సందీప్ వంగా తెలిపారు. బాలీవుడ్ కు చెందిన భూషణ్ కుమార్ ఈ చిత్రానికి నిర్మాతగా వ్యవహరించనున్నారు.




# 'తండేల్' కోసం రాబోతున్న పుష్పరాజ్!

పుష్ప 2 సినిమాతో ఇండియా వైడ్ బ్లాక్ బస్టర్ అందుకున్న ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ చాలా రోజుల తర్వాత ఒక సినిమా వేడుకలో పాల్గొనబోతున్నట్లు తెలుస్తుంది. పుష్ప 2 విడుదల సందర్భంగా సంధ్య థియేటర్ వద్ద జరిగిన ఘటనలో అరెస్ట్ అయిన అల్లు అర్జున్ ఆ తర్వాత బెయిల్ మీద బయటికి వచ్చిన విషయం తెలిసిందే. ఆ ఘటన అనంతరం మీడియా ముందుకు రావడం చాలా తగ్గించాడు అల్లు అర్జున్. తాజాగా ఆయన తన తండ్రి నిర్మాణంలో వస్తున్న సినిమా ఈవెంట్‌కి గెస్ట్‌గా హాజరుకాబోతున్నాడు. నటుడు అక్కినేని నాగ చైతన్య ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం తండేల్ మలయాళీ బ్యూటీ సాయి పల్లవి కథనాయికగా నటిస్తుండగా.. చందు మొండేటి దర్శకత్వం వహిస్తున్నాడు. గీతా ఆర్ట్స్ బ్యానర్‌పై అల్లు అరవింద్ ఈ సినిమాను నిర్మిస్తున్నారు. ఇప్పటికే షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ చిత్రం ఫిబ్రవరి 07న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా వరుస ప్రమోషన్స్ నిర్వహిస్తుంది చిత్రబృందం. తాజాగా తండేల్ ప్రీ రిలీజ్ వేడుకను నిర్వహించబోతుండగా.. ఈ వేడుకకు ముఖ్య అతిథిగా అల్లు అర్జున్ రాబోతున్నట్లు తెలుస్తుంది. ఇక చాలా రోజుల తర్వాత అల్లు అర్జున్ ఒక మూవీ వేడుకకు వస్తుండటంతో ప్రేక్షకులతో పాటు ఆయన అభిమానులు ఆసక్తికరంగా ఎదురుచూస్తున్నారు.